


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు : fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 41 పేజీలు: 10+4 వెల: 6.50


బడ్జెట్ పత్రాలపై రూపాయి గుర్తు మార్చిన స్టాలిన్ 5లో

మే 20న నిసార్ ఉపగ్రహ ప్రయోగం



గురువారం మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఎపిఎస్ఎస్‌డీ మధ్య ఎంవోయూ చేసుకుంటున్న దృశ్యం

## మైక్రోసాఫ్ట్‌తో కీలక ఒప్పందం

### ఒక్క యేడాదిలో 2 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ

### విద్యాసంస్థలలో ఏఐ పాఠ్యాంశాలు: మంత్రి లోకేష్

**విజయవాడ, మార్చి13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని యువతకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం అంతర్జాతీయస్థాయి ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్‌తో ఎపి ప్రభుత్వం కీలకమైన ఒప్పందంచేసుకుంది. అమరావతి సచివాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి) అధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు.

**ఏడాదిలో 2 లక్షల మందికి శిక్షణ**

వృత్తి విద్య, మాధ్యమిక పాఠశాల పిల్లలు, యువతలో ఏఐ, అధునాతన సాంకేతిక >>2


# సౌర విద్యుత్‌లో అద్భుతాలు

### • 7,700 మె.వా ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం • గత ప్రభుత్వంలో రూ. 32 వేల కోట్ల భారం వేశారు • యూనిట్ కొనుగోలు వ్యయం రూ. 4.80కి తగ్గిస్తాం • 20 యేళ్లు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి • అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తురంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎపి శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో సిఎం మాట్లాడుతూ కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచబ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్‌మిషన్ నష్టాలు 23 శాతం అని, దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఎపినేనని సిఎం అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దామన్నారు.

గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఎపినే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టిడిపి హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పిఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు.

గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఎపిని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైఎస్సార్సీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దామని తెలిపారు. ఎపిలో తలసరి విద్యుత్ వినియోగం



23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఎపినే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైఎస్సార్సీ పిపిఎలను రద్దు చేసేసిందన్నారు. పిపిఎల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోటకూడా పిపిఎలను రద్దు చేయ >>2

# రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

### • రూ. 1,21,659 కోట్లతో 10 కొత్త ప్రాజెక్టులు • 80,104 మందికి ఉద్యోగ అవకాశాలు • 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు • 5 చోట్ల రతన్‌టాటా ఇన్నోవేషన్ కేంద్రాలు • సిఎం చంద్రబాబు అధ్యక్షతన 4వ ఎస్ఐపిబి సమావేశం



గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 4వ ఎస్ఐపిబి సమావేశ దృశ్యం

**విజయవాడ, మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై అత్యంత నమ్మకంతో దిగ్గజ పారిశ్రామిక సంస్థలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు వెంటనే గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలిపిన, ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టుల పురోగతిపై నిత్యం పరిశీలించాలన్నారు. దీని కోసం ట్రాకర్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సిఎం ఆదేశించారు. గురువారం సచివాలయంలో తన అధ్యక్షతన జరిగిన 4వ ఎస్ఐపిబి సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్రానికి కొత్తగా వస్తున్న పెట్టుబడుల ప్రతిపాదనలను పరిశీలించారు. పరిశ్రమలు, విద్యుత్, పర్యాటకం వంటి రంగాల్లో మొత్తం 10 సంస్థలు రూ.1,21,659 కోట్లు పెట్టుబడులు ముందుకు రాగా ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 80,104 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

అలాగే, గత మూడు ఎస్ఐపిబి సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టులు, వాటి పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎఈ పార్క్ చొప్పున మొత్తం 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందలో భాగంగా మొదట జిల్లాకు ఒకటి చొప్పున 26 జిల్లాల్లో తక్షణం 26 ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను నెలరోజుల్లోగా రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో 5 సెంటర్లు నెలకొల్పాలని చెప్పారు. పెట్టుబడులు గ్రౌండ్ అయ్యే వరకు ఆయా సంస్థల వెనుకపడాలని.. నిరంతరం ఫాలోఅప్ చేయాలని సిఎం సూచించారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు... క్షేత్ర స్థాయిలో ఆయా ప్రాజెక్టులు పనులు మొదలు పెట్టేలా చూడాలన్నారు. ఈ విషయంలో అటు మంత్రులు, ఇటు అధికారులు మరింతవేగంగా పని చేయాలని సిఎంసూచించారు. అప్పుడే ప్రతి ఏడాది ప్రగతి, ఫలితం కనిపిస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. 4వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపిన సంస్థల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, నాయుడుపేటలో రూ.1,742 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. 2,000 ఉద్యో >>2

## వర్సిటీల్లో అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ

### ఎయులో అవకతవకలపై నివేదిక రాగానే కఠిన చర్యలు: మంత్రి లోకేష్

**విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలోని వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారాలోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని టిడిపి, బిజెపి, జనసేన ఎమ్మెల్యేలు సభదృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై టిడిపి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్ వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైఎస్సార్సీ అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఎయును రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు.

గత ప్రభుత్వ హయాంలో ఏయూలో అనేక అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. సభ్యుల ప్రశ్నలకు విద్యామంత్రి నారాలోకేష్ స్పందిస్తూ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్లు, ప్రిన్సిపాళ్లను నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగించడం వంటి తీవ్రమైన అభియోగాలు నాటి వైస్ ఛాన్సలర్‌పై వచ్చాయని తెలిపారు. గౌరవ సభ్యుల విజ్ఞప్తి మేరకు 60 రోజుల్లో విజిలెన్స్ ఎంక్వయిరీ పూర్తిచేసి, నివేదికను ప్రభుత్వానికి పంపించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆదేశించారు. విజిలెన్స్ నివేదికను గౌరవసభ్యులకు అందించే బాధ్యత తనే తీసుకుంటానని స్పష్టం చేశారు. రిపోర్టు వచ్చిన వెంటనే వర్సిటీలో అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదు, మరోసారి పొరపాటు చేయాలంటే భయపడేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేశ్ ఈ సంర్భంగా హెచ్చరిం >>2



విద్యార్థుల ముందు సాష్టాంగ నమస్కారం చేస్తున్న ఉపాధ్యాయుడు

## కొట్టం.. తిట్టం!

### గుంజీలు తీసి, విద్యార్థుల ముందు మోకరిల్లిన ఉపాధ్యాయుడు

**బొబ్బిలి (విజయనగరం జిల్లా) మార్చి 13 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వింత సంఘటన, ఆసక్తికరమైన సన్నివేశం జరిగింది. నిబంధనల ప్రకారం మిమ్మల్ని కొట్టం... తిట్టం...ఇకపై అంతా మీ తల్లిదండ్రులదే బాధ్యత అంటూ ఓ ఉపాధ్యాయుడు విద్యార్థుల ముందు మోకరిల్లాడు...అంతేకాదు..క్షమించండి మహాప్రభో అనే తరహాలో గుంజీలు కూడా తీశాడు..ప్రస్తుతం ఈ సంఘటన జిల్లాలోనే కాదు... రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచాలే తప్పించి డిసిప్లిన్ పేరిట భౌతికంగా ఎలాంటి చర్యలూ తీసుకో >>2

## తిరుమలలో ఏమిటా నిర్మాణాలు?

### పుణ్యక్షేత్రాన్ని 'కాంక్రీట్ జంగిల్' కానివ్వకండి

### నిబంధనలు కచ్చితంగా పాటించాలి

### మఠాల అక్రమ నిర్మాణాలపై హైకోర్టు ఆగ్రహం



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై ధార్మికసంస్థలు, మఠాల పేరుతో నిబంధనలు ఉల్లంఘించి ఎత్తయిన భవనాలు (మఠాలు) నిర్మిస్తే మంచిదికాదని హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుమలకు వస్తున్న భక్తులకు వసతి కల్పన పేరుతో దాదాపు దేశంలోని అన్ని మఠాదిపతులు, పీఠాధిపతుల ఆధ్వర్యంలో 40వరకు మఠాలు ఇక్కడ వ్యాపారం చేస్తు న్నాయి. మఠాల పేరుతో చేపట్టిన అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టిటిడి అధికారులను ఆదేశించింది. పుణ్యక్షేత్ర పవిత్రతను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడటంలో న్యాయస్థానం జోక్యం ఉంటుందని తెలిపింది. అంతేగాక ఇప్పటికే ఓ మఠం ఏకంగా రాజకీయంగా నిబంధనలు ఉల్లంఘించి ఎత్తయిన భవనాలు నిర్మాణం చేయడంపై చర్యలకు ఆదేశించామని హైకోర్టు ధర్మాసనం గుర్తుచేసింది. తిరుమలలో నిబంధనలు ఉల్లంఘించిన మఠాలకు నోటీసులు జారీచేయాలని టిటిడిని ఆదేశాలిచ్చింది. అనుమతులు లేకుండా ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నా టిటిడి పట్టించుకోవడంలేదని తిరుపతికి చెందిన మహేశ్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం పుణ్యక్షేత్రం తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తే చూస్తూ ఊరుకోబోమని, నిబంధనలు పాటించనిమఠాలపై చర్యలుతీసుకుంటామని తీవ్రస్థాయిలో మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన మఠాలపై చర్యలు తీసుకోవాలని ఏకంగా దేవాదాయశాఖ కార్యదర్శి, టిటిడి విజి >>2

## యుద్ధభూమిలో పుతిన్ పర్యటన

**మాస్కో, మార్చి 13:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తొలిసారి యుద్ధభూమిలో పర్యటించారు. పశ్చిమరష్యాలోని కర్స్క్‌లో ఆయన ఆకస్మిక పర్యటనచేసారు. ఈ ప్రాంతంలోని కొంతభూభాగం ఉక్రెయిన్ దళాలు స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోపుతిన్‌పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. కర్స్క్‌లోనిరష్యాదళాల కంట్రోల్ సెంటర్‌కు అధ్యక్షుడు వెళ్లారు. యుద్ధభూమిలోని పరిస్థితులను రష్యన్‌జనరల్ స్టాఫ్ హెడ్ వలేరీ జెరసిమోవ్ పుతిన్‌కు వివరించారు. కొంతమంది ఉక్రెయిన్‌సేనలు తమకు లొంగిపోయినట్లు తెలిపారు. వీలైనంత సత్వరమే ఈప్రాంతంనుంచి క్యీవ్ దళాలను తరిమికొట్టాలని పుతిన్ ఆదేశించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంగీకరించారు. ఈ ప్రతిపాదనపై చర్చించేందుకు అమెరికా ప్రతినిధులు రష్యా బయలుదేరారు.

## 'స్పేస్ అన్ డాకింగ్' సఫలం



షార్ నుంచి ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరినప్పటి దృశ్యం

### అంతరిక్షంలో అరుదైన ఘనత

### 56 రోజుల తర్వాత పూర్తిగా అనుసంధానం విజయవంతం

### అమెరికా, రష్యా, చైనాల తర్వాత మనమే

### స్పేస్ స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్‌లకు మార్గం సుగమం

### శాస్త్రవేత్తలను అభినందించిన జితేంద్రసింగ్

**శ్రీహరికోట (తడ), మార్చి 13 ప్రభాతవార్త:** ఇస్రో తన పరిశోధనలతో మరోసారి సూపర్ అనిపించుకుంది. గత ఏడాది డిసెంబర్ 30న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా ప్రయోగించిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల అన్‌డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకుంది. 56 రోజుల పరిశోధనల తర్వాత గురువారం ఈ ఘనత ఇస్రో సొంతమైంది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం రెండు ఉపగ్రహాలను ఒక్క చోటికి చేర్చడం, వాటి అనుసంధానం, >>2

## ఇంటర్ విద్యలో కీలక మార్పులు: మంత్రి లోకేష్

**ప్రభాతవార్త ప్రతినిధి, విజయాడ :** ఇంటర్‌మీడియట్ విద్యలో ప్రభుత్వం కీలక మార్పులు తీసుకువచ్చింది. ఈమేరకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అధ్యక్షతన గురువారం ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అసెంబ్లీలోని పేషీలో నిర్వహించారు. ప్రవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను తయారు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చె విద్యాసంవత్సరం నుండి క్యాలండర్‌లో మార్పులు తెచ్చారు. జూన్ 1వతేదీకి బదులుగా ఏప్రిల్ 1వతేదీనుండి జూనియర్ కళాశాలలు ప్రారంభం అవుతాయి. ఏప్రిల్ 7వతేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్‌ల ప్రక్రియ చేపడతారు. ఇంటర్ విద్యార్థులకు వచ్చె ఏడాది నుండి వార్షిక పరీక్షలను ముందుకు జరిపి ఫిబ్రవరి చివరివారంలో నిర్వహిస్తారు. ప్రజల డిమాండ్ మేరకు ఈఏడాది నుండి యం.బైపిసి కోర్సును ప్రవేశపెడుతున్నారు. ఇందులో గణితం, బైయాలజీలతో పాటు మొత్తం 6సబ్జెక్టులతో యం.బైపిసి కోర్సును ప్రవేశపెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14సబ్జెక్టులకు సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈసంవత్సరం నుండి అమలులోకి వస్తాయి. ఇంటర్‌లో రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మాథ్స్ ఏ,బిలకు ఒకేసబ్జెక్టుగా విలీనం చేసారు. బైపిసి విద్యార్థులకు జంతుశాస్త్రం, వృక్షశాస్త్రంలను ఒకేసబ్జెక్టుగా మార్చుచేసారు. ట్రిపుల్‌ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేసేందుకు గానూ కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్‌మీడియట్ బోర్డు రూపొందించి ప్రభుత్వ కళావాల విద్యార్థులకు ఉచితంగా అందచేస్తారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈసందర్భంగా నారా లోకేష్ దిశానిర్దేశం చేసారు



గురువారం న్యూఢిల్లీలో 'ఆశాకిరణ్ హోం' బాలలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న ఢిల్లీ సీఎం రేఖా గుప్త

# పెట్టుబడుల వెల్లువ

>> గాలు. లభిస్తాయి దాల్మియా సిమెంట్ కడప జిల్లా రూ.2,883 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. 354 ఉద్యోగాలు లభిస్తాయి. లులూ గ్లోబల్ ఇంటర్నేషనల్ విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. సత్యవీడు రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీసిటీ - రూ. 25,000 కోట్ల పెట్టుబడులు పెడుతుంది.50,000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇండోసాల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.58,469 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. 13,050 ఉద్యోగాలు అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,175 కోట్లు ఇన్వెస్ట్ చేస్తోంది 1,500 ఉద్యోగాలు లభిస్తాయి. ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమ్రిత్ లిమిటెడ్అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో రూ.22,000 కోట్ల పెట్టుబడులు పెడుతుంది.8,300 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అన్నమయ్య, కడప జిల్లాలు లో రూ.8,240 కోట్లు పెట్టుబడులు పెడుతుంది. 4,000 ఉద్యోగాలు లభిస్తాయి.మేఫెయిర్ బీచ్ రిసార్ట్స్, కన్వెన్షన్ రూ. 400 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. 750 ఉద్యోగాలు కల్పనకు అవకాశం లభిస్తుంది.ఒబేరాయ్ విలాస్ రిసార్ట్ రూ. 250 కోట్ల పెట్టుబడులు పెడుతుంది. 150 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి..గత మూడు ఎస్ఐపీబీ సమావేశాల్లో ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి ఎస్ఐపీబీ సమావేశంలో విద్యుత్ రంగంలో రూ.11,902 కోట్లు, ఇతర రంగాల్లో రూ.72,085 కోట్లు. మొత్తం రూ. 83,987 కోట్లు ఆమోదం తెలిపింది. దీంతో 29,585 మందికి ఉద్యోగ అవకాశాలు. రెండవ ఎస్ఐపీబీ సమావేశంలో విద్యుత్ రంగంలో రూ.83,000 కోట్లు, ఇతర రంగాల్లో రూ.99,162 కోట్లు.మొత్తం రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ పెట్టుబడులతో 2,63,411 మందికి ఉద్యోగ అవకాశాలు. మూడవ ఎస్ఐపీబీ సమావేశంలో విద్యుత్ రంగంలో రూ.42,932 కోట్లు, ఇతర రంగాల్లో 1,844 కోట్లు.మొత్తం రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వీటి రాకతో 19,580 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు నాలుగు ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.4,32,584 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా మొత్తం 3,92,680 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.



గురువారం తెలంగాణ మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డి సిఎం చంద్రబాబుతో భేటీ అయిన దృశ్యం

# నాగం గారూ.. ఎలా ఉన్నారు?

## తెలంగాణ మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డికి సిఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు

**విజయవాడ, మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఎపి సిఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సిఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ...ఎలాఉన్నారు.. ఆరోగ్యం ఎలాఉంది.. చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు.. ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్ధన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడుచేసిన ప్రజా పోరాటాలను గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని.. పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం ఈ వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి.. తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# 'స్పేస్ అన్ డాకింగ్' సఫలం

>> అనంతరం మళ్లీ విడిపోయి క్షేమంగా కక్ష్యకు చేరడం వంటి పరిశోధనలు ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్ని రోజులుగా చేపట్టారు. భూకేంద్రాల నుంచి ఈ కార్యక్రమం కొనసాగించారు. ఇస్రోకు చెందిన వివిధ సెంటర్లతో పాటు మనకు సమీపంలోని కొన్ని అంతరిక్ష పరిశోధన భూకేంద్రాల సహకారం కూడా తీసుకున్నారు. గురువారం ఈ అన్‌డాకింగ్ కార్యక్రమం విజయవంతమై ఉపగ్రహాలు క్షేమంగా కక్ష్యకు చేరిన దృశ్యాలను ఆన్‌బోర్డు కెమెరాలు చిత్రీకరించాయి. ఈ అన్‌డాకింగ్ దృశ్యాలు ఇస్రో ఎక్స్‌లో విడుదల చేసింది. కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. భవిష్యత్‌లో భారత అంతరిక్ష పరిశోధనలు, కీలక ప్రయోగాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగం.. నారాయణన్ నాయకత్వంలో పరిశోధన**

గత ఏడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా స్పేడెక్స్-1, స్పేడెక్స్-2 ఉపగ్రహాలను ఇస్రో అంతరిక్షంలోకి పంపించింది. 440 కిలోగ్రాముల బరువైన ఈ ఉపగ్రహాలను కొంచెం దూరంగా కక్ష్యలోకి రాకెట్ ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి విభిన్న పరిశోధనలు మొదలయ్యాయి. ప్రయోగం జరిగిన సమయంలో ఇస్రో ఛైర్మన్‌గా ఎస్.సోమనాథ్ ఉన్నారు. అనంతరం అంతరిక్షంలోని ఉపగ్రహాలను దగ్గరకు చేర్చే ప్రక్రియ దాకా సోమనాథ్ భూకేంద్రాల నుంచి పరిశోధనలు చేపట్టారు. ఆ తర్వాత ఆయన నుంచి ఇస్రో ఛైర్మన్‌గా వి.నారాయణన్ బాధ్యతలు చేపట్టారు. కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో అన్‌డాకింగ్ ప్రక్రియను క్రమక్రమంగా చేసుకుపోయారు. ఇది గురువారం నాటికి ఫలించింది. ఈ ఉపగ్రహాల అన్‌డాకింగ్ తర్వాత ఇస్రోకు భవిష్యత్ ప్రయోగాలపై పూర్తి నమ్మకం ఏర్పడింది. టార్గెట్, ఛేజర్ అనే రెండు ఉపగ్రహాలు ఇందులో భాగం కాగా, వాటిని స్పేడెక్స్ జంట ఉపగ్రహాలుగా పేర్కొంటున్నారు. ఉపగ్రహాలు రెండూ ఒకచోట అనుసంధానం కావడం, మళ్లీ అవి విడిపోవడం, ఇప్పటిదాకా క్షేమంగా పనిచేయడం వంటి కార్యక్రమాలు ఇస్రో పరిశోధనలకు గీటురాయిగా నిలుస్తున్నాయి. 56 రోజుల పాటు ఈ ఉపగ్రహాల్లో ఇంధనం పనిచేయడం, అందులోని ఉపకరణాలు క్షేమంగా తమ కార్యక్రమాలను ముగించడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో సంబరాలు అంబరాన్నంటాయి.

**స్పేస్ స్టేషన్ నిర్మాణానికి దారి**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంతరిక్షంలో తమకు ప్రత్యేకంగా ఒక స్పేస్ స్టేషన్ నిర్మించుకోవాలని ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టింది. స్పేస్ స్టేషన్ నిర్మాణానికి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం, విడిపోవడం కార్యక్రమాలు ఎంతో ఊతమిచ్చాయి. ఇకపై స్పేస్ స్టేషన్‌లో మనం ప్రయోగించిన ఉపగ్రహాలను క్రమంగా ఒకచోటికి చేర్చి పరిశోధనలు చేసుకునే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. దీనికితోడు కీలకమైన గగన్‌యాన్, చంద్రయాన్-4 ప్రయోగాలకు కూడా ఈ అన్‌డాకింగ్ ప్రక్రియ తర్వాత శాస్త్రవేత్తలకు ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. మొత్తంమీద అంతరిక్షంలో అన్‌డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావడంతో స్పేస్‌లో మనకు గట్టి స్థానం ఏర్పడిందని స్పష్టమవుతోంది.

# ఐదుగురు ఎమ్మెల్సీలు ఏకగ్రీవ ఎన్నిక



నాగబాబు | బీద రవిచంద్ర | బిటి నాయుడు | కావలి గ్రీష్మ | సోము వీర్రాజు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాసనసభ్యుల కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు మొత్తం ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ గురువారం సాయంత్రంతో ముగిసింది. దీంతో బరిలో ఉన్న కొణిదల నాగేంద్రబాబు (జనసేన), బీద రవిచంద్ర (టిడిపి), బి.తిరుమల నాయుడు (టిడిపి), కావలి గ్రీష్మ ప్రసాద్ (టిడిపి), సోము వీర్రాజు (బిజెపి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎపి శాసనమండలికి అయిదు స్దానాలకు ఎంఎల్ఎ కోటాను ఎంఎల్‌సీలను ఎన్నికోవాల్సి ఉంది.దాంతో ఈ అయిదు స్దానాలకు అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలు నామినేషన్స్ దాఖలు చేసాయి.ఎన్డీఏలో కీలక పక్షమైన టీడీపీ సిటింగ్ ఎంఎల్‌సీ బిటి నాయుడుతో కలిపి కావలి గ్రీష్మప్రసాద్,బీద రవిచంద్రలతో నామినేషన్ వేయించింది.భారతీయ జనతాపార్టీ అభ్యర్ధిగా సోము వీర్రాజును, జనసేన నాగేంద్రబాబులు నామినేషన్ వేసారు.మొత్తం శాసనసభలో 164 మంది ఎంఎల్ఎల బలం ఉండటంతో కేవలం 11మంది ఎంఎల్ఏలు వైకాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్దిని పోటీకి దించలేదు.దీంతో నేడు నామినేషన్ల ఉపసంహరణ తుదిగడియ ముగియడంతో అయిదుగు కూటమి అభ్యర్దులు ఏకగ్రీవం ఎన్నికయినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ప్రకటించారు.ఇక కూటమి అభ్యర్దుల్లో సోము వీర్రాజు, నాగేంద్రబాబు ఒకే ఓసి సామాజిక వర్గీయులు,కావలి గ్రీష్మ ఎస్సీ సామాజిక వర్గీయులు,బీద రవిచంద్ర,బిటి నాయుడు బీసీ సామాజిక వర్గీయులు.

# మైక్రోసాఫ్ట్‌తో కీలక ఒప్పందం

>> పరిజ్ఞానాలలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి రాష్ట్రంలో ఐటీ ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఏడాది వ్యవధిలో 2 లక్షల మంది యువతకు మైక్రోసాఫ్ట్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా ఏఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని, ఉద్యోగావకాశాలు పొందేందుకు మైక్రోసాఫ్ట్ శిక్షణ ఉపకరిస్తుందన్నారు.రాష్ట్రంలోని 50 గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల్లో 500 మంది అధ్యాపకులు, 10,000 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ పై మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న 30 ఐటీఐలలో 30,000 మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణను అందిస్తారని వెల్లడించారు. **ఏపిలో యునిసెఫ్ భాగస్వామ్యంతో పాస్**

పోర్ట్ టు ఎర్నింగ్ 2.0ని ప్రవేశపెట్టేందుకు వీలుగా 40,000 మందికి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ సహకారంతో మరో 20,000 మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ప్రభుత్వ పౌర సేవలను మెరుగుపర్చడంతో పాటు ప్రభుత్వాధికారుల్లో సామర్థ్యం పెంపుదలకు 50,000 మందికి 100 గంటలపాటు ఏఐ శిక్షణను అందిస్తుందని మంత్రి వివరించారు. తద్వారా ఎపిఎస్ఎస్‌డిసితో సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తారన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏఐ శిక్షణకు అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమకూరుస్తుందని తెలిపారు. ఏఐ శిక్షణ అందించడానికి ఆయా విభాగాలను సమన్వయ పరుస్తుందన్నారు. విద్యాసంస్థల్లో ఏఐ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన శిక్షణ, సర్టిఫికేషన్‌ను మైక్రోసాఫ్ట్ అందజేస్తుందని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, మైక్రోసాఫ్ట్ సౌత్ హెడ్ ఫర్ గవర్నమెంట్ బిజినెస్ దినేష్ కనకమేడల, మైక్రోసాఫ్ట్ ఇండియా - సౌత్ ఏషియా డైరక్టర్ సందీప్ బంద్వేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి విచారణ

>> చారు. మాకు అందిన సమాచారం ప్రకారం రూ.20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసిన విషయంలో కూడా నిబంధనలు ఉల్లంఘించారు. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు ఉపయోగించారని కూడా మా దృష్టికి వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖపట్నం వెళ్తే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపేసి విద్యార్థులను రోడ్లపైకి తీసుకువచ్చారు. ఏయూ రిజిస్ట్రార్‌తో సహా ఇల్లీగల్ అపాయింట్ మెంట్స్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, మాజీ వీసీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి అధికారపార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు.చారు. మాకు అందిన సమాచారం ప్రకారం రూ.20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసిన విషయంలో కూడా నిబంధనలు ఉల్లంఘించారు. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు ఉపయోగించారని కూడా మా దృష్టికి వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖపట్నం వెళ్తే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపేసి విద్యార్థులను రోడ్లపైకి తీసుకువచ్చారు. ఏయూ రిజిస్ట్రార్‌తో సహా ఇల్లీగల్ అపాయింట్ మెంట్స్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, మాజీ వీసీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి అధికారపార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు.చారు. మాకు అందిన సమాచారం ప్రకారం రూ.20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసిన విషయంలో కూడా నిబంధనలు ఉల్లంఘించారు. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు ఉపయోగించారని కూడా మా దృష్టికి వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖపట్నం వెళ్తే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపేసి విద్యార్థులను రోడ్లపైకి తీసుకువచ్చారు. ఏయూ రిజిస్ట్రార్‌తో సహా ఇల్లీగల్ అపాయింట్ మెంట్స్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, మాజీ వీసీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి అధికారపార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు. చారు. మాకు అందిన సమాచారం ప్రకారం రూ.20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25లక్షలను ఖర్చుచేసిన విషయంలో కూడా నిబంధనలు ఉల్లంఘించారు. అవినీతి, అధికార దుర్వినియోగం, విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు ఉపయోగించారని కూడా మా దృష్టికి వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ విశాఖపట్నం వెళ్తే ఆయనకు స్వాగతం పలికేందుకు తరగతులు నిలిపేసి విద్యార్థులను రోడ్లపైకి తీసుకువచ్చారు. ఏయూ రిజిస్ట్రార్‌తో సహా ఇల్లీగల్ అపాయింట్ మెంట్స్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల నిర్వహణలో ప్రైవేటు కళాశాలల నుంచి లంచాలు తీసుకోవడం, మాజీ వీసీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి అధికారపార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి లోకేశ్ వివరించారు.

# తిరుమలలో ఏమిటా నిర్మాణాలు?

>> లెన్స్‌కు, టిటిడి ఇఒకు నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. తిరుమలకొండపై మతం ముసుగులో కొందరు స్వాములు ,మఠాధిపతులు తమతమ మఠాలపేరుతో భవనాలు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారనే ఆరోపణలు ఇదివరకే జనసేనపార్టీ ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ మండిపడ్డారు. ఆప్ ఆద్మీపార్టీ, హిందూసమాజం సంఘం ప్రతినిధులు కూడా తిరుమలలో పలు మఠాలపై, మఠాల నిర్మాణాలపై నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై తాజాగా బుధవారం సంచలన తీర్పువెలువడించింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రం తిరుమలపై టిటిడి, టౌన్‌ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా పలు మఠాలు భవనాల నిర్మాణాలు చేపట్టాయని, వీటి విషయంలో చర్యలు తీసుకోవాలంటూ టిటిడి అధికారులను ఆదేశించింది. తిరుమలలో నిర్మాణాలపై అత్యంత జాగ్రత్తలు వహించాలని, ఎంతో సుందరమైన తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తారని హైకోర్టు హెచ్చరించింది. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే అటవీప్రాంతం కనుమరుగైపోతుందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పుణ్యక్షేత్రం తిరుమల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని న్యాయస్థానం హెచ్చరించడం ఇప్పుడు టిటిడి అధికారుల్లో కలకలం రేపుతోంది. ధార్మికసంస్థలు మతం పేరుతో ఇలా నిర్మాణాలు చేస్తామంటే కుదరదని, ఇప్పటికే ఒక మఠం చేపట్టిన నిర్మాణాలపై చర్యలకు ఆదేశించింది.

పూర్తి వివరాలుతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 7వతేదీకి వాయిదా వేసింది. కాగా తిరుమలలో ఆలయానికి సమీపంలో కొన్ని మఠాలు, గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో కొన్ని మఠాలు నిర్మాణాలు జరిగాయి. ఇంకా మఠాలు అత్యంత ఎత్తయిన భవనాలను నిర్మిస్తున్నాయి. నిబంధనలు విరుద్ధంగా ఈ నిర్మాణాలపై హైకోర్టులో పిల్ దాఖలుతో న్యాయస్థానం తీవ్రంగా హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగించేందుకు టిటిడికి మార్గం సుగమమైంది. రాజకీయ నేతలు తమతమ పబ్బం గడుపుకునేందుకు స్వామీజీల సేవల్లో తరించడం, వారికి నిబంధనలు విరుద్ధంగా అడ్డదిడ్డంగా అనుమతులివ్వడం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. తిరుమలను కాంక్రీట్ జంగిల్ కాకుండా చూడాలని ఆదేశించడం కొసమెరుపు. టిటిడి తరపున న్యాయవాది సుమంత్ వాదనలు వినిపించారు.

# సౌర విద్యుత్‌లో అద్భుతాలు

>> టంపై చర్చ జరిగిందని తెలిపారు. ఆ కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పిపిఎలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్ఛార్జ్, ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ 4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఎపి ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పిఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రొడ్యూసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఎపి మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్తు మిగులు రాష్ట్రంగా ఉన్న ఎపిని, వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోటు పరిస్దితికి తీసుకెళ్లిందని చంద్రబాబు మండి పడ్డారు. పరిశ్రమలు కరెంట్ వాడితే సర్‌చార్జీ విధించిన ఘనత ఆ ప్రభుత్వా నిదన్నారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్తు వినియోగం 23శాతం మేర పేరిగిందని సిఎం చెప్పారు. సౌర,పవన విద్యుత్తును 7700,మెగా వాట్లు మేర ఉత్పత్తి చేసిన మెదటి రాష్ట్రం ఏపీ అని చెప్పారు.2019-24 మధ్య అసమర్ధపాలనతో రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు.ఆలోచన లేకుండా వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పిపిఎలను రద్దు చేసేసిందన్నారు.ఆ విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందని గుర్తుచేసారు. దావోస్‌లోను దీనిపై చర్చ జరిగిందన్నారు.కేవలం జగన్ ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9వేల కోట్లు పిపిఎలకు చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు. గత ఐదేళ్లలో యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలుకు రూ.5.16 వ్యయం చేశారన్నారు.2025 ఏప్రిల్ 1నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం 4.80 రూపాయలకు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగించుకోవాలన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటిలోనూ విద్యుత్ ఉండనుందన్నారు. 2 కిలోవాట్ల సామర్థంతో సౌర ఫలకాలను ప్రతి ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10వేలఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని అన్నారు. ప్రతి ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందని తెలిపారు. మిగతావిద్యుత్ అంతా డిస్కమ్‌లుకొనుగోలు చేసి డబ్బులుచెల్లిస్తాయని అన్నారు. 20 ఏళ్లపాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 14-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల పౌర్ణమి మ.12.25
పుబ్బ ఉ.6.18
వర్జ్యం మ.2.17-4.03
దు.ఉ.8.49-9.37, 2) మ.12.49-1.37
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటారు. రుణాలు తీరుతాయి.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :**నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి.

**తుల :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:**ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా సాగుతాయి. భూవివాదాలుతీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొట్టం.. తిట్టం!

>> కూడదు. పూర్వాశ్రమంలో విద్యార్థులు తప్పు చేస్తే టీచర్లు గుంజీలు తీయించడమో, బెత్తంతో కొట్టడమో చేసి అదుపులో పెట్టేవాళ్లు.కానీ కాలంతో పాటు పద్ధతులూ మారాయి.క్రమశిక్షణ పేరిట ఎలాంటి కఠినమైన చర్యలూ తీసుకోవద్దని పాలకులు కొంత కాలంగా నిబంధన విధించారు. ఇదే విద్యార్థుల పాలిట వరంగా మారింది.ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది. తాము ఏం చేసినా ఎవరూ ఏమీ అనరని, ఏమీ చెయ్యరనే ధైర్యం విద్యార్థుల్లో పెరిగిపోయింది. చదవకపోవడంతో పాటు క్రమశిక్షణ మర్చిపోయి ఉల్లంఘనకు కూడా పాల్పడుతున్నారు. అయినా ఉపాధ్యాయులు చూసీ చూడనట్టు పోవాల్సి ందే తప్పించి ఏం చెయ్యలేకపోతున్నారు. నిబంధనల ప్రకారం ఏం చెయ్యలేని నిస్సహాయ స్థితిలో అచేతనంగా ఉండిపోవాల్సి న పరిస్థితి దాపురించింది. ఇలాంటి పరిస్థితుల్లో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. చింత రమణ అనే మాస్టర్ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులందరి ముందూ సాష్టాంగ నమస్కారం చేశాడు. అక్కడితో ఆగకుండా గుంజీలు తీసి విద్యార్థులను క్షమాపణ కోరాడు. తమ పిల్లలను క్రమశిక్షణలో ఉంచే బాధ్యత మీరే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను అభ్యర్థించాడు. విద్యా వ్యవస్థలో ప్రస్తుతం నెలకొన్న అనిశ్చిత పరిస్థితిని వివరిస్తూ ఆవేదన వ్యక్తంచేశాడు. దీంతో విద్యార్థులతో పాటు అక్కడున్న ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా నిశ్చేష్టులయ్యారు. అవాక్కయ్యారు. ఈ సంఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. సంఘటనకు దారితీసిన పూర్వాపరాలను ఆయన ఆరా తీస్తున్నారు.

## రాష్ట్రంలోని .. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు
# ఉచిత డిఎస్సీ శిక్షణ


**తిరుపతి కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా డీఎస్సీ పరీక్ష శిక్షణ ఇవ్వనున్నట్లు అమరావతి సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు వెల్లడించారు. ఈ మేరకు గురువారం సంచాలకులు మీడియాతో మాట్లాడారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనాది సదుపాయాలతో డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రైవేట్ శిక్షణా సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇప్పించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దానికి సంబంధించి అభ్యర్థులు నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వెయ్యి మంది షార్ట్‌అవుట్ చేయబడిన అభ్యర్థులు తమ వెబ్ ఆప్షన్లను పూర్తి చేశారని చెప్పారు. షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు ఎంపానెల్డ్ కోచింగ్ సంస్థలకు వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా వారి ప్రాధాన్యతలను ఎన్నుకోవాలని, షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు వారి ప్రాధాన్యత ప్రకారం అన్ని కోచింగ్ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. షార్ట్ అవుట్ చేయబడిన అభ్యర్థులందరూ తమ వెబ్ ఆప్షన్లను జ్ఞాన భూమి పోర్టల్‌లో పూర్తి చేయడానికి ఆఖరి తేది మార్చి 15 అని తెలియజేశారు. మరిన్ని వివరాలకు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ, ఎస్సీ, సంక్షేమ, సాధికారత అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా వారిని సంప్రదించవచ్చునన్నారు.

## మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ అనంత వరకే

**గుంతకల్లు రైల్వే,మార్చి 13,ప్రభాతవార్త** సీమాంధ్రలో మచిలీపట్నం- ధర్మవరం- మచిలీపట్నం మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను అనంతపురం- మచిలీపట్నం-అనంతపురం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని ధర్మవరం రైల్వే స్టేషన్‌లో 5వ నెంబర్ ప్లాట్‌ఫాంలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30వరకు అలాగే ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31వరకు మచిలీపట్నం-అనంతపురం-మచిలీపట్నం మధ్య మాత్రమే నడుపుతున్నట్లు తెలిపారు.

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తగిన న్యాయం

### - పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ



**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** టిడ్కో ఇళ్ళ లబ్దిదారులందరికి తమ ప్రభుత్వం తగిన న్యాయం చేస్తోందని శాసనసభలో ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం 22,640 మంది టిడ్కో లబ్దిదారులను తొలగించి వేరే వారికి ఇళ్లు కేటాయించిందని వెల్లడించారు. కేవలం 57వేల 40 ఇళ్లను మాత్రమే వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పూర్తి చేసింది. లబ్దిదారుల మార్పులో అవకతవకలపై కమిటీ వేసి చర్యలు తీసుకుంటున్నాం. టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఇబ్బందులున్న మాట వాస్తవమే. 77606 మందికి ఇళ్లు ఇవ్వకుండానే వారి పేరు మీద బ్యాంకు లోన్ తీసుకున్నారు. దీనివల్ల ఇళ్లు లేకుండానే వారిపై ఈఎంఐ భారంతో పాటు ఎన్పీఏ కి బ్యాంకులు వెళ్తున్నాయి. బ్యాంకులకు లోన్లు కట్టేందుకు సీఎం చంద్రబాబు 140 కోట్లకు అనుమతించారు. త్వరలోనే బ్యాంకులకు ఈ బకాయిలు చెల్లిస్తాం. టిడ్కో ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు హడ్కో 4460 కోట్లు రుణం ఇస్తుంది. అర్బన్ అథారిటీల సహకారంతో మౌలిక వసతుల కల్పన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. జూన్ 12 నాటికి పెండింగ్ లో ఉన్న 365,430 చదరపు అడుగుల ఇళ్లను పూర్తి చేస్తాం విశాఖలో మెట్రో రైల్ కారిడార్ లపై 2051నాటికి ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని డీపీఆర్ రూపొందించాం. పీక్ అవర్ పాసింజర్ డైవర్షన్ ట్రాఫిక్ ఆధారంగా మెట్రో రైల్ పై కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది. కనీసం పాసింజర్ డైవర్షన్ పదివేలు ఉంటేనే మెట్రో రైల్ కు అనుమతి వస్తుంది. స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాడి వరకు పీక్ అవర్ ట్రాఫిక్ 10వేలకు

పైగా ఉండటంతో ఆయా కారిడార్లకు కేంద్రం అనుమతి ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ నుంచి అనకాపల్లి వరకు పీక్ అవర్ ట్రాఫిక్ 3763 మాత్రమే రావడంతో కేంద్రం కుదరదని చెప్పింది. ట్రాఫిక్ డైవర్షన్ కోసం ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తున్నాం.

# మహా కవయిత్రి మొల్లమాంబ

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి



అసెంబ్లీలో మొల్లమాంబ విగ్రహానికి నివాళులర్పించిన సీఎం

**విజయవాడ, మార్చి13, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు సాహిత్య రంగానికి వెలకట్టలేని కీర్తిని తీసుకువచ్చిన మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) అని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానించారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా అసెంబ్లీలో ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులు సీఎం చంద్రబాబు నాయుడు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభను చాటుకొని, కవిత్వంలో అపారమైన ఖ్యాతిని సొంతం చేసుకున్న కవయిత్రి మొల్ల జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, సవిత ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మంత్రి దుర్గేష్ మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 13న సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర పండగగా నిర్ణయించడం సంతోషకరమన్నారు. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభను చాటుకొని, కవిత్వంలో అపారమైన ఖ్యాతిని సొంతం చేసుకున్న కవయిత్రి మొల్ల జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముగ్దులయ్యేలా చేసిన గొప్ప కవయిత్రి మొల్ల అని అభివర్ణించారు. ఆమె రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని, రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. మొల్ల రామాయణం భక్తి, శృతిలయలతో కూడిన అమూల్య సంపద అని తెలిపారు. మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయమైనదని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.

## కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీలో ముగ్గురు అధికారులపై చర్యలు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీ లో అక్రమ కట్టడాల విషయంలో ముగ్గురు అధికారులపై చర్యలు కు అధికారులు ఆదేశాలు జారీ చేసారు. నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడి అక్రమ కట్టడాలను అడ్డుకోలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా మున్సిపల్ శాఖ రాజమహేంద్రవరం రీజినల్ డైరెక్టర్ తో విచారణ జరిపించిన ప్రభుత్వంముగ్గురు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని నివేదినివేదిక ఆధారంగా తాడిగడప అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మురళీ గౌడ్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పద్మావతీ పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ।తిలీతదుపరి చర్యలు కోసం టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సిఫార్సు చేసిన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్.

## రైల్వే అభివృద్ధిలో మహిళల పాత్ర శ్లాఘనీయం

### - డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



రైల్వేలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గుంతకల్లు రైల్వే,మార్చి 13,ప్రభాతవార్త** రైల్వే అభివృద్ధిలో మహిళల పాత్ర శ్లాఘనీయమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక రైల్వే ఆఫీసర్ క్లబ్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిళలలోని సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు మమతా గుప్తా,సీనియర్ డిపిఓ క్యాప్రిల్ అరోరాలు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమయస్ఫూర్తితో స్థిరంగా నిలబడి ధైర్యంగా ఎదుర్కొని లక్ష్యాలను సాధించేందుకు ప్రతిఒక్కరు నిర్మాణాత్మక విధానంతో సాధన చేయాలని కోరారు. మహిళలు దేశ ప్రగతికి పునాదివంటి వారన్నారు.

# మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదం ఘటనకు పాల్పడింది పెద్దిరెడ్డి అనుచరులే: హోం మంత్రి అనిత

**విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంతటి అక్రమార్కులైన సత్యాన్ని దాచలేరని ఏపీ హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అవినీతిని బహిర్గతం చేసే దస్త్రాలు తగులబెట్టినంత మాత్రనా వాస్తవాలు మరుగున పడతాయా అని వ్యాఖ్యానించారు. మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులప్రమేయం ఉందని ప్రాథమిక విచారణలో సీఐడీ గుర్తించిందని తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా నిందితుల ఇళ్లలో పోలీసులు తనిఖీలు చేసి, స్వాధీనం చేసుకున్న రికార్డుల ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. విచారణను త్వరలో పూర్తిచేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామనిస్పష్టం చేశారు. మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో అనుమానాస్పదంగా అగ్నిప్రమాదం జరగడం కీలక దస్త్రాలు దగ్ధమైన దుర్ఘటనపై ఎమ్మెల్సీలు బీటీ నాయుడు. రామారావు, అశోక్‌బాబు మండలిలో అడిగిన ప్రశ్నకు ఆమె సమాధాన మిచ్చారు. ప్రాథమిక ఆధారల ప్రకారం నిందితులు ఉద్దేశపూర్వకంగా నేరానికి పాల్పడినట్లు గుర్తించాం. ఈ కేసులో ఆర్డీఓ కార్యాలయంలో పనిచేసే గౌతమ్‌రాజ్‌ను ఏ1గా గుర్తించాం. ఆర్డీఓ మురళి, హరిప్రసాద్‌లపై కూడా కేసుల నమోదు చేశాం. వారంతా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఇప్పటికే భూకబ్జా కేసులు ఉన్నాయి. గత ప్రభుత్వంలో 79107 ఎకరాలను నిషేదిత భూముల జాబితాల నుంచి తొలగించాలన్న ప్రతిపాదన పరిశీలించి 73474 ఎకరాలను తొలగించేందుకు ఆర్డీఓ నిర్ణయించారు. వాటిలో 22523 ఎకరాలు నిబంధనలకువిరుద్ధంగా జాబితా నుంచి తొలగించినట్లు నిర్ధారణఅయింది. దీనికి సంబంధించి రిపోర్టు అందాల్సి ఉంది. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం వెనుక పెద్దిరెడ్డి అనుచరుల కుట్ర ఉందని ప్రాథమికంగా తేలింది అని పేర్కొన్నారు. పుంగూను మండలంలో నిషేదిత జాబితాలో ఉన్న 900 ఎకరాల భూములను మాజీ మంత్రి పేరిట కట్టబెట్టిన విషయం వాస్తవమేనా? వివరాలు తెలపాలని చర్చలో పాల్గొన్న ఎమ్మెల్సీ రామారావు మంత్రిని కోరారు. విశాఖ పోర్టుకు 2024లో కంటైనర్లలో భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు వచ్చిన వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోందని హోం మంత్రిఅనిత ఎమ్మెల్సీలు రవిబాబు కళ్యాణి, ఏసురత్నం అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# విపక్షనేత బొత్సకు జ్ఞాపక శక్తి లోపించిందా!

### - ఆర్థిక మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు కొంత జ్ఞాపక శక్తిలోపించిందా '( షార్ట్ టర్మ్ మెమొరీ లాస్)అనే అనుమానం కలుగుతోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖానించారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం సభలో మార్షల్స్‌ను వినియోగించడాన్ని ఆయన ఎలా మరచి పోయారో అర్థం కావడం లేదన్నారు. బొత్స తన మెమొరీని రిఫ్రెష్ చేసుకుంటే మంచిదన్నారు,. అప్పటి ఛైర్మన్‌పై మంత్రి హోదాలో బొత్స ఎలాంటి పదజాలాన్ని వాడారో గుర్తుచేసుకోవాలి. దానికి ఇప్పుడైనా పశ్చాత్తాపాన్ని ప్రకటిస్తారా లేదా? అని మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. మండలి కార్యకలాపాలు జరగకుండా వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆయన ఆగహాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం సమావేశం ప్రారంభమైన వెంటనే నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాల కల్పన ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుపై చర్చించేందుకు వైకాపా ఎమ్మెల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ మోషేను రాజు తిర స్కరిం చారు. దీనికి నిర సనగా వైకా పా ఎ వె మ్మె ల్సీ లు మూకుమ్మడిగా వ్ల కా ర్డు లు వ ట్ట క ని ని నా దా లు చేస్తూ పోడియంలోకి చొచ్చుకువచ్చారు. పోడియంపై చేతులతో చరుస్తూ కాగితాలు చింపి, విసిరి గందరగోళాన్ని సృష్టించారు. బొత్స సత్యనారాయణ తన స్థానంలోనే నిలచుని వారికి సైగలు చేస్తూ ప్రోత్సహించడం గమనార్హం. వైకాపా ఎమ్మెల్సీ లు ముందస్తు వ్యూహంతో ప్లకార్డులతో సభలోకి వచ్చారు. వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించిన వెంటనే పోడియంలోకి చొచ్చుకువెళ్లారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ప్రశ్నోత్తరాలకు అడ్డుపడ్డారు. ఉదయం 10.15 గంటలకు ఒకసారి 10.44 రెండో సారి 11.47 గంటలకు మూడోసారి వాయిదా వేయాల్సి వచ్చింది. పదేపదే వైకాపా ఎమ్మెల్సీలు అడ్డు తగలడంతో మార్షల్స్‌ను దించారు. నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఎయిమ్స్ వైద్యుల ర్యాలీ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఎయిమ్స్ హాస్పటల్లోని ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ అహంతేం శాంతా సింగ్, డిన్ ప్రొఫెసర్ శ్రీమత్ కుమార్ డాష్, హెచ్ ఓ డి విభాగం డాక్టర్ ఉత్తర దాస్, మెడికల్ సూపర్డెంట్ ప్రొఫెసర్ నటరాజ్ నేతృత్వంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎయిమ్స్ హాస్పిటల్ ఆవరణ నుండి ముఖ ద్వారం వరకు కిడ్నీ వ్యాధి సమస్యలు వాటి నివారణ పై అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ




ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎయిమ్స్ వైద్యులు

నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 13వ తేదీన ఎయిమ్స్ అధ్వర్యంలో 2006 నుండి ప్రపంచ కిడ్నీ డే నిర్వహిస్తున్నామన్నారు ప్రపంచ జనాభాలో సగభాగం దీర్ఘకాల కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువగా ఉన్నారని చెప్పారు అధికంగా జంక్ ఫుడ్ తినటం మద్యపానం ధూమపానం చెడు వ్యసనాల ఉన్న వారికి ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ సమస్యలు అధికంగా నమోదు అవుతున్నాయని చెప్పారుబీపీ షుగర్ అదుపులో లేకపోవటం వల్లే కిడ్నీ సమస్యలు తలెత్తుతాయని అన్నారు రెండు కిడ్నీలలో ఒక కిడ్నీ పాడైన దీర్ఘకాలం డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాల్సి వస్తుందని చెప్పారు వైద్యం అందుబాటులో ఉన్న పేదలకు వైద్యం ఖర్చు భారంగా అవుతుందని కిడ్నీ సమస్యలు తలెత్తకుండా బీపీ షుగర్ అదుపులో ఉంచుకోవాలని సూచించారు ప్రతిరోజు వ్యాయామం పౌష్టిక ఆహారం మంచినీరు త్రాగటం వైద్య పరీక్షలు నిర్వహించుకొని బిపి షుగర్ అదుపులో ఉండటం వల్ల కిడ్నీ సమస్యలు తలెత్తకుండా నివారించుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జూనియర్ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఉద్యోగులకు వైద్యం: మంత్రి సత్యకుమార్

**సచివాలయం,మార్చి 13,ప్రభాతవార్త :** ఈహెచ్ఎస్ పథకం కింద ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారనే ఎన్టీఆర్ వైద్యసేవతో సమానంగా వైద్యం అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.
గురువారం శాసనమండలి ఛైర్మన్ మోషన్‌రాజు అధ్యక్షతన జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి పై విధంగా జవాబు ఇచ్చారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద రూ.2,534కోట్లు బకాయిలు పెట్టగా వాటిని చెల్లిస్తూ వస్తున్నాం. ఎయిడెడ్ స్కూళ్ల ఉద్యోగులకు యాజమాన్యం నిర్ణీత మొత్తం చెల్లిస్తే ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స అందించేందుకు సిద్ధం. ఉద్యోగులకు రీ-యింబర్స్‌మెంట్ వరకు వెళ్లకుండానే వైద్యసేవలు అందించే ప్రయత్నాలు చేస్తున్నాం.

మరోసారి సమీక్షించి ఎయిడెడ్ స్కూళ్ళ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు గరుడసేవ



**తిరుమల, మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ మాసం పౌర్ణమిఘడియల్లో శుక్రవారం రాత్రికి తిరుమలలో పౌర్ణమిగరుడసేవ జరగనుంది. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత మలయప్పస్వామిని విశేషాభరణాలంకృతుడ్ని చేయనున్న అర్చకులు వాహనమండపం వద్దకు వేంచేపుచేస్తారు. అక్కడ వేదమంత్రాల నడుమ గరుడునిపై మలయప్పను కొలువుదీర్చి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటలకు ఊరేగింపు చేస్తారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారు.

# సనాతన ధర్మప్రచారానికి టిటిడి కృషి అభినందనీయం

### - ప్రక్షాళనలో భాగంగా భక్తులకు సంతోషసేవలు :బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి



**తిరుమల,మార్చి 13ప్రభాతవార ప్రతినిధి:** హిందూపుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం సనాతన హిందూ ధర్మప్రచారాని చేస్తున్న కృషి అభినందనీయమని, టిటిడిలో ప్రక్షాళనలో భాగంగా హిందూ యేతరులను ఇతర శాఖల్లోకి బదిలీచేయడం, విఆర్ఎస్ ఇవ్వడం శుభపరిణామమని బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిదిలో ఉన్న అన్ని ఆలయాల్లో, ఇతర హిందూ సంస్థల్లో అన్యమతస్తులను గుర్తించి వారిని బయటకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ మతం పరిరక్షణకు, సనాతన ధర్మవ్యాప్తికి టిటిడి పాలకమండలి, అధికారులు తీసుకున్న నిర్ణయాలు మంచివన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఆలయాల్లో జరుగుతున్న ఇబ్బందులు, అక్రమాలను సరిచేయడంలో మంత్రి లోకేశ్ చొరవ ప్రత్యేకంగా అభినందనీయమన్నారు. ఆలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు కూడా ప్రభుత్వానికి సహకరించాలిగానీ, ఇబ్బందులు పెట్టించడం మంచిదికాదన్నారు. ఉన్నఫళంగా దేవాదాయశాఖ పరిధిలోని ఓ ఆశ్రమంలో అధికారులు షెడ్లను కూల్చేయడం దారుణమని, యువమంత్రి లోకేష్ ఇచ్చిన మాటతో సొంత నిధులతో అధునాతన షెడ్లను భక్తులకోసం నిర్మించడం అందరికీ ఆదర్శమన్నారు. గురువారం ఉదయం ఆయన కోలాఆనంద్‌తో కలసి తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో ప్రభుత్వ సలహాదారు ఠాకూర్



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని విశ్రాంత ఐపిఎస్ ఆంపి ఠాకూర్ ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారి ఆశీస్సు లందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తొక్కిసలాట ఘటన - 17న విచారణకు రావాలని తిరుపతి కలెక్టర్, టిటిడి ఇఒ, ఎస్పీకి సమన్లు

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** మూడునెలల క్రిందట తిరుపతిలో జరిగిన వైకుంఠద్వార దర్శనాల టోకెన్లుజారీ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, 51మంది క్షతగాత్రులైన కేసులో విచారణకు సంబంధిత కమిషన్ ఛైర్మన్ జస్టీస్ సత్యనారాయణమూర్తి ఎదుట హాజరుకావాలని ఉన్నతాధికారులకు సమన్లు జారీ అయ్యాయి. జనవరి 9వతేదీ జరిగిన ఘటనకు సంబంధించి పూర్తిసమగ్ర ఆధారాలు సమర్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ శ్యామలరావు, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుకు కమిషన్ నోటీసులిచ్చింది. తిరుపతిలో 17న జరిగే విచారణకు నేరుగా హాజరుకావాలని పేర్కొంది. ఇప్పటికే తిరుపతిలో ఘటనపై వరుసగా మూడురోజులు పద్మావతి పార్కు, రామానాయుడు పాఠశాలను తనిఖీ చేసి ఆధారాలు సేకరించిన విషయం విదితమే. పలువురు పోలీసు అధికారులు, టిటిడి అధికారులను, క్షతగాత్రులను, కొందరు ప్రత్యక్షసాక్షులను విచారణ చేసింది. తిరుపతి కలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్‌లో జస్టీస్ సత్యనారాయణమూర్తి ఉండి మొదటి విడత, రెండో విడత విచారణ చేపట్టారు. 11మందిని విచారణ చేశారు. 19మంది బాదితులకు న్యాయవిచారణకు నోటీసులిచ్చింది. తమిళనాడు, తెలుగురాష్ట్రాలు, కేరళ,కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు తిరపతికి వచ్చారు. ఇప్పుడు 17వతేదీ మూడోదశ విచారణ జరగనుంది.

## 'దిల్‌రూబా'చిత్రం విజయవంతం కావాలి

### - శ్రీవారి దర్శనంలో నటుడు కిరణ్‌అబ్బవరం



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** దిల్‌రూబా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మించామని, దీన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని సినీనటుడు కిరణ్ అబ్బవరం తెలిపారు. చిత్రం విడుదల కానున్న సందర్భంగా చిత్రబృందం దర్శకుడు విశ్వకిరణ్, సినీనటి నజియా దవిపోస్, రుక్షర్‌దిల్లోన్‌తో కలసి గురువారం ఉదయం తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల చిత్రబృందాన్ని చూడటానికి భక్తులు, అభిమానులు ఆసక్తిచూపారు.

## మత్తుమందిచ్చి భక్తులను దోచేస్తున్న ముఠా అరెస్టు

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల ముసుగులో తమిళనాడుకు చెందిన దొంగల ముఠా ఒంటరి మహిళ భక్తులను టార్గెట్‌చేసి మత్తుమందిచ్చి దోపిడీచేస్తున్న నిందితులను తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. వారినుండి 21గ్రాముల బంగారునగలు, 45వేల రూపాయలు నగదు, 3మొబైల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలో మూడుజిల్లాల పోలీసులకు జిక్కకుండా నిద్రలేకుండా నేరాలు చేస్తున్న ఈ ముఠాను తిరుమల పోలీసులు అరెస్టుచేయడంతో తమిళనాడు పోలీసులు అభినందనలు తెలిపారు. తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు......ప్రముఖ ఆలయాలు, పుణ్యక్షేత్రాల ప్రాంతాల్లో భక్తుల ముసుగులో తమిళనాడు తిరువణ్ణామలై జిల్లా కన్యకాపురంకు చెందిన వి.విజయకుమార్(33), విల్లుపురం తాలూకా పాండినగర్‌కు చెందిన ఆర్.శారద(65)ముఠా లీడర్లను సాంకేతికత సహాయంతో నేరాలు చేసి తప్పించుకుంటున్నారు. వీరిపై తమిళనాడులో కేసులు ఉన్నాయి. తిరుమలలోనూ భక్తులను ఒంటరి మహిళలను టార్గెట్‌చేసుకుని దోచేస్తున్నారు. భక్తులకు ఆహారంలో నిద్రమాత్రలు కలిపి తినిపిస్తారు. అపస్మారకస్థితిలోకి చేరుకున్న తరువాత ఒంటిపై ఉన్న నగలు, నగదు దోచుకుంటారు. జనవరి 5వతేదీ తిరుమలలో రథమండపం సమీపంలో ఒక మహిళను నమ్మించి మాయమాటలతో అన్నంలో నిద్రమాత్రలు కలిపి తినిపిస్తారు. ఆమె మత్తులోఉండగా ఒంటిపై బంగారుతాళిబొట్టుచైను, చెవి దుద్దులు దోపిడిచేశారు. దీనిపై బాధితురాలు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సిసికెమెరా పుటేజీల సాయంతో నిందితులను గుర్తించిన తిరుమల 2టౌన్ సిఐ రాముడు, సిబ్బందితో సహా నిందితులకోసం గాలింపు చేపట్టారు.

వార్త

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

-వినోబాభావే

# అన్నదాతల ఆత్మహత్యలను ఆపలేమా?

అందరూ శాఖాహారులే కానీ గంప కింద కోడి మాయమైనట్లుగా ఉంది రైతుల పరిస్థితి. వీరూ వారు అన్న తేడా లేకుండా అందరు నాయకులు రాజకీయ పార్టీలు అంతా రైతుల సంక్షేమం, అభ్యున్నతి గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారైతే మరో అడుగు ముందుకు వేసి తమది రైతుల పక్షపాత ప్రభుత్వమని, వారి అభివృద్ధే ధ్యేయమని చెప్పుకునేవారే. ఇప్పుడే కాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇవే మాటలు చెప్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబంలో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం ఇలామాట్లాడి శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారే మోననిపిస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకు ఇక స్వర్ణయుగమేననిపిస్తున్నది. కానీ అధికారంలోకి రాగానే మరచిపోవడమో లేక మరిచిపోయినట్టు నటించడమో ఆనవాయితీగా అయింది. ఎన్నికల ముందు నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలియంది కాదు. అంతేకాదు తాము వేదిక లెక్కి ఇస్తున్న హామీలు, అధికారంలోకి వస్తే అమలు చేయలేమని కూడా నాయకులకు తెలియంది కాదు. ఎన్నికల్లో పరాజయంపాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలక పక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతుకు ఎంతో చేసి ఉండేవారమని, తమ ఎన్నికల మేనిఫెస్టోను యధాతథంగా అమలు చేసి ఉండేవారమని చెప్పుకునేవారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఆదిలో కొంతమేరకు ఎన్నికల మేనిఫెస్టోకు కొంత ప్రాధాన్యత ఇచ్చినా ఆ తర్వాత క్రమేణా విస్మరించడం పెరిగిపోయింది. ఎవరు ఎంతకాలం ఎలామోసం చేసినా, రైతులు మాత్రం తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గి కొంత ఊరట చెందుతారు. అయితే కొందరు బయటపడకుండా తమలో తాము రోధిస్తుంటారు. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారానికి కనుచూపు మేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే, కొందరు విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యల వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా ఈ ఆత్మహత్యలు ఆగడం లేదు. వ్యవసాయరంగం అంతకంతకు కుదేలైపోతున్నది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇక్కట్లు ఎదుర్కోవడానికి మానవుడు కొంతమేరకు సిద్ధమవుతున్నారు, అధిగమించగలుగుతున్నారు. అందులో భాగంగానే ఈ తుఫాన్‌లు, కరవులు, అకాల వర్షాలు, వడగండ్ల వానల భారం మోయగలుగు తున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మను షులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలా గనివారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తే దగ్గర నుంచే రైతుల కష్టాలు ఆరంభమవుతున్నాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పో యినప్పు డు ఆగ్రహావేశాలు ఆపుకోలేక తమను మోసం చేసిన వారిని నిలదీస్తే దాడిచేయడానికి వచ్చారని రైతు లపై కేసులు పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం సంక్షో భంలో కూరుకుపోతున్నది. యేటా వేలాది మంది అన్న దాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ 1995 నుంచి రైతుల ఆత్మహత్యలను నమోదు చేస్తున్నది. ఇప్పటివరకు ఎన్ని లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారో పరిశీలిస్తే ఆవేదన చెందని గుండె ఉండదు. తాము చనిపోతే ప్రభుత్వం అందించే సహాయంతో తమ కుటుంబ సమస్యలు ము ఖ్యంగా కుమార్తెల పెళ్లిళ్లు అవుతాయని ఏకంగా లేఖరాసి పెట్టి చనిపోయిన అన్నదాతలు ఎందరో ఉన్నారు. రోజూ పదుల సంఖ్యలో దేశవ్యాప్తంగా పిట్టల్లా రాలిపోతున్నారు. ప్రభుత్వాలు రైతు సంక్షేమంకోసం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కొత్తకొత్త పథకాలతో కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపేణ గుప్పిస్తున్నారు. మరెన్నో మాటలు చెప్తున్నారు. కానీ అవేమీ ఈ ఆత్మహత్యలను ఆపలేకపో తున్నాయి. వ్యవసాయ సంక్షోభానికి అడ్డంపడుతున్నాయి. లోపం ఎక్కడుంది? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర వన్నీ పాలకులకు తెలియని విషయాలు కాదు. కానీ పరిష్కారం వైపు అడుగులు వేయలేకపోతున్నారు. దీనికితోడు 1991 లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థిక సంస్కరణలు, సరళీకరణ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభా వం చూపాయి. ఈ బాధలు భరించలేక లక్షలాది మంది రైతులు వ్యవసాయాన్ని వదిలివేస్తున్నట్లు జాతీయ గ్రామీ ణాభివృద్ధిశాఖ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఒక నాడు వ్యవసాయం చేయడం ఎంతో గౌరవప్రదంగా భావించే రైతులు నేడు వ్యవసాయం శాపంగా పరిణమించిందని వాపోతున్నారు. వ్యవసాయం కాక మరేదైన జీవనవిధా నం ఎన్నుకోగలిగితే చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా రైతులు వ్యవసాయం విడిచి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రపంచ మొత్తంలో ఎక్కడైనా ప్రజలను బతికించడానికి రైతులు పంటలు పండిస్తారు. అలాంటి అన్నదాతలే స్వయంగా ప్రాణాలు తీసుకునే పరిస్థితి దాపురించిందంటే లోపం ఎక్కడుందో కనుగొని పరిష్కరించాల్సిన తరుణం ఆసన్నమైంది.

విచారణకు భయపడిపారిపోయే వ్యక్తి తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్టే.



వైరస్

యేడాదికి ఒక చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### అవార్డులు ఇవ్వడంలోనూ వివక్షే

జ్ఞానపీఠ్, పద్మశ్రీ, పద్మవిభూషణ్, ద్రోణాచార్య, అర్జున, భారతరత్నవంటి అత్యున్నత అవార్డులనుగతంలో ఎంతో మంది అందుకున్నారు. అయితే వారంతాతామున్న రంగాలకు చేసిన సేవ, ప్రతిభ ఆధారంగానే ఈ అవార్డులను అందుకోగలిగారు. కానీ ఇప్పుడుకొందరు యోగ్యత, అర్హత లేకపోయినా తమ వారికి అవార్డులు ఇప్పించుకోవటం కోసంకేంద్రప్రభుత్వంలో మంత్రులుగాపనిచేస్తున్న వారిపై ఒత్తిడితెస్తున్నారు. బతిమలాడుకుంటున్నారు. నానా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోపక్క కేంద్రప్రభుత్వం యోగ్యత, అర్హత ఉన్నవారికి కాకుండా తమకు ఇష్టమైన వారికి అవార్డులు ఇస్తున్నారు. రాజకీయ నాయకుల జోక్యంతో అన్ని వ్యవస్థల్లోనే అవార్డుల కమిటీ కూడా వివాదస్పదమవుతూ విమర్శలకు గురవుతోంది.

-మిథునం, హైదరాబాద్

### ఉపాధి హామీ 150 రోజులకు పెంచాలి

ఉపాధి హామీలో వంద రోజులును కనీసంగా 150 రోజులకు పెంచవలసిన అవసరం ఎంత అయిన వున్నది. ఎందుకనిఅస్తవ్యస్త వాతావరణ పరిస్థితులు అగమ్యగోచరమైన ఋతువుల నేపథ్యంలో స్థిరమైనపని పౌరుల ప్రాథమిక హక్కు. కాబట్టి ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. నిజమైన ఆర్థిక ప్రజాస్వామ్యంను నెలకొల్పే ఆదేశిక సూత్రాలఅమలుకు రాజ్యం బాధ్యత వహించాలి. కాబట్టి ఆదిశగా అడుగులువేయాలి. ఇలా చేయడం ద్వారా రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి ఎక్కువ పని దినాలు కల్పించడంవల్ల కొనుగోలు శక్తిని పెంచడం తద్వారా గిరాకిని పెంచడం తద్వారా ఉత్పాదకతను పెంచుతుంది.

-భారత అవినాష్, జనగామ

### టీవీ ధారావాహికలపై సెన్సార్?

ప్రస్తుతం టీ.వీల్లో అన్నిఛానల్స్‌లో ప్రసారమయ్యే ధారావాహికలలో ఎక్కువగా ఇతరులకు హాని కలిగించడం, వివాహేతరసంబంధాలు, తనకు కావాల్సింది దక్కించుకునేందుకు ఏమైనా చేయడం లాంటివి చూపిస్తున్నారు. ఈదృశ్యాలు ఎక్కువగా నేటి యువతరంపై ప్రభావం పడవచ్చు. సినిమాలు మాదిరిగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన తర్వాతే టీ.వీల్లో ధారావాహికలు ప్రసారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఎవరున్నా జరిగేవే

ఎస్.ఎల్.బి.సిలో ఎనిమిది మంది చిక్కుకొని గల్లంతయిన సంఘటన ప్రమాదవశాత్తు జరిగినదేకాని రేవంత్‌రెడ్డో, కాంగ్రెస్ ప్రభుత్వమో కావాలని చేసిందికాదు. ప్రభుత్వంలో ఏ పార్టీవారు ఉన్నా ఇలాంటి దుర్ఘటనలు జరుగుతూనే ఉంటాయి. బి.ఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చాలా జరిగాయి. దీనికి ఎవరూ ఏమీ చేయలేరు. ఎందుకంటే ప్రమాదాలు జరుగుతాయని ముందే ఎవరూ ఊహించలేరు కనుక. తెలంగాణలో అనే ఏముంది? దేశంలోని వివిధ రాష్ట్రాలలో కూడా ఎన్నో దుర్ఘటనలుజరుగుతున్నాయి. ఇటీవల ముగిసిన కుంభమేళాలో ఎంతో మంది మరణించారు. ఢిల్లీలో రైలు ప్రమాదం జరిగింది. ఉత్తరాఖండ్‌లో తరచు కొండచెరియలు విరిగిదారినపోతున్న జనాల మీద పడుతుంటాయి. ఇవన్నీ ఏంటి? ప్రమాదాలు కావా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరుగునపడుతున్న మానవ సంబంధాలు

మానవ సంబంధాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. సంసారబంధాలు కూడా ధర్మం తప్పుతున్నాయి. భార్యా భర్తలు వివాహేతర కారణాలవల్ల ఒకరి నోకరిని అనేక పద్ధతుల ద్వారా హతమార్చడం, అలాగే ఆస్తితగాదాలతో కొడుకులు, తండ్రులు, తల్లులు కూడా హత్యలకు పాల్పడడం, వావివరుసలకు విలువ ఇవ్వకుండా మానభంగాలకు మరగడం, ఇటువంటి వార్తలు నిత్యందర్శనమిస్తున్నాయి. ప్రేమలు విఫలం కావడం, పెళ్ళికి పెద్దలు అనుమతించకపోవడం, సెల్‌ఫోను కొనలేదని, నిత్యం వాటితో కాలక్షేపం చేయవద్దని మందలించినందుకు, వారికి చావే శరణ్యమవుతోంది. ఇకపోతే ఆర్థిక సమస్యలు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటి సామాజిక సమస్యల మీద ప్రభుత్వాలు తక్షణం స్పందించి ఈ అర్థాంతర మరణాలు, అనైతిక సంబంధాలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వికలాంగులకు మరుగుదొడ్ల సౌకర్యం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వైకల్యాలు కలిగిన వికలాంగుల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. వారి నిత్య అవసరాల నిమిత్తం రోజువారి ప్రయాణంలో రైల్వే స్టేషన్‌లో బస్సు స్టేషన్‌లో వారికి అనుకూలమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. కొన్ని ప్రాంతాలలో ఉన్న సులబ్ కాంప్లెక్స్‌లలో వీరికి డబ్బులు తీసుకోకుండా ఉచిత సేవలు అందించాలి. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణ మెటీరియల్ ఉచితంగా సరఫరా చేయాలి

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

**మనవి** **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నదుల పరిరక్షణ అందరి బాధ్యత

**రాజకీయ నాయకుల దూరదృష్టి, అధికార యంత్రాంగం కార్యాచరణ, స్వతంత్ర న్యాయ వ్యవస్థలు స్వప్రయోజనాలకు కాకుండా ప్రజా భవిష్యత్తుకు, శ్రేయస్సుకు అంకిత భావంతో పనిచేయాలి. ముఖ్యంగా అడవులను రక్షించడానికి, క్షీణించిన భూములను తిరిగి నాటడం నీటి చక్రాన్ని పునరుద్ధరించడానికి, నీటిని స్థిరంగా నిర్వహించడానికి స్థానికంగా ఉన్నవారికి అధికారం ఇవ్వడం ప్రధానం. అడవులే నదుల మనుగడకు ప్రధానమైనవి. ప్రజలు నదులపై అవగాహన పెంచుకొని అన్ని రకాల కాలుష్యాన్ని నివారించి, రాబోయే భవిష్యత్తు తరానికి మంచి భూమిని, నదులని, పర్యావరణాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి.**

**డాక్టర్ ఎ. భాగ్యరాజ్**

మంచి నీరు మానవులు, వన్యప్రాణుల మనుగడకు కీలకమైనది. నదులు ప్రపంచంలోని మంచినీటిలో ఎక్కువ భాగాన్ని అందిస్తాయి. ఇది త్రాగడానికి, వంటకు, పరిశుభ్రతకు, పరిశ్రమల అవసరానికి ప్రముఖమైనది. కొన్ని వేల సంవత్సరాల క్రితం మొహంజదారో, హరప్పా,సింధూ నాగరికత పుట్టింది నదీపరివాహక ప్రాంతాలలోనే. భారత దేశంలో సుమారుగా 400కి పైగా నదులున్నాయి. మన రాష్ట్రం అనేక శతాబ్దాల నాటి సాగు నీటిపారుదల వారసత్వాన్ని కలిగి ఉంది. గతంలో పురాతన రాజులు,పాలకులు ప్రజలకు నీటిపారుదల సామర్థ్యాన్ని తాగునీటిని సృష్టించడానికి నదులపై కట్టలు ఆనకట్టలను నిర్మించడం ద్వారా కృత్రిమ సరస్సులు జలాశయాలను నిర్మించారు. రాష్ట్రంలో తూర్పున ప్రవహించే నదులలో ఎక్కువ భాగం పశ్చిమ తూర్పు కనుమల నుండి బంగాళాఖాతం వరకు నీళ్లు రావడం మన రాష్ట్రానికి ప్రకృతీ ప్రసాదం. ఆంధ్రప్రదేశ్లో 40 పెద్ద,మధ్య, చిన్నతరహా నదులున్నాయి. జనాభాలో దాదాపు 70శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. మన రాష్ట్రంలో నాగావళి, కృష్ణ, గోదావరి, వంశధార, పెన్నానదులు ప్రముఖమైనది. 19వ శతాబ్దంలో రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో లక్షలాది ఎకరాల బంజరు భూములను అన్నపూర్ణగా మార్చిన సర్ ఆర్థర్ కాటన్, సర్ చార్లెస్ అలెగ్జాండర్ ఓర్ కల్నల్ జాన్ పెన్నీ క్విక్విక్ వంటి వారు పూజ్యులు. నదుల కోసం అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవం ప్రాముఖ్యత 1997లో, ఆనకట్టల వల్ల ప్రభావితమైన ప్రజల మొదటి అంతర్జాతీయ సమావేశం బ్రెజిల్లోని కురిటిబాలో 20 దేశాల ప్రతినిధులు మార్చి 14ని ఆనకట్టలకు వ్యతిరేకంగా నదులు, నీరు జీవం కోసం అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవంగా ప్రకటించడానికి అంగీకరించారు. నదులు, ఇతర జల వనరులు పరీవాహక ప్రాంతాల క్షీణతకు వ్యతిరేకంగా కలిసి పనిచేయడానికి. ఈ రోజును నేడు అంతర్జాతీయ నదుల కోసం కార్యాచరణ దినోత్సవంగా పిలుస్తారు. ఈ రోజుని మానవుల జీవితాల్లో నదుల ప్రాముఖ్యతను, పరిశుభ్రమైన ప్రవహించే నీటిని సమానంగా పొందేలా ప్రోత్సహించడానికి, రక్షించడానికి, మానవ కార్యకలాపాల కారణంగా నదుల వంటి మంచినీటి పర్యావరణ వ్యవస్థలు ఎలా కలుషితమవుతున్నాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. నదులు నీటిపారుదల నీటికిప్రాథమిక వనరు, పెద్దఎత్తున వ్యవసాయాన్ని, ఆహారఉత్పత్తిని కొనసాగించడానికి నదీ ఆధారిత నీటిపారుదలపై ఎక్కువగా ఆధారపడతాయి. నదులు జంతువులు, చేపలు, ఉభయచరాలు,పక్షులు జలమొక్కలతో సహా విస్తృత శ్రేణి వృక్ష జంతు జాతులకు ఆవాసాలను అందిస్తాయి. ఆరోగ్యకరమైన నదీ వ్యవస్థలు జీవవైవిధ్యం పర్యావరణ స్థిరత్వానికి దోహదం చేస్తాయి. నదులు ఎత్తైన ప్రాంతాల నుండి వరద మైదానాలు, డెల్టాలకు అవక్షేపాలు పోషకాలను తీసుకువెళతాయి. ఈ ప్రక్రియ నేలను సుసంపన్నం చేస్తుంది. దానిని సారవంతమైనదిగా వ్యవసాయానికి అనుకూలంగా చేస్తుంది. ఉదాహరణకు, గోదావరి కృష్ణ. నదుల వార్షిక వరదలు పరీవాహక (డెల్టా) ప్రాంతంలో భూమిని సారవంతంగా చేస్తాయి. నదులు ఉష్ణోగ్రత, తేమను ప్రభావితం చేయడం ద్వారా ప్రాంతీయ వాతావరణాలను నియంత్రించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి, సహజ శీతలీకరణ వ్యవస్థలుగా పనిచేస్తాయి. భూగర్భ జలాలను పెంచడం జలాశయాలను తిరిగి నింపడంద్వారా నీటి చక్రాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. వరదల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చుట్టూవున్న ప్రాంతాలకు కరువు పరిస్థితులను నివారిస్తాయి.



ప్రధాన నదులు జల విద్యుత్తును, అదే సమయంలో శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. నదులు చారిత్రాత్మకంగా వస్తువులు ప్రజలను రవాణా చేయడానికి సహజ రహదారులుగా పనిచేస్తున్నాయి. భారీ వస్తువుల తరలింపును సులభతరం చేస్తాయి. రవాణా ఖర్చులను తగ్గిస్తాయి. పడవ ప్రయాణం వన్యప్రాణుల పరిశీలన వంటి కార్యకలాపాల కోసం పర్యాటకులను ఆకర్షిస్తాయి. నదుల వెంబడి పర్యాటకం స్థానిక ఆర్థికవ్యవస్థలకు దోహదం చేస్తుంది. చిన్న వ్యాపారాలకు అవకాశం ఇస్తుంది. స్థానికంగా వాణిజ్య మత్స్య సంపద ద్వారా లక్షలాది మందికి ఆహారం ఆదాయాన్ని అందిస్తాయి. అనేక పరిశ్రమలకు శీతలీకరణ, ప్రాసెసింగ్ వ్యర్థాల తొలగింపు కోసం నది నీటిపై ఆధారపడతాయి. ప్రపంచవ్యాప్తంగా నదులు ప్రమాదంలో ఉన్నాయి. వాతావరణ మార్పు, బాధ్యతారహిత అభివృద్ధి ప్రాజెక్టుల వల్ల క్రమంగా విచ్ఛిన్నమవుతున్నాయి. కలుషితమవుతున్నాయి, బలహీనపడుతున్నాయి. నదులు ప్రమాదంలో ఉన్నప్పుడు, మన సమీపభవిష్యత్తు కూడా ప్రమాదంలో ఉంటుంది. ఆరోగ్యకరమైన నదులు పరిశుభ్రమైన నీటిని పొందే అవకాశం మనందరినీ కలిపేది ప్రాథమిక మానవ హక్కులు. నదుల తరపున చర్య తీసుకోవడం ద్వారా, నదులను రక్షించే శక్తి మనకు ఉందని సమాజాలకు స్వచ్ఛమైన, స్వేచ్ఛగా ప్రవహించే నీటిని పొందే అవకాశం ఉందని, నదులను చివరికి వాటి జీవితాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొనే హక్కు, బాధ్యత అందరి పైనా ఉంది. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆనకట్టలను తొలగించడానికి పనిచేస్తున్నా, నీటి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నా, లేదా నదీ అభివృద్ధిలో తమ అభిప్రాయాన్ని కలిగి ఉన్నా, మనం కలిసిపనిచేయాలి. ఎందుకంటే ప్రతి నది భవిష్యత్తు మన భూమి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మంచినీటి వనరులు 1970 నుండి 83శాతం క్షీణతను చవిచూశాయి. ఇది భూసంబంధమైన లేదా సముద్ర వాతావరణాలలోఅనుభవించిన రేటు కంటే రెండింతలు. వాటికి మన సహాయం అవసరం. ప్రస్తుత ఆధునిక రోజుల్లో అధిక నిర్మాణాలు, ఆక్రమణ కార్యకలాపాలు పారిశ్రామిక మురుగునీటిని నదులలోకి వదలడం వల్ల మంచినీటి పర్యావరణ వ్యవస్థలుభూమి ఉపరితలంపై అత్యంత దారుణంగా క్షీణించాయి. ప్రపంచ వ్యాప్తంగా, ప్రతిరోజూ రెండు మిలియన్ (20లక్షల) టన్ను లకు పైగా మురుగునీరు పారిశ్రామిక,వ్యవసాయ వ్యర్థాలు నీటిలోకి విడుదలవుతున్నాయి. ముఖ్యంగా మన దేశంలో, యమునా నది అత్యంత కలుషితమైన వాటిలో ఒకటిగా విస్తృతంగా గుర్తించబడింది. ముఖ్యంగా న్యూఢిల్లీ దిగువన, ఇక్కడ గణనీయమైన పారిశ్రామిక గృహ వ్యర్థాలు విడుదల వుతాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా నదులు కొంత మంది మానవుల దురాశ కారణంగా ప్రతి రోజూ కలుషితమవుతున్నాయి. ఇది మనుగడ కోసం నదులపై ఆధారపడిన సమా జాలను ప్రభావితం చేస్తుంది. భూమి స్థిరమైన అభివృద్ధి కోసం నదీ వనరులను అటువంటి కలుషితాల నుండి రక్షించాలి. ప్రస్తుతం నెదర్లాండ్స్ ప్రపంచంలోనే అత్యుత్తమ నదీనిర్వహణ వ్యవస్థను కలిగి ఉంది. సరస్సు, నది లేదా సముద్రం వంటి నీటి వనరుల దగ్గర చెత్త వేయకూడదు. నదీ పరీవాహక ప్రాంతాలలో ఒడ్డున కూడా చెట్లు నాటాలి. చెట్లు నేల కోతను అరికట్టడమే కాకుండా నేల తేమను నిలుపుకుంటాయి. నదీ కాలువలపై నిర్మాణాల ద్వారా లేదా వ్యర్థాలను పారవేయడం ద్వారా సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నారు. రాజకీయనాయకుల దూరదృష్టి, అధికార యంత్రాంగం కార్యాచరణ, స్వతంత్ర న్యాయ వ్యవస్థలు స్వప్రయోజనాలకు కాకుండా ప్రజా భవిష్యత్తుకు, శ్రేయస్సుకు అంకిత భావంతో పనిచేయాలి. ముఖ్యంగా అడవులను రక్షించడానికి, క్షీణించిన భూములను తిరిగి నాటడం నీటిచక్రాన్ని పునరుద్ధరించడానికి, నీటిని స్థిరంగా నిర్వహించడానికి స్థానికంగా ఉన్నవారికి అధికారం ఇవ్వడం ప్రధానం. అడవులే నదుల మనుగడకు ప్రధానమైనవి. ప్రజలు నదులపై అవగాహన పెంచుకొని అన్ని రకాల కాలుష్యాన్ని నివారించి, రాబోయే భవిష్యత్తు తరానికి మంచి భూమిని, నదులని, పర్యావరణాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లేదా?

**మేకిరి దామోదర్**

ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉద్యోగులు వారి విధులను నిర్వహిస్తూ ఉంటారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ రకాల బిల్లులు ఈ కుబేరులో పెండింగ్లో ఉండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీంతో వారి బాధ వర్ణనాతీతం. గత మూడేళ్ల నుంచి వివిధ రకాల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారి బిల్లులను చెల్లించడంలేదు. ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు ఇతర బిల్లులను చెల్లించడం లేదు. చివరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన బిల్లులను చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నది. గత పాలకుల హయాంలో నుంచి ఉద్యోగుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా వాటిఊసే ఎత్తకుండా ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటూ కాలాన్ని వెల్లదీసినా ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు భరించారు. పాలకులు మారితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగులంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండో పీఆర్సీ కమిటీ ఏర్పడింది. 2023జూలై ఒకటో తేదీ నుంచి కొత్త పిఆర్సీ అమలు కావలసి ఉన్నది. 19నెలలు గడిచిపోయినా పిఆర్సీ నివేదికను ఇప్పటివరకు ప్రభుత్వానికి సమర్పించలేదు. 2025-26 బడ్జెట్లో డిఏలు, పీఆర్సీ అమలు గురించి ఏమైనా ప్రస్తావనో, బడ్జెట్ కేటాయింపులో ఉంటాయేమో అని ఉద్యోగులు 'చకోర పక్షుల్లా' ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 3.69 లక్షల మంది ఉద్యోగులు, 2.87 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన మాత్రం ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ చెల్లిస్తుంది. ఇదే ఉద్యోగులకు ఇచ్చే అతి పెద్ద ప్రయోజనంగా చెప్పుకుంటున్నారు. పస్తులుండి ఉద్యోగులు విధులు నిర్వహించాలా!. మాకు కుటుంబం,సమస్యలు, అనారోగ్యం ఇవేవీ ఉండవా? వీటిని పరిష్కరించరా? ఒక్కసారి మానవీయ కోణంలో ఆలోచించండి. గత మూడేళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఏ ఒక్క సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. ఇది వాస్తవం కాదా!. ధర్నాలు చేస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలు పరిష్కరించకపోతిరి, పట్టించుకోండని వినతి పత్రాలు ఇస్తే పట్టించుకోకపోతిరి. మా సమస్యలు గత, ప్రస్తుత ప్రభుత్వాల కాలయాపనలతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఉద్యోగులకు నాలుగుడిఏలు పెండింగ్లో ఉన్నాయి. ఈ ఏడాది జనవరితో కలిపితే ఐదు డిఏలు అవుతాయి. డిఏల మంజూరిలో కూడా తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో పిఆర్సీ ప్రకటిస్తామని, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డు సమస్యలు లాంటి హామీలను అధికారం చేపట్టగానే పరిష్కరిస్తామని చెప్పింది. దానిపై ఇప్పటివరకు అంటే? అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయి. ఇలా గత, ప్రస్తుత ప్రభుత్వాలకు ఉద్యోగులు తమ సేవలతో పేరు ప్రతిష్టలు తెప్పిస్తున్నప్పటికీ, సమస్యలను మాత్రం పెడచెవిన పెడుతున్నారనే ఆవేదనలో ఉన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు చేస్తారు? ఇంకెన్నేళ్లు ఓపిక పట్టాలి. 2025-26 రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ రాబోతుంది. దీంట్లోనైనా ఉద్యోగుల సమస్యలు పరి ష్కరించి వారి మనోవేదనను తీర్చాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందనేది విస్మరించరాదు. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అనే మాటలు సమస్యలను పరిష్కరించలేవు కదా!. అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గతం నుండి సమస్యల పరిష్కారం కోసం ఆర్థికశాఖ అధికారులను కలిస్తే ప్రభుత్వాన్ని కలవమంటారు. ప్రభుత్వమంటే ఎవరు? అధి కారులు ప్రభుత్వంలో భాగం కాదా!. మా సమస్యలు పరి ష్కారం కాకపోతే ఏం చేయాలి? ఎవరిని అడగాలి. చావే దిక్కా అంటూ సగటు ఉద్యోగి తన ఆవేదనను వెళ్లబోసు కుంటున్నాడు. ఈ కుబేర్లో రూ.10వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్. 19 నెలలు గడిచినా పిఆర్సీ నివేదిక జాడే లేదు. జనవరితో కలిపితే 5డీఏలు కూడా పెండింగ్‌లోనే ఉన్నా యి. సీపీఎస్ రద్దుపై స్పష్టత లేదు. స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం జరిగనేలేదు. ఆర్థిక, ఆర్థి కేతర అంశాలపై దృష్టిసారించాలి. ఇన్ని సమస్యల పరిష్కా రానికి, ఇంకెన్నాళ్లనే ఆవేదన అయినా ఇంకా అమానవీ యంగా పరిష్కారంపై దృష్టి సారించని ప్రభుత్వ ఉదాసీ నతపై ఆవేదనతో కూడిన ఆగ్రహానికి లోనవుతున్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఏ ఒక్కటి కూడా పట్టిం చుకోని, పరిష్కరించని ప్రభుత్వాల విధానాలను నిలదీయని తీరుతో ఉద్యోగ సంఘాల నాయకత్వాలపై గుర్రుతో ఉన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో దాటవేసే ధోరణిని ఎండగడుతూ ఉద్యోగుల పక్షాననిలబడి ఉద్యమాన్ని చేస్తారా! న్యాయమైన సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలకు వంత పాడుతారా ఒక్కసారి ఆలోచించుకోండి. ఈ బడ్జెట్లో ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగుల ఆగ్రహానికి మొదటగా బలి కావాల్సింది ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాలే సుమా!. మీ పదవుల కోసమో ప్రభావం కోసమో సగటు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకండి. పరిష్కారానికి వెంటనే దారులువెతకండి. ఈ బడ్జెట్లో పరిష్కారాన్ని ప్రభుత్వం చేపట్టేలా ఒత్తిడి తీసుకురండి.

# కుటుంబాలను కబళిస్తున్న బెట్టింగ్ భూతం

**జి. అజయ్ కుమార్**

బెట్టింగ్ అనేది ఆన్‌లైన్ అయినా, ఆఫ్‌లైన్ అయినా జీవితాలు ఆగం కావడం కాయం. ఒక ఆటపై, పరిస్థితిపై డబ్బుని పెట్టి ఎక్కువ డబ్బురావాలని ఆశించడం, అది క్రికెట్, ఫుట్బాల్, క్యాసినో, ఆన్‌లైన్ రమ్మీ, ఆన్‌లైన్ గేమింగ్, ఎన్నికలు, కోడిపందాలు అని చాలా రకాలకు విస్తరించి వుంది. బెట్టింగ్ ఊబిలో ఎక్కువగా మధ్య తరగతి ప్రజలు, యువకులు చిక్కుకుంటున్నారు. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశ, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వీరిని బెట్టింగ్‌కు బానిసలుగా మారుస్తున్నాయి. వీరితోపాటు బాగా చదువుకున్న వారు సమాజంలో ఉన్నత స్థితిలో వున్నవారు కూడా ఈ బెట్టింగ్‌కు బలియైన వారి జాబితాలో వున్నారు. ప్రతీ రోజు ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవడం వింటూనే వున్నా, బెట్టింగు వ్యసనం వల్ల డబ్బుల కోసం లోన్ యాప్స్‌లో అప్పులు అధిక వడ్డీలకు తీసుకొని అవి చెల్లించలేక మానసిక ఒత్తిడికిలోనై చాలా మంది యువత విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది సమాజానికి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగదారులను ఆకర్షించేందుకు తక్కువ పెట్టుబడి పెట్టుకునే అవకాశం కల్పిస్తాయి. మొదట కొంత డబ్బు గెలిచిన తరువాత మరింత పెట్టుబడి పెట్టేందుకు ప్రేరేపిస్తాయి. చివరికి మొత్తం డబ్బుకోల్పోయే స్థితికి తీసుకువస్తాయి. ఇది బెట్టింగ్ మాఫీయాలకి వెన్నతో పెట్టిన విద్య. మొదట ఆశచూపి చివరికి ఆగం చేస్తాయి. క్షణిక ఆనందాన్ని ఇచ్చి దీర్ఘకాల నష్టాలను మిగిలిస్తాయి. మధ్య తరగతి ప్రజలు డబ్బుకోసం ప్రతిరోజు చాలా పోరాడాల్సి వస్తుంది. వారి జీవితాల్లో డబ్బే అన్నిటినీ నిర్ణయించే వస్తువు. ఇదే బెట్టింగ్‌కు బానిసలుగా చాలామందిని మారుస్తుంది. తక్కువ కాలంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే అత్యాశ, అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందే ఆశ చాలా మందిని బెట్టింగ్ వైపు మళ్లేలా చేస్తోంది. సాంకేతికత పెరిగే కొద్దీ అందరికి ఇంటర్ నెట్ అందుబాటులోకి వచ్చింది. పూట గడవని ఇళ్లు వుంటాయేమో గానీ ప్రస్తుతం సెల్‌ఫోన్, ఇంటర్ నెట్ లేని ఇల్లులు మాత్రం లేవు అనేలా వుంది ప్రస్తుతం సమాజంలో. అది మంచికి వాడితే పర్లేదు కానీ చెడుకు వాడితేనే ఇబ్బంది. వివిధ సోషల్ మీడియా



వేదికల ద్వారా (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్స్, ట్విట్టర్ వంటి మరెన్నో) చాలా మంది బాధ్యత లేని ఇన్ఫ్లుఎన్సర్స్ , సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేయడం, వారిని గుడ్డిగా ఆరాధించే, అనుసరించే సామాన్య జనం వాటికి బానిసలుగా మారడం ప్రస్తుతం సమాజంలో ఒక పరిపాటిగా మారింది. నేను బెట్టింగ్ ఆడి ఇంత గెలిచాను అంత గెలిచాను అని ఫేక్ వీడియోల ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం, తెలిసిన స్నేహితులు కూడా నమ్మి ఒత్తిడి తేవడం వంటివి బెట్టింగ్‌ను చాలా మందికి వ్యసనంలా మారేలా చేస్తున్నాయి. భారత దేశంలో బెట్టింగ్ యాప్స్‌కి పర్మిషన్స్ లేకున్నా ఇల్లిగల్ అని తెలిసినా కూడా వ్యవస్థలో వున్న లోపాలు, మానిటరింగ్ సరిగా లేకపోవడంవల్ల వివిధ మార్గాల ద్వారా బెట్టింగ్ మాఫియా వాటినీ జనాలకు చేరువచేస్తోంది, అలాగే త్వరతగతిన డబ్బు సంపాదించాలనే ఆశ కూడా బెట్టింగ్‌కు బానిసగా మారుస్తుంది. వ్యక్తిగత జీవితాలు నష్టపోవడం, ఆర్థిక సంక్షోభం, అప్పుల పాలు అవ్వడం, కుటుంబ కలహాలు రావడం, కుటుంబాలు ఛిద్రం కావడం, ఆత్మహత్యలకు పాల్పడడం, నేర ప్రవృత్తి పెరగడం, శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు రావడం,ఇలా వ్యక్తిగత జీవితాలను,కుటుంబాలను సర్వనాశనం చేసి సమాజంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుంది. ఆన్లైన్ బెట్టింగ్‌యాప్స్‌పై ప్రభుత్వాలు శాశ్వత నిషేధం విధించాలి. బెట్టింగ్ మాఫియాపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. యువతలో, ప్రజలలో బెట్టింగ్‌ల వల్లకలిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం, నష్టపోయిన వారి జీవితాలను ఉదహరించడం వంటివి చేయాలి. కుటుంబ సభ్యులు తమపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అదేపనిగా మొబైల్ వాడడం, సోషల్ మీడియాలో గంటల తరబడి ఉండడం వంటివి గమనించగానే వారిని హెచ్చరించడం, మానసిక ఆరోగ్యంపై అవగహన కల్పించడం వంటివిచేయాలి. ఎవరైనా బెట్టింగ్‌లో నష్టపోయిన వారు వున్నా వారికి మద్దతుగా నిలిచి వారిని దాని నుండి బయట పడేలా కౌన్సిలింగ్ లాంటివి ఇప్పించాలి. అలా చేస్తేవారిలో ఆత్మహత్యా ఆలోచనలు తగ్గుతాయి. బెట్టింగ్ అనేది ఒకసారి మొదలైతే అది జీవితాలను చిదిమేసే దాకా వదలదు. అది వ్యసనంగా మారకముందే గుర్తించి నిరోధించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇందులో ప్రభుత్వాలు, కుటుంబాల పాత్ర ఎంతో ముఖ్యం. బెట్టింగ్ మిగిల్చే నష్టం తరతరాలను చిదిమేస్తుంది. చైతన్యంతో ప్రయత్నించకపోతే సమాజం అనేక విధాలుగా నష్టపోతుంది. కష్టపడకుండా వచ్చేది ఏది కష్టపెట్టకుండా మాత్రం పోదు అనే వాస్తవాన్ని విస్మరించరాదు.

# బడ్జెట్‌పత్రాలపై 'రూపాయి' గుర్తు మార్పు




## తమిళంలో 'రూ' గుర్తు వేసిన స్టాలిన్ సర్కార్

**చెన్నై,మార్చి 13:** తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో ఇప్పటికే జాతీయ విద్యావిధానంపై కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో తమిళనాడు బడ్జెట్‌పత్రాలపై రూపాయి గుర్తును తొలగించింది. అదే స్థానంలో తమిళ భాషలో రూపాయి అక్షరాన్ని పొందుపరిచింది. బడ్జెట్ పత్రాల్లోకూడా గత ఏడాది బడ్జెట్‌కు సంబంధించి ఆర్‌ఇ గుర్తును సూచించాయి. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్వయంగా ఈ కొత్తలోగోను తన సోషల్‌మీడియా ఎక్స్‌లో విడుదలచేసారు. కరెన్సీ గుర్తును మార్చడం ద్వారా కేంద్రం అనుసరిస్తున్న ఏకపక్ష పోకడలను ఎంతమాత్రం అనుసరించేదిలేదన్న సంకేతాలను ఇచ్చినట్లయింది. రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దడాన్ని ఎప్పటినుంచో తమిళనాడు వ్యతిరేకిస్తోంది. అలాగే కొత్త జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రం పేరిట హిందీని నేర్చుకోవాలని బలవంతం చేయడాన్ని స్టాలిన్‌సర్కారు తొలినుంచీ వ్యతిరేకిస్తోంది. అయితే ఇందుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వంనుంచి ఎలాంటి ముందస్తు నోటీసు లేదని కూడా తెలుస్తోంది. డిఎంకె నాయకుడు శరవణన్ అన్నాదురై మాట్లాడుతూ ఇదేమీ చట్టవిరుద్ధం కాదని, అక్రమం అంతకంటే కాదని ఇదేమీ మా షోడౌన్ అంతకంటే కాదని, తమిళభాషకు ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతోనే ఇదంతా చేసినట్లు చెప్పారు.

ఈ మార్పుపై బిజెపి రాష్ట్రపత్రినిధి నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ ఈ చర్యలు డిఎంకె భారత్‌లో అన్నింటికంటే ప్రత్యేకం అని భారత్‌నుంచి వేరుచేసినట్లుగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తప్పుదారి పట్టించేందుకే ఇలాచేస్తోందని విమర్శించారు. బిజెపి రాష్ట్ర చీఫ్ అన్నామలై మాట్లాడుతూ త్రిభాషా సూత్రాన్ని తమ పార్టీ అమలుచేస్తుందని, ముఖ్యమంత్రి చర్యలు అనాలోచితంగా ఉన్నాయని ఆరోపించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి 'స్టుపిడ్' అని సంభోదించడంతో ఈ వ్యాఖ్యలు మళ్లీ దుమారంరేపాయి. ఆర్‌ఇ గుర్తును 2010 జులైలో ఒక డిఎంకె ఎమ్మెల్యే కుమారుడే రూపొందించాడని ఇపుడు ఇలాంటి చర్యలు ఎలా తీసుకుంటారని అన్నారు. మరో తమిళ బిజెపి సీనియర్ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా డిఎంకె వ్యవహరిస్తోందన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధికారంలోని డిఎంకె, బిజెపిలమధ్య ఇప్పటినుంచే విమర్శల జడివాన కురుస్తోంది. ఎన్నికల వార్ అప్పుడే ప్రారంభించినట్లుగా కనిపిస్తోంది. డిఎంకె ఎఐఎడిఎంకె, బిజెపిలమధ్యనే ఈ పోటీ గట్టిగా నడుస్తుందన్నది తెలిసిందే. తమిళనాడులో ఇప్పటివరకూ అసలు కాలుపెట్టలేని బిజెపి ఈసారి ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంతో ముందుకుపోతోంది. తమిళ భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు బిజెపియే చేసిందని, డిఎంకె ఏమీ చేయలేదని ఆరోపించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ద్రవిడియన్ ఐకాన్ ఇవి పెరియార్‌చేసిన వ్యాఖ్యలను గుర్తుచేసారు.

తమిళభాషను అనాగరిక భాష అని చేసిన వ్యాఖ్యలు గురునతచేస్తూ డిఎంకె ఇప్పటికీ ఆ నాయకుడి సిద్ధాంతాల్లోనే వెళుతోందని తమిళ భాష ఒక ఛాంపియన్ భాషగా తీసుకెళ్లాలని చూస్తోందని అన్నారు.



# ట్రంప్ ఎవరినీ వదలరు!

## జి-7 దేశాలకు కెనడా హెచ్చరిక

**ఒట్టావా, మార్చి 13:** వాణిజ్య యుద్ధభయాలు జి-7 దేశాలను వెంటాడుతున్నాయి. తాజాగా ఆ గ్రూప్ విదేశాంగ మంత్రుల సమావేశంలో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. కెనడా మంత్రి మెలానియో జోలీ మాట్లాడుతూ అమెరికాతో ముదురుతున్న ట్రేడ్‌వార్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రరాజ్య చర్యలతో ఎదురయ్యే పరిణామాలపై మిగిలిన దేశాలను హెచ్చరించారు. 'అత్యంత సన్నిహిత మిత్రదేశమైన మాతో అమెరికా ఇలా చేయగలిగితే.. ఇక ఎవరూ సురక్షితం కాదు' అని ఆమె వ్యాఖ్యానించారు. కెనడా రాబోయే విపత్తును ముందుగానే హెచ్చరిస్తోందన్నారు. అమెరికా చర్యలకు వ్యతిరేకంగా మిగిలిన మిత్రదేశాల మద్దతును కూడగట్టి ఎదుర్కొనేందుకు వీలుగా జోలీ ఈ చర్యలు చేపట్టినట్లు భావిస్తున్నారు.

మరోవైపు కెనడా సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తూ ట్రంప్ తరచూ చేస్తున్న వ్యాఖ్యలను కూడా జోలీ ఈ సమావేశంలో ప్రస్తావించారు. కెనడా అలాంటి బెదరింపులకు ఏమాత్రం వెనక్కి తగ్గదని ఆమె పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యతో కలిసి యుద్ధ విన్యాసాలు చేయడం, ఆయుధ తయారీ వంటివి తమ సార్వభౌమత్వ రక్షణకు అవసరమని వ్యాఖ్యానించారు.

మరోవైపు అమెరిక మంత్రి మార్కో రూబియో మాత్రం కెనడా స్వాధీనంపై ట్రంప్ వ్యాఖ్యలను కొంచెం తేలిగ్గా చూపించే ప్రయత్నం చేశారు. ఆర్థిక కోణంలో మాత్రమే తమ అధ్యక్షుడు కెనడాను 51వ రాష్ట్రం కావాలని ఆకాంక్షించారని వివరణ ఇచ్చారు.

'ఒకవేళ కెనడా 51 రాష్ట్రం అయితే అప్పుడు సరిహద్దుల గురించి, ఫెంటెనిల్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది ట్రంప్ భావన' అని రూబియో సర్దిచెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'జి-7 సమావేశానికి ఉద్దేశించిన అంశాలపై దృష్టి పెట్టాలని.. అంతేకానీ.. ఇది మేము కెనడా ఆక్రమిస్తాం అన్నందుకు ఏర్పాటు చేసిన సమావేశం కాదు' అని వ్యాఖ్యానించారు.

అమెరికా-కెనడా సంబంధాలుచరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో పతనంఅయ్యాయి. కెనడా ఉక్కు, అల్యూమినియంపై సుంకాలను 50 శాతానికి పెంచుతామని తొలుత ప్రకటించిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. 25 శాతమే అమలు చేస్తామని ప్రకటించారు. దీనికి కెనడా కూడా తీవ్రంగా స్పందించింది. వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే 20 బిలియన్ డాలర్ల వస్తువులపై ప్రతీకారసుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.


నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లనున్న జిఎస్‌ఎల్‌వి రాకెట్


# మే 20న నిసార్ ఉపగ్రహ ప్రయోగం

### వేదిక శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం

### ఇస్రో, నాసా కలయికతో ఈ సంయుక్త ఉపగ్రహ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 13 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రగాములుగా ఉన్న రెండు సంస్థలు ఏకమయ్యాయి. యుఎస్‌కు చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రోలు సంయుక్తంగా నిసార్ అనే ఒక ఉపగ్రహాన్ని రూపొందించాయి. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడం మాత్రమే కాకుండా అత్యంత ఆధునిక సామర్థ్యంతో ఉపగ్రహ సేవలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. గురువారం నిసార్ ఉపగ్రహ ప్రయోగ తేదీని ఇస్రో ప్రకటించింది. ఈఏడాది మే 20న ఉదయం 6 గంటలకు జిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి దీన్ని ప్రయోగిస్తున్నారు. సాధారణంగా దీన్ని శాటిలైట్‌గా కూడా పేర్కొంటున్నారు. ఉపగ్రహం అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశించి అవసరమైన సేవలు అందించేలాగా తయారు చేశారు. ఇందులో ఎల్ బ్యాండ్, ఎస్ బ్యాండ్‌లు అమర్చారు. ఎల్ బ్యాండ్‌లను నాసా రూపొందించింది. ముఖ్యంగా జిపిఎస్ సేవలు, హై కెపాసిటీతో భూమి చిత్రాలు తీసిపంపించే సామర్థ్యంగల పరికరాలు నాసా రూపొందించింది. ఇస్రో ఎస్ బ్యాండ్లను తయారు చేయడం కాకుండా మన రాకెట్ ప్రయోగ కేంద్రంనుంచి ఈకీలకఘట్టం నిర్వహించనుంది. 2,800 కిలోల బరువు ఉన్న నిసార్ ఉపగ్రహం డ్యూయల్ ఫ్రీక్వెన్సీ ఇమేజింగ్ రాడార్ శాటిలైట్‌గా ఉంటుంది. 39 అడుగుల పొడవున్న స్టేషనరీ రాడార్ వ్యవస్థకలిగిన ఇది మొత్తం బంగారు పూతతో కప్పివేయబడుతుంది. భూమి, సముద్రంలో మార్పులు ఎప్పటికప్పుడు కనుక్కోవడం, వాతావరణ మార్పులు స్పష్టంగా తెలుసుకొని విపత్తులు నివారించడం దీని లక్ష్యంగా చెప్తున్నారు. ఇటువంటి బహుళ ప్రయోజనకారి అయిన ఉపగ్రహాన్ని ఇస్రో, నాసాలు ప్రయోగిస్తుండటంతో భవిష్యత్‌లో ఎంతో ఉపయోగం ఉంటుందని, రెండు అతి పెద్ద సంస్థల కలయికతో మరిన్ని సంచలనాలు సృష్టించవచ్చని నమ్ముతున్నారు.

# సునీత రాక మళ్లీ వాయిదా!



**వాషింగ్టన్, మార్చి 13:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశేఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్‌ఎస్‌లో ఉంటున్న ఆమె భూమిమీదికి రావడం మరింత ఆలస్యం అయ్యేలా ఉంది. ఐఎస్‌ఎస్‌నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తెచ్చేందుకు నాసా స్పేస్ ఎక్స్ సంయుక్త కార్యాచరణ క్రూ10 మిషన్‌లోభాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదా పడింది. అమెరికాలోని ఫ్లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్9 రాకెట్ బయలు దేరేందుకు క్రూ 10మిషన్ సిద్ధంఅయింది. చివరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో ఆపేసినట్లు నాసా ప్రకటించింది. శుక్ర, శనివారాల్లో ఈప్రయోగం తిరిగి నిర్వహిస్తామని వెల్లడించింది. షెడ్యూలుప్రకారం ఈ ప్రయోగం ఈనెల 25న జరగాలి. అయితే నాసా ముందుకు జరిపినా వాయిదా తప్పలేదు. క్రూ10 ద్వారా కొత్తబృందం ఐఎస్‌ఎస్‌కు చేరుకోగానే స్పేస్ ఎక్స్‌కుచెందిన డ్రాగన్ కానయప్సూల్ ఎండీవర్‌ద్వారా సునీ, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి వస్తారు. టెస్ట్‌మిషన్‌కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024 జూన్5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిదిరోజులకే వారు భూమిమీదకు రావాల్సి ఉంటే స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ ఐఎస్‌ఎస్‌కు చేరుకోగానే సమస్యలు రావడంతో వాయిదాపడుతూ వచ్చింది. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడి థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియంకూడా అయిపోయింది. ఈక్రమంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరుకు నాసా ఒక నిర్ణయానికివచ్చింది. దీనితో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్‌లైనర్ 2024 సెప్టెంబరు 7నక్షేమంగా భూమికి తిరిగివచ్చింది. అప్పటినుంచి సునీత, విల్‌మోర్‌అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇపుడు కూడా సాంకేతిక సమస్యలు రావడంతో మళ్లీ వారిని తీసుకురావడం అనేది వాయిదాపడింది.

### ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల ప్రమాదంలో

# 85 లక్షల మంది పిల్లల భవిష్యత్తు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 13:** ప్రశ్నాపత్రాల లీక్‌లపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మరోసారి స్పందించారు. ఈ లీక్‌లకారణంగా కష్టపడిచదివే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. దీనిపై పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ప్రశ్నాపత్రాల లీకులతో 6 రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. వీటి కారణంగా కష్టపడి చదివే పిల్లలతో పాటు వారికుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నాయి. వారి కష్టానికి తగిన ఫలితం అందడం లేదు. దీని వల్ల కష్టపడి పనిచేయడం కంటే నిజాయతీగా లేకపోవడమే మంచిదనే తప్పుడు సందేశం భవిష్యత్తు తరాలకు వెళుతుంది. అది ఆమోదయోగ్యం కాదు. నీట్ పేపర్ లీక్ దేశాన్ని కుదిపేసి ఏడాది కూడా కాలేదు. దీనిపై మేము పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశాం. ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం లీకులను అడ్డుకోలేకపోయింది. ఇది వారి వైఫల్యానికి నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విభేదాలు పక్కనపెట్టి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వీటిని అరికట్టగలం. ఈ పరీక్షలు మన పిల్లల హక్కు. దాన్ని ఎలాగైనా రక్షించాలి అని రాహుల్ రాసుకొచ్చారు.

# మా సంపాదన మొత్తం భార్యలు తాగేస్తున్నారు!

## ఒడిశాలో ఫిర్యాదులు చేసిన భర్తలు

**కోరాపుట్(ఒడిశా), మార్చి 13:** భర్తలు తాగుబోతులయిపోయారని మా సంసారాన్ని నిలబెట్టాలని ఫిర్యాదులుచేసే భార్యలనే చూసాం. కానీ అందుకు విరుద్ధంగా మా కష్టం అంతా కూడా మా భార్యలు తాగేస్తున్నారంటూ భర్తలు ఫిర్యాదులుచేసినసంగతి వెలుగులోకి వచ్చింది. మద్యానికి బానిసలైన మా భార్యలు తాము కూలిచేసి సంపాదిస్తున్నదంతా మద్యానికి తగలేస్తున్నారని, మీరే మా కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదుచేసారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్‌జిల్లాలో జరిగింది. బోరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదుచేసారు. గ్రామంలోని కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటుసారా తయారుచేస్తూ అమ్ముతున్నారని, ఊళ్లో మగాళ్లంతా కూలిచేస్తూ డబ్బులు సంపాదిస్తుంటే ఆడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి దారబోస్తున్నారని వారు వాపోయారు. దీనితో తమ పిల్లల భవిష్యతు, కుటుంబాలుకూడా అంధకార మయం అవుతున్నాయన్నారు. సారా తయారీ స్థావరాలపై దాడులుచేయాలని వారు కోరారు. పోలీసులు అబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన బాధితులు సారాను అడ్డుకోవాలనికోరారు. ఒడిశాలోని మారుమూల కొండల్లో నాటుసారా తయారీ భారీగా సాగుతోంది. ఇక్కడ తయారుచేసి మైదాన ప్రాంతాలక సరఫరాచేసి సొమ్ముచేసుకుంటున్నారు. దాడులుచేస్తున్నా భయపడటంలేదు. లాభసాటి వ్యాపారంగా మారడంతోకేసులకు వెనుకంజవేయడంలేదు. జైలుకెళ్లినా బెయిల్‌పై వచ్చి మళ్లీ వ్యాపారంచేసుకుంటున్నారు. ఈ నాటుసారాకు ఆనారోగ్యం తప్పదని, గ్యాస్ట్రిక్‌సమస్యలు, గుండె, కిడ్నీలు చెడిపోతాయని చెపుతున్నారు.నరాలు దెబ్బతిని మతిస్థిమితం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే గతంతో పోలిస్తే నాటుసారా స్థావరాలపై పెద్దసంఖ్యలో పోలీసులు ఎక్సైజ్ అధికారులు దాడులుచేస్తున్నారు. ఆధునిక సాంకేతికత వినియోగించుకుని సారాయి స్థావరాలను కనిపెట్టి వాటిని ధ్వంసంచేస్తున్నారు. కాగా భార్యలపై భర్తలుచేసిన ఫిర్యా దులు ఇపుడు ఒడిశామొత్తం సంచలనం కలిగించింది.

# ఖగోళంలో రెండు అద్భుతాలు

## సూర్య చంద్రగ్రహణాలు ఆవిష్కృతం



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఖగోళంలో రెండు అద్భుతాలు జరుగుతున్నాయి. ఈనెల 14న చంద్రగ్రహణం ఏర్పడుతుండగా 2నెల 29న పాక్షిక సూర్యగ్రహనం దర్శనమిస్తోంది. ఈ ఏడాది రెండు సూర్య, చంద్రగ్రహణాలు ఏర్పడతాయని ఖగోళ శాస్త్రజ్ఞులు తెలిపారు. సూర్య గ్రహణాలు, ఒక చంద్ర గ్రహణం భారత్‌లో కనిపించేందుకు అవకాశం ఉంది. ఒకగ్రహణం మాత్రమే వీక్షించగలమని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. సూర్యుడి కాంతి భూమిని చేరకుండా చంద్రుడు పూర్తిగా కమ్మేసిన సందర్భంలో సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ దృగ్విషయాన్ని సంపూర్ణ సూర్యగ్రహణంగా భావిస్తారు. సూర్యుడికి భూమికి మధ్య పాక్షికంగా చంద్రుడు అడ్డుగా వచ్చిన సందర్భంలో పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుంది.

అలాగే భూమి చంద్రుడిని పూర్తిగా కమ్మేస్తే సంపూర్ణ చంద్రగ్రహణంగా పేర్కొంటారు. చంద్రుడిలో కొంతభాగం మాత్రమే భూమినీడలో కనిపించకుండా పోతే ఈ అంశాన్ని పాక్షిక చంద్ర గ్రహణంగా భావిస్తారు. ఈ ఏడాది తొలి చంద్ర గ్రహణం ఈనెల 13,14 తేదీలమధ్య వస్తోంది. ఇది సంపూర్ణ చంద్రగ్రహణం కావడం విశేషం. అయితే ఈగ్రహణం భారత్‌లో మాత్రం కనిపించే అవకాశం లేదు. ఆస్ట్రేలియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా,పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, ఆర్కిటిక్ మహాసముద్రం, తూర్పు ఆసియా, అంటార్కిటికాలో మాత్రమే కనిపిస్తుంది. ఈ ఏడాది తొలిసూర్యగ్రహణం ఈనెల 29న ఆవిష్కృతం అవుతుంది.

ఈగ్రహణం పాక్షిక గ్రహణం. అయితే భారత్‌లో కనిపించదు. బెర్ముడా, బార్బడోస్, డెన్మార్క్, ఆస్ట్రియా, బెల్జియం, ఉత్తర బ్రెజిల్, ఫిన్లాండ్; జర్మనీ, ఫ్రాన్స్ హంగేరి ఐర్లాండ్, జర్మనీ ఫ్రాన్స్ ఐర్లాండ్‌తోపాటు పలుదేశాల్లో మాత్రమే కనిపిస్తుంది.

ఇక రెండోచంద్రగ్రహణం సెప్టెంబరు 7,8 తేదీల మధ్య కనిపిస్తుంది. ఈ గ్రహణం భారత్‌తోపాటు యూరప్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఉత్తర, పశ్చిమ అమెరికా ఆఫ్రికా సహా పలుదేశాల్లో కనిపిస్తుంది. రెండో సూర్య గ్రహణం సెప్టెంబరు 21న సంభవిస్తుంది. ఈ గ్రహణం కూడా భారత్‌లో కనిపించదు. న్యూజిలాండ్, ఫిజీ, అంటార్కిటికా, దక్షిణాస్ట్రేలియా సహా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంది.

# స్నేహితుడే కీచకుడు

## బ్రిటన్ యువతిపై లైంగికదాడి చేసిన సోషల్‌మీడియా స్నేహితుడు

**న్యూఢిల్లీ, మార్చి 13:** సోషల్‌మీడియాలో చిగురించిన స్నేహంతో తన మిత్రుడిని కలిసేందుకు వచ్చిన ఒక బ్రిటన్ మహిళను స్నేహం మాటున ఆతడి పైశాచికం బయటపడింది. ఢిల్లీలోని ఒక హోటల్‌లో దిగిన ఆమెను కలిసేందుకు వచ్చిన ఆ యువకుడు హోటల్‌రూమ్‌లోనే ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసినట్లుప్రకటించారు. ఈసంఘటన మొత్తం బ్రిటిష్ హైకమిషన్‌కు కూడా తెలియజేసారు. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఒక బ్రిటిష్ మహిళతో ఢిల్లీ వాసి పరిచయం పెంచుకున్నాడు. గోవాలో పర్యటించిన ఈమహిళ ఢిల్లీకి వచ్చింది. తూర్పుఢిల్లీలోని తన సోషల్‌మీడియా స్నేహితుడిని కలిసేందుకు ఆమె ఢిల్లీకి చేరుకుని మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్‌లో దిగింది. ముందు ఆమెను హోటల్ లిఫ్ట్‌లో ఒక హౌస్‌కీపింగ్ సిబ్బంది వేధించాడు. ఆ తర్వాత హోటల్‌రూమ్‌కు వెళ్లినతర్వాత సోషల్‌మీడియాలోపరిచయం అయిన స్నేహితుడే ఆమెపై లైంగిక దాడికి దిగాడు. ఒక నెలరోజులక్రితమే ఆమె సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పరిచయం అయిందని పోలీస్ అధికారులు తెలిపారు. తూర్పుఢిల్లీకి చెందిన కైలాష్ అనే యువకుడు ఇంగ్లీషు రాకపోయినా ట్రాన్స్‌లేషన్ యాప్ సాయంతో ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని తూర్పుఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్‌లో దిగిన ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాష్ ఆమెపై అత్యాచారంచేసాడని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసునమోదుచేసి ఇద్దరినీ అరెస్టుచేసారు. ముందు హోటల్‌లోని సిసిటివి ఫుటేజిని తీసుకుని మొత్తం పరిశీలిస్తున్నారు.

# రెండు పెళ్లి వాహనాలను ఢీకొన్న గ్యాస్ ట్యాంకర్

## ఏడుగురు మృతి, ముగ్గురికి గాయాలు

**థార్(మధ్యప్రదేశ్), మార్చి 13:** రాష్ట్రంలోని ధార్‌జిల్లాలో ఒక గ్యాస్ ట్యాంకర్ రెండు పెళ్లి వాహనాలను ఢీకొనడంతో ఏడుగురు స్పాట్‌లోనే చనిపోయారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యాస్ ట్యాంకర్ రాంగ్ రూట్‌లో బమన్‌సుత గ్రామంలో బద్నావార్ ఉజ్జయిని హైవేపైవస్తోంది. రత్లాం, మాంద్‌సౌర్ ప్రాంతాలకు చెందిన ఈ పెళ్లిబృందం ఎదురువస్తోంది. ధార్ ఎంపి మనోజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ ట్యాంకర్ ముందు కారు, వెనుకనే వస్తున్న జీపును ఢీకొన్నది. నలుగురు అక్కడే చనిపోయారని, మరో ముగ్గురు ఆసుపత్రిలోచనిపోయినట్లు చెప్పారు.

# వాణిజ్య ఉద్రిక్తతలను చర్చలతో పరిష్కరించుకుందాం

## అమెరికాకు చైనా పిలుపు



**బీజింగ్, మార్చి 13:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే చైనాపై సుంకాలతో డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. అందుకు ప్రతిగా బీజింగ్ కూడా దూకుడు నిర్ణయాలు తీసుకుంది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య ఉద్రికత్తతలు నెలకొన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా చైనా స్పందిస్తూ.. అగ్రరాజ్యంతో చర్చలకు పిలుపునివ్వడం గమనార్హం. 'ఆర్థిక, వాణిజ్య రంగాల్లో విభేదాలు, వివాదాల పరిష్కారం విషయంలో చైనా - అమెరికా దేశాలు సానుకూల, సహకార వైఖరిని అవలంబించాలని మేం ఎల్లప్పుడూ కోరుకుంటాం. అయితే, ఇరు దేశాల మధ్య ఆ సంప్రదింపులు, చర్చలు పరస్పర ప్రయోజనాలు, సమానత్వం, గౌరవంపై ఆధారపడి జరగాలని ఆశిస్తున్నాం. బెదరింపులు, కవ్వింపులతో ప్రతికూల ఫలితాలే వస్తాయి. అమెరికా, చైనాకలిసి పనిచేస్తాయని ఆశిస్తున్నాం. చర్చలతో సమస్యను పరిష్కరించుకోవడమే సరైన మార్గం' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి హీ యాంగ్‌కియాన్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

అమెరికా అధ్యక్షుడిగా జనవరిలో ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్.. ఆ వెంటనే మెక్సికో, కెనడాతో పాటు చైనాపై సుంకాలు విధించారు. ప్రమాదకర ఫెంటనిల్ సరఫరాను అడ్డుకోవడంతో విఫలమైనందుకు గానూ బీజింగ్‌పై 10 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవలే సుంకాలను 20 శాతానికి పెంచుతున్నట్లు మరో షాకిచ్చారు. దీనికి చైనా సర్కారు కూడా దీటుగా స్పందించింది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, పోర్క్, చికెన్ వంటి వాటిపై 15 శాతం వరకు టారిఫ్‌లు వసూలు చేస్తామని వెల్లడించింది.

రానున్న రోజుల్లో అగ్రరాజ్యం తీసుకునే నిర్ణయాలకు ప్రతిస్పందన కూడా అదే స్థాయిలో ఉంటుందని ఇదివరకే హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ యుఎస్‌తో చర్చలకు పిలుపునిస్తూ చేసిన తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# డాక్టర్ కుటుంబాన్ని వెంటాడిన అప్పుల భారం

## చెన్నైలో కుటుంబం మొత్తం ఆత్మహత్య



**చెన్నై, మార్చి 13:** నగరంలో నివసిస్తున్న ఒక వైద్యుడు ఆయన భార్య ఇద్దరు కుమారులు తమ ఇంట్లో విగతజీవులుగా పడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. చెన్నైలోని అన్నానగర్‌లోని ఇంట్లో ఈ సంఘటనను గుర్తించి ఇరుగుపొరుగు వాసులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. సోనోలాజిస్టు డాక్టర్ బాలమురుగన్, ఆతని భార్య న్యాయవాది సుమితి, వారి కుమారులు నీట్ అభ్యర్థి జస్వంత్‌కుమార్, 11వ తరగతి విద్యార్థి లింగేష్‌కుమార్‌లు ఇంట్లోని గదుల్లో వేలాడుతూ కనిపించారు. ఈ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులుపెరిగిపోవడంతో ఈ కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపిస్తోంది. డా.బాలమురగన్ నగరంలో అనేక అల్ట్రాసౌండ్‌స్కానింగ్ సెంటర్లు నిర్వహించారు. దీనితో ఆయన భారీ స్థాయిలో అప్పుల్లో కూరుకునిపోయారు. డాక్టర్‌డ్రైవర్ ఇంటికిరాగానే తలుపుకొడితే ఎవ్వరూ స్పందించకపోవడంతో అనుమానం వచ్చింది. ఇరుగు పొరుగువారినికూడా సంప్రదించాడు. వారుసైతం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్‌కువెళ్లి సమాచారం ఇచ్చాడు. దీనితో 52 ఏళ్ల బాలమురుగన్, ఆతని 47 ఏళ్ల భార్యవారిద్దరు కుమారులు కూడా చనిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారంతట వారే ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మంత్రి లోకేష్‌పై అనంతపురం కోర్టులో వైఎస్సార్సీ నాయకుల పిటిషన్

## - సోషల్ మీడియాలో తమ నాయకులను కించ పరిచారని ఫిర్యాదు




కోర్టు బయట వైసిపి నాయకులు, న్యాయవాదులు

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌పై గురువారం అనంతపురం కోర్టులో వైసిపి నాయకులు ఫిర్యాదు చేస్తూ పిటీషన్ దాఖలు చేశారు. తమ నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు రోజా, విడతల రజినిలను కించ పరుస్తూ సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టింగులు పెట్టారని ఆరోపిస్తూ వైసిపి అనంతపురం నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి అనంతపురం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు నారపరెడ్డి, పసలూరు రఘునాథరెడ్డి, మోహన్, ప్రభాకర్‌రెడ్డి, వైసిపి లీగల్ సెల్ తరపున న్యాయవాదులు ఉమాపతి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు బయట వైసిపి నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తమ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు రోజా, విడతల రజినిల ఫోటోలను మర్ఫింగ్ చేసి కించ పరిచే విధంగా అశ్లీలంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారని ఆరోపించారు. యేసు క్రీస్తు స్థానంలో తమ నేత వైఎస్ జగన్ ఫోటో పెట్టి మార్ఫింగులు చేసి క్రిస్టియన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా యత్నించారన్నారు. 2024 సంవత్సరం డిసెంబర్ 21వ తేదిన ఐటిడిపి వారు సోషల్‌మీడియాలో పోస్టింగులు పెట్టడం తాను చూశానని తాను ఇంట్లో కూర్చుని ఈ పోస్టింగులు చూశానని ఐ టిడిపి వెనుక టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ హస్తం ఉందని, తాను భావించానని అందుకే తగిన చర్యలు తీసుకోవాలని న్యాస్థానాన్ని ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 21వ తేదిన అనంతపురం టూ టౌన్ సిఐకి ఈ విషయంపై ఫిర్యాదు చేశానని, అయితే కేసు కూడా నమోదు చేయలేదన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లా ఎస్పీకి సైతం ఈ ఫిర్యాదును పంపామన్నారు. అయినా స్పందన లేనందున తప్పనిసరి పరిస్థితుల్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చవ్వా రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి వారిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిన్న చిన్న పోస్టింగులకే వైసిపి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని టిడిపి వారు సోషల్ మీడియాలో పెద్ద పెద్ద పోస్టింగులు పెట్టినా వైఎస్ కుటుంబాన్ని వివిధ రూపాల్లో అప్రదిష్టపాలు చేసినప్పటికీ అందుకు బాధ్యులైన టిడిపి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# దోపిడియత్నం కేసును 24 గంటల్లో ఛేధించిన పోలీసులు

## పట్టుబడిన 7మంది దుండగులు - నిందితుల నుండి తుపాకులు, కత్తులు స్వాధీనం



దోపిడియత్నం కేసును ఛేధించి నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త:** చిత్తూరు నగరం గాంధీరోడ్డులోని ఓ ఇంట్లో బుధవారం తెల్లవారుజాము తుపాకులు, కత్తులతో వెళ్ళి దోపిడి చేయడానికి యత్నించిన కేసును పోలీసులు 24 గంటల్లో ఛేధించి ఏడు మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. నంద్యాల, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన క్రిమినల్ రికార్డులు వున్న ఏడు మంది నిందితులు గాంధీరోడ్డులోని ఓ ఇంట్లో దోపిడికి యత్నించి పట్టుబడ్డారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ మణికంఠ చందోలు గురువారం విలేకరులకు కేసు వివరాలను వెల్లడించారు. నంద్యాలకు చెందిన పసుపులేటి సుబ్రమణ్యం(52) క్రిమినల్ స్వభావం కల్గిన వాడని నంద్యాల పోలీస్ స్టేషన్‌లో ఇతనిపై ఆరు కేసులు వున్నాయని, ఒక దోపిడి కేసులో 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి వచ్చి ప్రస్తుతం చిత్తూరులో ఎస్ఎల్‌వి ఫర్నిచర్ దుకాణంను నిర్వహిస్తున్నాడన్నారు. సుబ్రమణ్యం చిత్తూరు నగరంలో దోపిడి చేయడానికి తనకు తెలిసిన క్రిమినల్స్‌ను నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి రప్పించి గాంధీరోడ్డులోని పుష్ప కిడ్స్ షాపు యాజమాని చంద్రశేఖర్ ఇంటిని టార్గెట్ చేశారన్నారు. చంద్రశేఖర్ ఇంటిలో దోపిడి చేయడానికి ఏడు మంది నిందితులు బుధవారం ఉదయం 5.30 గంటలకు చేరుకున్నారని, ఉదయం 6.10 గంటలకు చంద్రశేఖర్ భార్య శాంతి డోర్ తీసుకుని బయటికి రాగా అప్పటికే బయట సిద్ధంగా వున్న సుబ్రమణ్యం, అతని గ్యాంగ్ సభ్యులు తుపాకీ, కత్తులతో ఆమెను బెదిరించి ఇంట్లోకి తీసుకెళ్ళి డబ్బులు, బంగారం గురించి బెదిరిస్తుండగా అప్పుడే లేచిన ఆమె భర్త చంద్రశేఖర్, ఆమె కుమారుడు అక్కడికి వస్తే సుబ్రమణ్యంపై చంద్రశేఖర్‌తో పాటు అతనితో వచ్చిన నిందుతులు కత్తులతో తల, చేతిపై గాయం చేశారన్నారు. వీరి నుండి తప్పించుకున్న చంద్రశేఖర్ బయటికి వచ్చి కేకలు వేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడే కింద వున్న స్థానికులు అక్కడికి చేరుకుని ఒక భవనం నుండి మరొక భవనంపైకి దూకి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. గోడ దూకిన సుబ్రమణ్యం కిందపడిపోవడంతో అతని కాలికి గాయం అయ్యిందని, మిగిలిన ముగ్గురు నిందితులను పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు.

# టిడ్కో ఇళ్లకు కొత్త లబ్దిదారుల ఎంపికకు మార్గదర్శకాల జారీ

**విజయవాడ మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కో ఇళ్లకు కొత్త లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వం కొన్ని కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. తక్కువ సిబిల్ స్కోరు, చనిపోయిన లేదా ఎక్కువ వయసున్న లబ్దిదారులు తమకు కేటాయించిన టిడ్కో ఇళ్లకు రుణాన్ని చెల్లించేందుకు ముందుకు రాకపోయిన లబ్దిదారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినా అనర్హులుగా గుర్తించినా వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసేందుకు ప్రభుత్వం మార్గ దర్శకాలను విడుదల చేసింది. వయోవృద్ధులు సిబిల్ స్కోరు తక్కువగా ఉన్నవారికి బ్యాంకు నుంచి రుణం మంజూరు చేయించేందుకు ఉన్న అవకాశాలను మునిసిపల్ కమిషనర్లు పరిశీలించాలని సూచించింది. లబ్దిదారే ఒకే విడతలో రుణ మొత్తం చెల్లించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారేమో పరిశీలించాలని పేర్కొంది. లేని పక్షంలో లబ్దిదారు ఇంటిలో అర్హత ఉన్నవారితో జాయింట్ ఓనర్‌షిప్‌తో ఇంటిని తిరిగి కేటా యించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే ప్లాట్ కేటాయించిన లబ్దిదారు చనిపోయిన పక్షంలో కుటుంబ సభ్యుల్లో అర్హులకు కేటాయించాలన్నారు.

# శాసనమండలిలో వైఎస్సార్సీ స్కాములపై చర్చకు టిడిపి ఎమ్మెల్సీల డిమాండ్

**సచివాలయం,మార్చి 13,ప్రభాతవార్త :** శాసనమండలిలో గురువారం ప్రశ్నోత్తరాల కార్య క్రమం అనంతరం గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన స్కాములు చర్చకు అనుమతించాలని టిడిపి ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ముందుగా స్వల్పకాల చర్చలో గత వైకాపా ప్రభుత్వంలో మైనింగ్ రెవెన్యూ విద్యుత్తు మద్యం తదితర శాఖల్లో వేల కోట్ల రూపాయల స్కాముల ద్వారా కొందరునేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఆ విషయాలపై టిడిపి విప్ పి.అనురాధ వివరించారు. దీనిపై వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ్యుల మధ్య వాదనలు నెలకొన్నాయి. అనంతరం వైకాపా ఎమ్మెల్సీ కుంభ రవి మాట్లాడుతూ 2014లో ఓటుకు నోటు కేసులో చంద్రబాబు నాయుడు తెలంగాణా ప్రభుత్వానికి భయపడి ఏపికి వచ్చారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్ళు హైదరాబాద్‌ను రాజధానిగా పరిపాలన చేసుకునే అవకాశం ఉన్నా వ్యక్తిగత స్వార్థంతో వచ్చారని తెలిపారు. దీనిపై టిడిపి మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావించి సభ్యులు పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఆ కేసు లన్నీ న్యాయస్థానంలో తీసేసిన విషయం సభ్యుడు మర్చిపోయినట్లు ఉన్నారని ఇది సభా హక్కుల ఉల్లంఘన కింద వస్తుందని తెలిపారు. దీంతో వైకాపా ఎమ్మెల్సీ పక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి సభ్యులు సభను కొనసాగకుండా అడ్డుకోవాలని ఉద్దేశ్యంతోనే గత ప్రభుత్వంలోస్కాములు జరిగాయంటూ ఆరోపణలు చేస్తున్నారని దీంతో మా సభ్యులు అలా మాట్లాడారని వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ఎప్పటికైనా మంచి రాజధాని ఉండాలని ఎంతోదూర దృష్టితో ఎంతోఅనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నగరాన్ని నిర్మించతలపెడితే దాన్ని నాశనం చేయాలని గత వైకాపా ప్రభుత్వం కక్ష కట్టిందని ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకున్నారని ఇకనైనా ఈ విషయాలపై ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకుండా ఉంటే గౌరవం ఉంటుందని తెలిపారు.

విరామం అనంతరం సభను కొనసాగించే ప్రయత్నం చేయడంతో టిడిపి సభ్యులు గత ప్రభుత్వం స్కాములపై చర్చించే అవకాశం కల్పించాలని ఛైర్మన్‌ను కోరారు. దీంతో వైకాపా సభ్యులు టిడిపి సభ్యుల మధ్య ఘర్షణ నిలపడటంతో ఛైర్మన్‌సభను వాయిదా వేస్తున్నట్లు

# 16న విజయవాడలో వారధి కార్యక్రమం




మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న గంజి జగన్

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త :** మహారాష్ట్రలో నివశిస్తున్న కోటిమంది ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల ఉపయోగార్ధం తాము వారధి కార్య క్రమాన్ని ఈ నెల 16న విజయ వాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహి స్తున్నట్లు సంస్థ అధ్యక్షులు గంజి జగన్ బాబు తెలిపారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లా డుతూ మహారాష్ట్రలోని ముంబై, థానే, నావిముంబై, పూనే, సోలాపూర్, షిర్డి, నాగపూర్ తదితర నగరాల్లో తెలుగు ప్రజలను వ్యాపార, వాణిజ్య, సాంస్కృతిక సంఘటితం చేయడానికి ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర (ఎఫ్‌టిఏఎం) ఆధ్వర్యంలో ఈ వారధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వివాహ పరిచయ వేదిక, మరాఠి బడి, తెలుగు బడి ముంబైలో ప్రస్తుతం నిర్వహిస్తున్నామని, అన్ని తెలుగు పండుగలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తమకు ఇరు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల సహకారమందిస్తున్నారన్నారు. ఈనెల 16న నిర్వహించే కార్యక్రమానికి డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణం రాజు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపిలు కేశినేని శివనాథ్, కె అప్పలనాయుడు, ఎమ్మెల్యే బోండా ఉమా, సినీనటుడు సుమన్ లతో పాటు పలువురు ఉన్నత ప్రభుత్వాధికారులు పాల్గొంటారన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన ఆఫీస్ అసిస్టెంట్

**శ్రీకాకుళం-ప్రభాతవార్త:** జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బి.బాలరాజు ఏసీబీ అధికారులకు చిక్కాడు. అదే శాఖలో పని చేస్తోన్న కుక్ అటెండర్ నుంచి 25 రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2015 నుంచి రావల్సిన ఇంక్రిమెంట్లు కోసం ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. సర్వీస్ రికార్డులు అప్‌డేట్ చేసేందుకు 25 రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో మున్సిపల్ కార్యాలయం సమీపంలో నగదు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి అరెస్ట్ చేశారు. 2016లో కూడా హాస్టల్ విద్యార్థుల స్కాలర్‌షిప్ కుంభకోణంలో గతంలో బాలరాజు ఏసీబీకి చిక్కారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో ఉంది. మరోసారి బాలరాజు ఏసీబీ అధికారులకు చిక్కడం గమనార్హం.

# ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలే!

## - తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్

**తొట్టంబేడు, మార్చి 13 ప్రభాతవార్త** ఎక్కడ..ఏ గ్రామంలో చూసినా భూసమస్యలే అధికంగా తన దృష్టికి వస్తున్నాయని 70 నుంచి 80శాతం ఇవే అత్యధికంగా ఉన్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి గ్రామంలో ఆయన



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పక్కన ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి తదితరుల

రైతులతో సమావేశమైనారు. ఈసందర్భంగా ఆయనకు ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి, డిఐరాఘవయ్య, తహశీల్దార్ మధుసూధనరావు, మాజీ సర్పంచ్ రామానాయుడులు స్వాగతం పలికారు. ముందుగా ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం వాటిని ఎలా పరిష్కరించాలో తెలిపారు. గత ప్రభుత్వంలో చేసిన పొరపాట్ల వల్లే రీసర్వేలో తప్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం అన్నదాతలు బ్యాంకు నుంచి రుణాలు తీసుకుంటామంటే 1బి, అడంగల్‌లో తప్పులు వస్తున్నాయని, తమ భూములకు చెందిన విస్తీర్ణం కొన్నింట్లో ఎక్కువ చూపించడం, కొన్నిటో తక్కువ చూపించడం కనిపిస్తోందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో 411 జాయింట్ ఎల్‌పిలు వచ్చాయని వివరించారు. వీటిలో సాదాబైనామాలు ఉన్నవాటిని మరో రెండు , మూడు నెలల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం వస్తున్న 1బి, అడంగల్‌లో సర్వేనంబర్లు, ఎక్కువ ఎక్కువ, తక్కువ విస్తీర్ణం చూపుతున్నాయని కొందరు రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మాజీ ఎంపిటిసి విజయకుమార్ మాట్లాడుతూ తనకు విస్తీర్ణం ఎక్కువగా చూపుతోందని 3.80 ఎకరాలు ఉండాల్సి ఉండగా 5.20 ఎకరాలు రీసర్వేలో వచ్చిందన్నారు. ఇలా మరికొందరు రైతులు తమ భూములకు సంబందించి సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. బోనుపల్లి రెవెన్యూలో మొత్తం 1506 ఎల్‌పిఎంలు ఉన్నాయని 2023 వరకు విస్తీర్ణం 1554.52 ఎకరాలుగా ఉందన్నారు. 957 ఖాతాలు ఉన్నాయని వివరించారు. వీటిలోపట్టా భూములు 654.26 ఎకరాలు, వెట్‌ల్యాండ్ 286.03 ఎకరాలు, డ్రైల్యాండ్386.23 ఎకరాలు ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో డికెటి పట్టాలు 338.36 ఎకరాలు, ప్రభుత్వ భూములు అలాట్ చేయనివి 558.39ఎకరాలు, ప్రభుత్వ భూముల్లో సైట్లు 2.48ఎకరాలు ఉందన్నారు. గతంలో భూముల కొనుగోలు చేసిన వారు తెల్లకాగితాలపై సంతకాలు పెట్టుకుని ఉండేవారని వీటిని సాదాబైనామా భూములంటారని వీటిని రెగ్యులరైజ్ చేయడం కోసం ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని మరో రెండు, మూడు నెలల్లో ఈచట్టం వస్తుందని ఎవ్వరు ఆందోళన చెందనసరం లేదన్నారు.రీ సర్వేలో తప్పులను సరిచేస్తామని అందరు కాస్తా ఓపిగ్గా ఉండాలని కలెక్టర్ వివరించారు. గొలుసుతో సర్వే చేసేకంటే నేడు రోవర్‌తో సర్వేపనులు సత్వరం పూర్తవుతాయని రైతులకు ఎంత భూమి ఉందో కరెక్టుగా చూపుతుందన్నారు. రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వమే రూ.2,300వరకు కొనుగోలు చేస్తోందని అయితే ఇందుకు సంబందించి వ్యవసాయశాఖ నుంచి విలేజ్ అగ్రికల్చర్ అధికారి ఎందుకు రైతులకు ఇవన్నీ చెప్పడం లేదని ఎన్ని సార్లు ఇప్పటి వరకు సమావేశాలు పెట్టారో ప్రశ్నించగా మౌనం వహించారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ ఏమయ్యా..రైతులు నష్టపోతుంటే మీరేం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు రైతులకు చెప్పాలని తెలియదా అని విఎఎ లక్ష్మణ్‌కు వార్నింగ్ ఇచ్చారు.

# ఇంద్రకీలాద్రిలో నేడు గిరి ప్రదక్షిణ



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 13, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంనుండి శ్రీ గంగాభవానీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల గిరి ప్రదక్షణ ఈనెల 14 శుక్రవారం జరుగుతుందని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55గంటలకు పాత గాలిగోపురం, ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత అమ్మవారి ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై, విద్యాధరపురం, నాలుగుస్థంబాల సెంటర్, పాలఫ్యాక్టరీ, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఇఓ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గురువారం విజయవాడకు చెందిన మోటూరు శివ మోహన్ రావు, కమలరాణి లు రు1,00,116లను విరాళంగా అందించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే జిడిసిఇ నోటిఫికేషన్ రద్దు

**గుంతకల్లు రైల్వే,మార్చి 13,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో పనిచేస్తున్న గ్రూప్-డి సిబ్బందికి, గ్రూప్-సి క్యాడర్‌లో పదోన్నతులు కల్పించేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తూర్పు మధ్య రైల్వే జోన్‌లో ఇటీవల సిఎల్‌ఐల వ్రాత పరీక్షతో పాటు రైల్వేలో ఇటీవల జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో అవినీతి,అక్రమాలు వెలుగులోకి రావడంతో రైల్వే బోర్డు తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు పదోన్నతులకు సంబంధించి జిడిసిఇ/ఎల్‌డిసిఇ ప్రక్రియను చేపట్టరాదని భారతీయ రైల్వేలోని అన్ని జోన్‌ల ఉత్తత్తి కార్మాగారాలకు చెందిన జనరల్ మేనేజర్‌లను ఆదేశించింది. దీంతో ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే గత ఏడాది సెప్టెంబరు 10న జారీ చేసిన జిడిసిఇకి సంబంధించి జారీ చేసిన నోటిఫికేషన్ నెంబర్ ఆర్‌ఆర్‌సి/ఎస్‌సిఆర్/జిడిసిఇ/01/2024నోటిఫికేషన్‌ను సైతం జోనల్ ఉన్నతాధికారులు రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# డిసిపల్లిలో అగ్నిప్రమాదం -12గుడిసెలు దగ్ధం

**మర్రిపాడు,(నెల్లూరు) మార్చి 13,ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లిలో పొగాకు కూలీలకు చెందిన 12 గుడిసెలు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. గుడిసెలో మంటలు చెలరేగడంతో గుడిసెల్లో ఉన్న మూడు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. గ్యాస్ సిలిండర్లు భారీ శబ్ధంతో పేలడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంలో ఓ ఆటోకూడా దగ్ధమైంది. ప్రమాద సమయంలో కూలీలు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రనమాదంలో కూలీలకు చెందిన వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. దీంతో వారు కట్టుబట్టలతో మిగిలారు. ఈసంఘటనలో దాదాపు 4లక్షల రూపాయల మేర ఆస్థి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాపట్ల జిల్లా నుండి వారు డిసిపల్లికి వచ్చినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఘటనా



అగ్నికి ఆహుతవుతున్న పూరిగుడిసెలు.

స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన కట్టుబట్టలతో మిగిలిన కూలీల కుటుంబాలకు తన సొంత నిధులను బట్టలకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కూలీలకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఆత్మకూరు సిఐ గంగాధర్ బాధితులను పరామర్శించి తన సొంత నిధులు 5వేల రూపాయలను వారికి అందజేశారు.

# కట్నం వేధింపుల కేసులో నిందితుడికి జైలు శిక్ష

**చేజర్ల, (నెల్లూరు) మార్చి 13 ప్రభాతవార్త :** కట్నం వేధింపుల కేసులో ముద్దాయికి జైలు శిక్ష విధిస్తూ ఆత్మకూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మ్యాజిస్ట్రేట్ గురువారం తీర్పును వెలువరించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేజర్ల గ్రామానికి చెందిన మహిళ కు రాపూరు మండలం వీరాయపాలెం గ్రామానికి చెందిన కొమ్మాల యుగంధర్ కుమార్ తో 2016 సంవత్సరంలో వివాహం అయింది. అయితే వివాహం అయినప్పటి నుంచి భార్య మీద అనుమానం పడుతూ అదనపు కట్నం కోసం వేధింపులు గురి చేసేవాడు. దీంతో అప్పట్లో ఆమె చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేయడం చేశారు.

జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్, ఆత్మకూరు డిఎస్పి, సంగం సీఐ ,చేజర్ల ఎస్సై బాధితులకు న్యాయం జరిగే విధంగా సాక్షాధారాలను సేకరించి నేర నిరూపణకు కృషి చేశారు. నిందితుడి పై ఆరోపణలు రుజువు కావడంతో 18 నెలల జైలు శిక్ష ,ఐదువేల రూపాయల జరిమానా విధించారు.



# సంగంలో నకిలీఎస్ఐ అరెస్టు

**సంగం (నెల్లూరు)మార్చి 13 ప్రభాతవార్త** సంగం మండలం సిద్దీపురంకి చెందిన హారీష్ అనే ముద్దాయి 2023లో వచ్చిన ఎస్ఐ ఫలితాల్లో సెలక్ట్ అయినట్లు ప్రజల్ని నమ్మించి ఎస్ఐ వేషదారణలో మోసం చేస్తుండా పట్టుకున్నట్లు ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ తెలిపారు. సైజుకు తగ్గట్టు యూనిఫాం కొట్టించుకొని బెల్ట్,సింహాలు,బూట్లు, నేం ప్లేట్లు,టోపి, నక్షత్రాలు తయారు చేయించుకొని ఎస్ఐగా చలమాణి అవుతున్న నకిలీ ఎస్ఐని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. డిజిటల్ అరెస్టుల గురించి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయనకోరారు. ఈకార్యక్రమంలో ప్రతిభ కనబరచిన సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, సిబ్బందిని అభినందించారు.

# కాశీనాయన ఆశ్రమం షెడ్లు పునర్నిర్మాణానికి మంత్రి లోకేష్ చేయూత

**సచివాలయం, మార్చి 13,ప్రభాతవార్త :** సున్నితమైన సమస్య విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పందన తీరుపై భక్తులు సానుకూలంగా స్పందించారు. కాశీనాయన ఆశ్రమం షెడ్లు కూల్చేసిన అటవీ అధికారులు. ప్రభుత్వం తరపున ఆశ్రమ నిర్వాహకులకు క్షమాపణలు చెప్పటంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొనిఆడుతున్నారు. షెడ్లుతన సొంత నిధులతో పుననిర్మిస్తానని మాటిచ్చిన నారాలోకేష్, ఇచ్చిన 24గంటల్లో షెడ్ల పునర్నిర్మాణం ప్రారంభం.. విలువలు అంటే ఆచరించకుండా పోస్టర్లు వేసుకొని ప్రచారం చేసుకునేవి కావు. విశ్వసనీయత అంటే ఇచ్చిన మాట తప్పడమూ కాదు. కాశీనాయన ఆశ్రమం షెడ్లు కూల్చివేసి, అటవీశాఖ అధికారులు తప్పుచేసినా...బాధ్యతగల మంత్రిగా తప్పును సరిదిద్దే చర్యలను నారా లోకేష్ తీసుకున్నారు. ఇవీ విలువలు అంటే ఆశ్రమ నిర్వాహకులు జీరయ్యస్వామితో ఫోన్‌లో మాట్లాడారు. జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తంచేశారు. ఇకపై ఏ అవసరం వచ్చినా, ఏ సమస్య ఉన్నా తననే నేరుగా సంప్రదించాలని స్వామికి భరోసా ఇచ్చారు. కూల్చిన షెడ్లను తన సొంత నిధులతో పునర్నిర్మిస్తామని



మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం కూల్చిన షెడ్లను నిర్మిస్తున్న దృశ్యం

జీరయ్యస్వామితో చెప్పారు మంత్రి నారా లోకేష్. ఈ మాట చెప్పిన 24గంటల్లో మంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన బృందం కూల్చివేసిన షెడ్ల శిధిలాలను తొలగించింది. పునర్ నిర్మాణ పనులు ఆరంభించింది.. సున్నితమైన సమస్యపై విద్య,ఐటి శాఖమంత్రి నారా లోకేష్ స్పందనపై ప్రశంసల వర్షం,కాశీనాయన ఆశ్రమం షెడ్లు కూల్చేసిన అటవీ అధికారులు,ప్రభుత్వం తరపున ఆశ్రమ నిర్వాహకులకు క్షమాపణలు చెప్పిన మంత్రి. షెడ్లు తన సొంత నిధులతో పునర్‌నిర్మిస్తానని మాటిచ్చిన నారాలోకేష్ . హామీ ఇచ్చిన 24గంటల్లో షెడ్ల పునర్మిణం ప్రారంభం. విలువలు అంటే ఆచరించికుండా పోస్టర్లు వేసుకొని ప్రచారం చేసుకునేవి కావు. విశ్వసనీయత అంటే ఇచ్చిన మాట తప్పడమూ కాదు.

# రైల్వే సిసిటిసిల నోటిఫికేషన్లను రద్దుచేసిన సంచాలన్ భవన్

**గుంతకల్లు రైల్వే,మార్చి 13,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో దక్షిణ మధ్య రైల్వేలో ఎల్‌డిసిఇ/జిడిసిఇల నోటిఫికేషన్‌ల రద్దు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. తాజాగా సికింద్రాబాద్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న 43సిసిటిసి పోస్టుల భర్తీకై గ్రూప్-డి క్యాడర్ సిబ్బందికి,గ్రూప్-సిలో ఎల్‌డిసిఇ 162/3 శాతం కోటాలో సిసిటిసిలుగా భర్తీ చేసేందుకు పదోన్నతులు కల్పించే నిమిత్తం గత ఏడాది జూలై 31న సంచాలన్ భవన్ నోటిఫికేషన్ జారీ చేసి డిసెంబరు 1న వ్రాత పరీక్షను సైతం నిర్వహించింది. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 11న ఖాళీగా ఉన్న మరో 3చీఫ్ కమర్షియల్ టిక్కెట్ సూపర్‌వైజర్(సిసిటిసి) 10శాతం కోటాకు సంబంధించి ఎల్‌డిసిఇ నోటిఫికేషన్‌ను కూడా సంచాలన్ భవన్ అధికారులు రెండు వేర్వేరు నోటిఫికేషన్‌లను జారీ చేశారు. ఇటీవల తూర్పు మధ్య రైల్వే జోన్‌లో సిఎల్‌ఐల వ్రాత పరీక్షతో పాటు రైల్వేలో ఇటీవల చోటుచేసుకున్న అవినీతి,అక్రమాలు నేపథ్యంలో రైల్వే బోర్డు తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు పదోన్నతులకు సంబంధించి జిడిసిఇ/ఎల్‌డిసిఇ ప్రక్రియను చేపట్టవద్దని భారతీయ రైల్వేలోని అన్ని జోన్‌లు,ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన జనరల్ మేనేజర్‌లను ఈ నెల 5న ఆదేశించింది. దీంతో ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ గత ఏడాది జూలై 31న ఈ ఏడాది ఫిబ్రవరి 11న జారీ చేసిన ఎల్‌డిసిఇకి సంబంధించిన రెండు నోటిఫికేషన్లను కూడా తాజాగా రద్దు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం (నెంబర్: ఎస్‌సిఆర్/పి-ఎన్ సి/సిసిటిసి/ఎల్‌డిసిఇ 16 2/3 శాతం/సిసిటిఎస్ 10శాతం/2024 13-03-2025)ఉత్తర్వులు జారీ చేశారు.

## బిఆర్ఎస్‌కు అహంకారం తగ్గలేదు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** బిఆర్ఎస్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లేదని అన్నారు. అసెంబ్లీలో లాబీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేస్తూ బిఆర్ఎస్‌కు దళిత స్పీకర్‌పై గౌరవం లేదని, దళిత స్పీకర్ కాబట్టే నువ్వు అంటూ సంబోధిస్తున్నారన్నారు. దళిత స్పీకర్ కాబట్టే ఏకవచంతో పిలుస్తున్నారన్న ఆమె.. గతంలో గవర్నర్‌గా నంసింహన్ ఉన్నప్పుడు ఆయన కాళ్లు మొక్కేవాళ్లని గుర్తు చేశారు. ఆ పార్టీ నాయకులకు మహిళా గవర్నర్ అన్నా, ఆదివాసీ రాష్ట్రపతి అంటే గౌరవం లేదని మంత్రి సీతక్క అన్నారు.

## సమాధానాలు చెబుతుంటే బిఆర్ఎస్ రన్నింగ్ కామెంట్రీ సరికాదు

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** శాసన మండలిలో బిఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తనపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార పార్టీ నుంచి తాము సమాధానం చెప్తుంటే రన్నింగ్ కామెంట్రీ చేయడంపై మంత్రి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సంప్రదాయాలు, పద్ధతులు నియమాలను పాటించాలని బిఆర్ఎస్ శాసన మండలి సభ్యులకు సురేఖ హితవు పలికారు. రేషన్ కార్డుల మీద బిఆర్ఎస్ పార్టీకి ప్రశ్నించే అర్హత ఉందా అని ఆమె ప్రశ్నించారు. అసలు వాళ్లు పదేళ్లు అధికారంలో ఉన్నపుడు రేషన్‌కార్డులు ఎందుకు ఇవ్వలేదో జవాబు చెప్పాలని మంత్రి సురేఖ నిలదీశారు.

## పంచాయతీల్లో బ్రాంచి పోస్టాఫీసులకు వసతి కల్పించండి

### సచివాలయంలో సిఎస్‌ను కలిసిన పోస్టుమాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని 32 జిల్లాలలో బ్రాంచిపోస్టాఫీసులకు గ్రామపంచాయతీ భవనాల్లో వసతి కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని తెలంగాణ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి చీఫ్‌సెక్రటరీ ఎ.శాంతికుమారిని అభ్యర్థించారు. గురువారం బిఆర్‌అంబెద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన చీఫ్‌సెక్రటరీ శాంతి కుమారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వ్యాప్తంగా 32 జిల్లాలో 24.56 లక్షల గ్రామీణులకు సామాజిక భద్రత పెన్షన్లు అందించామని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి సేకరించిన పత్తికి మద్దతుధరను రూ 926.36కోట్ల మేరకు రైతులకు చెల్లించామని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం కింద 516.12కోట్లరూపాయలు వేతనాలుగా చెల్లించామని తెలిపారు. పిఎం కిసాన్ యోజనకింద 18.97కోట్లు చెల్లించామని శాంతికుమారికి వివరించారు. కేంద్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వరంగ సంస్థలు కేవలం సమాచారా అనుసంధాన కర్తలుగాకాకుండాఆర్థికపరమైన లావాదేవిలు పోస్టాఫీసులతో జరుపుతుండటంతో ప్రజలకు పోస్టాఫీసు సేవలు నానాటి పెరుగుతున్నాయని అందువల్ల బ్రాంచి పోస్టాఫీసులను సురక్షితమైన ప్రాంతాల్లో , ప్రజల మధ్య ఉండటానికి వీలుగా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్‌లకు ఈ విషయమై చొరవతీసుకోవడానికి వీలుగా ఉత్తర్వులు జారీచేయాలని కోరారు.

## గవర్నర్ ప్రసంగంపై ఆరంభమైన చర్చ

### మొదటిరోజు మాట్లాడిన ఆరుగురు సభ్యులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమైన సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం శాసనమండలిలో చర్చ ప్రారంభమైంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన చర్చ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొదటి రోజు చర్చలో ఆరుగురు సభ్యులు పాల్గొన్నారు. తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి ప్రవేశ పెట్టగా.. మరో సభ్యుడు మహేష్‌కుమార్‌గౌడ్ బలపరిచారు. జీవన్‌రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసాను పంటకు రూ. 5వేల నుంచి రూ. 6వేలకి పెంచి అందజేస్తున్నామని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు తప్పితే మిగిలిన సమయంలో కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదనగా బిఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమయంలో మంత్రి కొండా సరేఖ కలుగజేసుకోవడంతో.. ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యులు అడ్డుపడ్డారు.. దీంతో ఇటువ మంత్రి.. అటు బిఆర్ఎస్ సభ్యుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ రాష్ట్రంలో కుల గణన స్వాతంత్ర్యం కంటే ముందు జరిగిందని.. ఆ తరువాత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. దేశంలో కులగణన చేసిన రాష్ట్రంగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. బిఆర్ఎస్ సభ్యుడు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ సభ్యుడు తాతా మధు, కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన తీన్మార్ మల్లన్న సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాలపై ఎమ్మెల్సీ తాత మధుకి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటరిచ్చారు. 10 సంవత్సరాలు పరిపాలించారు.. నోటిఫికేషన్ లు వేసి పేపర్ లీక్‌లు చేసి మళ్ళీ కోర్టు కేసులకు పోతే లాభం ఏముందని ప్రశ్నించారు. మీకు ఉద్యోగాలు నింపాలి అని తెలంగాణ ఉద్యమంలో అదే ప్రధాన డిమాండ్ అంటే ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మీ పార్టీ నేతలకు ఉద్యోగాలు పోతే ఆరు నెలల్లో రాజకీయ ఉద్యోగాలు పొందారు.. అదే ఉద్యోగ నియామకాలపై ఎందుకు శ్రద్ధ పెట్టలేదని ప్రశ్నించారు. 10 ఏళ్లలో ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ అయినా పడిందా అన్నారు. 10 సంవత్సరాల్లో ఒకే ఒక్క డీఎస్సీ మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. 10 సంవత్సరాల్లో విద్యా వ్యవస్థ మొత్తం నిర్వీర్యం చేశారని.. 2 లక్షల 32 వేల ఖాళీలు ఉన్నాయని చెప్పి 10 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు నియమించారని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ప్రాసెస్ నుంచి..కోర్టుల్లో ఎన్ని లిటిగేషన్‌లో ఉన్నవి.. అన్నిటినీ మేము సాల్వ్ చేశామన్నారు. కుటుంబాలతో సమేతంగా పిలిచి నియామక పత్రలు ఇచ్చామన్నారు.

**ప్రజాపాలన ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాం..**

నోటిఫికేషన్‌లు ఇస్తే ఉద్యోగాలు ఇచ్చినట్టేనా అని ప్రశ్నించిన మంత్రి పొన్నం.. పూర్తిగా నియామకాలు చేపట్టినప్పుడే .. ఉద్యోగాలు ఇచ్చినట్టన్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే మేము ఏమైనా కోర్టుకు పోయామా? ఇష్యూస్ క్రియేట్ చేస్తే మేము సాల్వ్ చేసి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కుల గణన, బిసి రిజర్వేషన్లపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి మంత్రి పొన్నం ప్రభాకార్ సమాధానమిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్‌ని ..10 మంది ఎన్యుమరేటర్లకు ఒక పరిశిలకుడిని పెట్టీ వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచ్చిందని.. అందుకు సంబంధించి ప్రభుత్వం దగ్గర డేటా ఉంది.. ప్రభుత్వం డేటా దాచడం లేదన్నారు. సమాచారాన్ని ప్రభుత్వం అధికారికంగా శాసన సభలో లెక్కల ద్వారా చూపెడుతుందన్నారు. ఈ నెల 18న చట్టం చేస్తున్నామని తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం 18వ తేదీకి వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 13, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రతిమంగళవారం, శుక్రవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈ నెల 14వ తేదీ(శుక్రవారం)న నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని హోలీ పండుగ సందర్భంగా మార్చి 18కి వాయిదా వేసినట్లు స్టేట్ మోడల్ అధికారి దివ్య తెలియజేసారు. దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి ఈ నెల 14న శుక్రవారం కాకుండా ఈ నెల 18న మంగళవారం రోజున ప్రజావాణి కార్య క్రమానికి హాజరు కావాలని స్టేట్ మోడల్ అధికారి తెలియజేసారు.

# విద్యారంగంపై ప్రత్యేకంగా చర్చిద్దాం

### శాసన మండలిలో ప్రతిపాదించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** గురు వారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. శాసనమండలిలో బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ప్రతిపాదన చేశారు. అందరూ సభ్యులు అంగీకరిస్తే ప్రత్యేకంగా విద్యారంగంపై చర్చించి.. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని తీసుకు రావడానికి బాటలు వేద్దామని ప్రతిపాదించారు. అందుకు సభలోని అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెలపగా.. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ కూడా సమర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో మార్పులు తేవడానికి గతంలో విజ్ఞప్తి చేశామని..ఫీల్డ్ లో చూస్తే బాధ కలుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్కూల్స్‌కి 10 ఎకరాల స్థలం ఉంది, తరగతి గదులు ఉండి, మంచి జీతాలు ఇచ్చి, ఇన్ఫ్రాస్ట్రక్టర్ ఉండి, ఉపాధ్యాయులు చదువు చెప్పగలిగే సామర్థం ఉండి విద్యార్థులు లేక వాటి వాతావరణం మార్చడానికి పెద్దల సభ నుండి ఒక మార్పు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులు లేక సమస్య వస్తుందని.. మా దగ్గర చిగురు మామిడి మండలం నవాబ్ పేట అనే గ్రామంలో 50 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. ఇందుకు టీచర్లను తప్పు పట్టడం లేదని.. ఆ గ్రామానికి 10 స్కూల్ బస్సులు వస్తున్నాయన్నారు.

మొన్న బస్వాపూర్ గ్రామంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభానికి వెళ్లాం అక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అంటేనే నామోషిగా ఫీల్ అవుతున్నారన్నారు. గతంలో కరీంనగర్‌లో 4 హై స్కూల్స్ ఉండేవని.. ఇప్పుడు స్కూల్స్ పెరిగాయన్నరు. . ఉపాధ్యాయులు పెరిగారు.. కానీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదన్నారు. బుధవారం రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రైవేట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత ఆరా తీయండి అని చెప్పారని మంత్రి పొన్నం గుర్తు చేశారు. ఉపాధ్యాయ నియామకాలు పెరిగినా.. జీతాలు పెరిగిన విద్యార్థుల సంఖ్య పెరగడం లేదన్నారు. విద్యా వ్యవస్థ పట్ల మంచి సిస్టం రావాలని.. ఎడ్యుకేషన్ సిస్టంతోపాటు.. అక్షరాస్యత ఇతర రాష్ట్రాల్లో ని కేరళలో బాగుందని.. దీంతో అక్కడి మనుషుల్లో మార్పు వచ్చిందన్నారు. ఎడ్యుకేషన్ సిస్టం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుందన్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు బాగా అందాలని.. ఇందుకోసం విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మండలనికి ఒక స్కూల్,. బస్ సిస్టం ప్లాన్ చేస్తున్నారని చెప్పారు. తాను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి విద్యా వ్యవస్థ మారాలని కోరుకున్నానని.. రాబోయే కాలంలో విద్య వ్యవస్థకు సంబంధించి అందరి ఆమోదయోగ్యమైన ఎడ్యుకేషన్ సిస్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక నిర్ణయం తీసుకోవాలని.. ఎడ్యుకేషన్ సిస్టం మీద ఒక నిర్ణయం తీసుకోవాలని.. చిన్న పిల్లల చదువుకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు.

## శాసనమండలిలో పలువురి ప్రత్యేక ప్రస్తావనలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం కాగా.. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలి సభల్లోనూ చర్చ ప్రారంభమైంది. గురువారం శాసనమండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే ప్రత్యేక ప్రస్తావనలు(స్పెషల్ మెన్‌షన్స్)కి అవ కాశం కల్పిస్తున్నట్టు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేస్తూ.. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది వేతనాలు పెంచాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఇంకా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానం కొనసాగడం బాధకరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ సభ్యురాలు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్రంలోని అంగన్ వాడీలకు వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెల 13 వ తారీఖు వచ్చినా ఇప్పటికీ వారికి వేతనాలను చెల్లించలేదని.. వెంటనే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పెషల్ మెన్‌షన్ చేస్తూ.. రాష్ట్రంలో ఓవర్ సీస్ విద్యా స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకున్న వారం దరికీ వెంటనే నిధులు మంజూరు చేసేలా చూడాలన్నారు. అలాగే రాష్ట్రం లోని ఆటో డ్రైవర్లకు రూ. 12000 చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. డిప్యూటీ ఛైర్మనన బండ ప్రకాష్ ప్రత్యేక ప్రస్తావన సంద ర్భంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ మ్యూజియంలను ఏర్పాటు చేయా లని.. హెరిటేజ్ భవనాలను రక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ మృతికి మండలి సంతాపం**

అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి సభ్యులుగా పనిచేసిన ఆర్ సత్యనారాయణ మృతికి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించాలని సభ్యులకు సూచించారు. మౌనంపాటించి మాజీ ఎమ్మెల్సీకి సభ నివాళులర్పించింది.

## నాణ్యమైన వస్తువులు వినియోగదారుల హక్కు

### రాష్ట్ర ప్రివెంటివ్ డిటెన్షన్ సలహా బోర్డు ఛైర్మన్ జైస్వాల్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** బ్యూరో ఆఫ్ ఇండియన్ బిజినెస్ స్టాండర్డ్స్(బిఐఎస్) ఆద్వర్యంలో గురువారం లాలాపేటలోని జిహెచ్ఎంసి స్టేడియంలో కన్స్యూమర్ కార్నివాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రివెంటివ్ డిటెన్షన్ సలహా బోర్డు ఛైర్మన్ ఎం ఎస్‌కే జైస్వాల్, రాష్ట్ర ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులను పొందడం వినియోగదారులు హక్కని, వాటికి భంగం కలిగితే న్యాయ స్థానాలను ఆశ్రయించి వాటిని పొంద వచ్చన్నారు. వినియోగ దారులు తాము కొనుగోలు చేసే వస్తువులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుకోవాలని తద్వారా నాణ్యమైన వస్తువులను పొందచ్చన్నారు. వినియోదారులు వారి హక్కులను తెలిపి వారిని చైతన్య పరిచే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వహకులను వారు ప్రత్యేకంగా అభినందిం చారు. వినియో గదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సుమారు 300 మంది రెసిడెంట్ సంక్షేమ సంఘం (ఆర్‌డబ్ల్యూఏ) సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోవినియోగదారులకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్మార్ట్ సెల్ఫీ స్టాండ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## హైదరాబాద్‌కు చెందిన 20 లక్షల కోట్ల సంపద

# వెయ్యి మంది చేతిలో బందీ!

### గత ప్రభుత్వ అవినీతి మూలాలు గవర్నర్ ప్రసంగం స్పృశిస్తే బాగుండేది

### పదేళ్లలో గవర్నర్‌ను అవమానించేలా వ్యవహరించారు : వేముల వీరేశం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన 20 లక్షల కోట్ల సంపద వెయ్యి మంది చేతిలో బందీ అయిందని, గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఆర్థిక విధ్వంసం, ఆర్థిక అసమానతలు పెరిగాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శాసనసభలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదించగా ఎమ్మెల్యే వేముల వీరేశం బలపరుస్తూ మాట్లాడారు. గవర్నర్ చావుడప్పు కొడుతాడను కుంటే డిజె వాయించారని కెటిఆర్ అహంకారపూరితంగా మాట్లాడారని విమర్శించారు. 15 నెలలో అరవైవేల మంది యువతకు ఉపాధి కల్పించిన ఈ ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు వేసేది వాళ్ల మనషులతోనే, అలాగే కేసులు వేయించో పేపర్ లీక్ చేయించో నియామకాలు జాప్యం చేసేలా కుట్రలు చేసేదని వారే అన్నారు. గత ప్రభుత్వ అవినీతి మూలాలు గవర్నర్ ప్రసంగం స్పృశించి ఉండాల్సిందని, తెలంగాణను దోచుకొని మహారాష్ట్ర, పంజాబ్, తదితర రాష్ట్రాల్లో పంపిణీచేసి ఆర్థిక విధ్వంసానికి గత పాలకులు పాల్పడ్డారని వేముల వీరేశం అన్నారు.

పదేళ్లలో గవర్నర్‌ను అవమానించేలా గత పాలకులు వ్యవహరించారని అన్నారు. గతంలో గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్ సమావేశాలు నిర్వహించారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గవర్నర్ ప్రసంగం వినలేని ప్రతిపక్షం రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు అనుకుంటున్నారు.

గవర్నర్ ప్రసంగం విన్న తర్వాత సూచనలు, సలహాలు ఇవ్వాలి కానీ అధికారం, పదవి కోల్పోయి భావదారిద్ర్యంతో ప్రతిపక్షం ఉందని ఆయన విమర్శిం చారు. రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసి కాంగ్రెస్ ప్రజలకు సంక్షేమం అందిస్తోందని అన్నారు. గతంలో ఓటు బ్యాంకు కోసం సంబంధించిన పథకాలే తీసుకువచ్చారు. తెలంగాణ దిశ, దశ మార్చేలా ఒక్క పథకాన్ని తీసుకు రాలేదని ఆయన అన్నారు. దక్షిణ తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులను ఎండిబెట్టి వివక్ష చూపించారు. గతంలో దక్షిణ తెలంగాణలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు అని ఆయన ఆరోపించారు.

గ్రూప్ 1 ఫలితాలు త్వరగా ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలిపింది కాంగ్రెస్ పార్టీయేనే అని దానిని విజయతీరాలకు చేరించి కూడా కాంగ్రెస్‌అని ఆయన అన్నారు. ఆర్థిక విధ్వంసం జరిగినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని గాడిన పెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం చూస్తే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వారు నిద్రపోవడం లేదని అన్నారు.

# హామీలపై ప్రశ్నిస్తే రాద్ధాంతం చేస్తున్నారు



### బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** హామీలు అమలు చేయడం లేదని ప్రస్తావిస్తే.. రాద్ధాంతం చేస్తూ సభను నిలిపివేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కావడం లేదని.. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 ఇస్తామని ఇవ్వడం లేదని.. హామీలు అమలు చేయడం లేదంటూ జగదీశ్‌రెడ్డి సభలో ప్రస్తావించారన్నారు. తాము మాట్లాడిన దాంట్లో తప్పు లేకపోయినా స్పీకర్ ఎదుట హుందాగా విచారం వ్యక్తం చేసి సభను నడిపేలా చూడాలని సూచించారన్నారు. తప్పు చేయకున్నా స్పీకర్‌కి క్షమాపణలు చెప్పి సభను నడిచేలా చూడాలని కేసీఆర్ చెప్పారన్నారు. ఏమీ లేకున్నా ఏదో జరిగినట్లు నాలుగు గంటల సభ వాయిదా వేశారని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై రికార్డులను అఖిలపక్షాన్ని పిలిచి పరిశీలించాలన్నారు.

**కెసిఆర్‌కు క్షమాపణ చెప్పాల్సిందే: గంగుల**

2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్నా.. వైఎస్ఆర్, చంద్రబాబు, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సి అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

**నీళ్లు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను ప్రభుత్వం ఎండబెడు తుందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. సిగ్గు శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. రైతులకు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.

**సిఎం మాట్లాడే భాషా అది?:**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

గత 15 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష అభ్యంతరకరంగా ఉంది. ఆయన కేసిఆర్‌ను. కేసీఆర్ కుటుంబాన్ని ఎలా తిట్టాలని చూస్తున్నారు. పండబెట్టి తొక్కుత. లాగుల తొండలు విడుస్త... అంటూ గతంలో మాట్లాడిండు. ఇప్పుడేమో కేసీఆర్‌ను మార్చురీకి పంపిస్త అంటున్నడు.ఇది సిఎంమాట్లాడే భాషనేనా? కచ్చితంగా క్షమాపణ చెప్పాలి సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

**సిఎం కుర్చీని అవమనించేలా**

**హారీశ్‌రావు మాటలు: విప్ బీర్ల ఐలయ్య**

హారీష్ రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండి పడ్డారు.. 'నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారు . వీళ్ల తీరును తెలంగాణ ప్రజానీకం గమనిస్తుంది. బీఆర్ఎస్ వాళ్లు ప్రజాప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నార' బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు..



**హారీశ్‌రావు హద్దు మీరొద్దు :**

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

హారీశ్‌రావు తమ నాయకుడిపై హద్దు మీరి మాట్లాడుతున్నారని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ప్రజల పక్షాన నిలబడుతున్న నాయకత్వాన్ని విమర్శిస్తే ఊరుకోం' అని అది శ్రీనివాస్ పేర్కొన్నారు



**నిండు సభలో దళితులకు అవమానం :**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే వినోద్**

అంబేద్కర్ అంటరాని తనం ఉండొద్దు అనుకునేవారు. 20వ శతాబ్దంలో కూడా అంటరానితనం ఉంది అనడానికి బిఆర్ఎఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి మాటలే నిదర్శనమని, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి దళితులను అవమానించారని వినోద్‌కుమార్ మండిపడ్డారు. జగదీశ్వర్‌రెడ్డి స్పీకర్‌ని ఏకవచనంతో సంభోదిస్తూ మాట్లాడుతున్నారు. ఆయన భాష దొరల పోకడ కనిపిస్తోందని మట్ట రాగమయి పేర్కొన్నారు.

**తిట్టుకుంటూ టైంవేస్ట్ చేస్తున్నారు**

**బిజెపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ పాయల్ శంకర్**

కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై అసెంబ్లీలో సమయం వృథా చేస్తున్నాయని బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయలశంకర్ అన్నారు. పదేండ్ల వ్యవహారాలు చర్చకు రాకుండా బీఆర్ఎస్ భయపడుతుంటే.. 15 నెలల వైఫల్యాలు చర్చించకుండా కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందన్నారు. వీరి తీరు చూస్తే సభ నడవకూడదు అనే ధోరణిలో ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. ఒకరికొకరు తిట్టుకుంటూ వారికి వారే సహకారం చేసుకుంటూ సభ టైం వృథా చేస్తున్నారన్నారని పాయల్ శంకర్ అన్నారు.

# ఆ నలుగురు చేసిన అప్పల వల్లే ఆర్థికంగా కుదేలు

### పదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పడిప్పడే తేరుకొంటున్న రాష్ట్రం

### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఆ నలుగురు తీసుకొచ్చిన అప్పలతో అక్రమాలు చేసి తెలంగాణను ఆర్థికంగా కుదేలు చేశారని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల అప్పుల భారం గత ప్రభుత్వం పెట్టిందని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంలో ప్రతికూల ఆర్థిక వాతావరణం ఉన్నా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానిదని ఆయన అన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే వేగంగా జరిగాయంటే ఇప్పుడు మళ్లీ రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని ప్రాజెక్టులు వేగంగా ముందుకెళ్తున్నాయని అన్నారు.సన్న వడ్లు పండించిన వారికి రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మెదటిరోజు నుంచే కూలిపోవాలని బిఆర్ఎస్ కుట్ర చేస్తోంది. కానీ మేం అధికారం కోసం కాకుండా మహిళలు ఆర్థికంగా స్థిరంగా ఉండేందుకు వివిధ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళలు 149.63 కోట్ల సార్లు బస్సుల్లో ఈ 15నెలల కాలంలో ప్రయాణించి రూ. 5,006 కోట్లు ఆదా చేసు కున్నారని గవర్నర్ ప్రసంగంలో పేర్కొనడం సంతోష దాయకమని అన్నారు. రైతుల సమస్యలకు రైతుబంధు ఒక్కటే సర్వరోగనివారిణిగా చూపేవారని మేం అధికారం లోకి వచ్చాక రైతు కూలీలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇది గవర్నర్ తన ప్రసంగంలో వ్యక్తీకరించడం హర్షణీయమని చెప్పారు.



తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బాగాలేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 18గంటలు పనిచేస్తుండటంతో అన్ని రంగాల్లో మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా విద్యాశాఖలో సమగ్రంగా మార్పులు వస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో గురుకులాలను పట్టించుకోలేదు. కానీ 11వేల కోట్లతో 55 నియోజకవర్గాలలో గురుకులాలను పటిష్టం చేస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనతప్రభుత్వానిది అని ఆయన చెప్పారు.గంజాయిరహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం నిరుపేదల భూములు మాయం చేసిందని ధరణిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కమీషన్లు తీసుకుంటున్నామని మాపై ఆరోపణలు చేస్తున్నారు. కెసిఆర్ రాష్ట్రానికి ఆర్థికంగా కేన్సర్ ఇచ్చారని, అది రోజురోజుకు బలపడుతోందని అన్నారు. కమీషన్ కాకతీయ కమీషన్ భగీరథ వారి హయంలోనే ఉన్నాయని అయితే మా ప్రభుత్వంపై అబాండాలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నిజానికి కమీషన్ కల్వకుంట్ల కుటుంబం అని చెప్పేందుకు వెనకడుగు వేసేది లేదని విమర్శలు చేశారు.

**తొలి పదేళ్లలో తెలంగాణకు చీకటి యుగం**

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పులు, అవినీతి, అక్రమాల్లో నంబర్‌వన్. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వ్యవ సాయంలో నంబర్ వన్, రైతుల సంక్షేమంలో నంబర్ వన్. ఉద్యోగుల నియామకాలు, పరిశ్రమ పెట్టుబడుల్లో నంబర్ వన్ రాష్ట్రం. రైజింగ్ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని వివరించారు.

# 'గద్దర్' ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'గద్దర్' తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ అవార్డుల ప్రక్రియ కోసం విధి విధానాలను ఖరారు చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో ఇవ్వని నంది పురస్కారాల స్థానంలో ఇక ప్రతియేటా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరిట పురస్కారాలు ఇవ్వనున్నారు. మార్చి 13 నుంచి ఈ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. అయితే, ఈసారి పురస్కారాల ప్రదానోత్సవం ఉగాదికి కొంచెం అటు ఇటు కావచ్చని.. వచ్చే ఏడాది నుంచి ఉగాది రోజునే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2013 నుంచి గత ప్రభుత్వం సినిమా అవార్డులు ఇవ్వనందున వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఒక్కో ఏడాదికి ఒక్కో ఉత్తమ చిత్రానికి పురస్కారం ఇవ్వనున్నారు.



2024వ సంవత్సరానికి నటీనటులు సాంకేతిక నిపుణుల వ్యక్తిగత అవార్డులతో పాటు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, బాలల చిత్రం, జాతీయ సమైక్యత చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల సినిమాలకు గద్దర్ అవార్డులు ఇవ్వనున్నారు. అలాగే యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు తొలి ఫీచర్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్ విభాగాల్లోను పురస్కారాలు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాసే ఫిల్మ్ జర్నలిస్టులకు కూడా అవార్డులు ఇస్తామని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు.

## ఎన్టీఆర్ సాంగ్‌కు ఫరియా అబ్దుల్లా స్టెప్పులు

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్‌గా దేవర సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. ఇక ఇప్పుడు ప్రశాంత్ నీల్‌తో సినిమా, బాలీవుడ్ మూవీ వార్ 2లతో బిజీగా ఉన్నారు తారక్ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ గురించి, ఆయన క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నటనలో ఎన్టీఆర్‌ను బీట్ చేసే వారు లేరు. ఎలాంటి పాత్ర అయినా యిట్టె ఒదిగిపోయి నటిస్తారు తారక్. అలాగే ఎన్టీఆర్ డాన్స్



గురించి ఎంత చెప్పినా తక్కువే.. ఇండియాలో ఉన్న బెస్ట్ డాన్సర్స్‌లో తారక్ ఒకరు. ఇటీవలే ఎన్టీఆర్ దేవర సినిమాతో భారీ హిట్ అందుకున్నాడు. అంతకుముందు ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా హిట్ అందుకున్నాడు ఎన్టీఆర్. అలాగే ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా తారక్‌కు జపాన్‌లో ఎంతో మంది అభిమానులు ఉన్నారు. ఇక ఆర్ఆర్ఆర్ తర్వాత వచ్చిన దేవర సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా కూడా ప్రేక్షకులను మెప్పించింది. అనిరుద్ సంగీతం అందించిన ఈ సినిమాలోని పాటలన్ని సూపర్ హిట్ అయ్యాయి. ముఖ్యంగా చుట్టమల్లే సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఎక్కడ చూసిన ఈ పాటే వినిపిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరోసాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. అదే దావూది సాంగ్. ఈ సాంగ్‌లో తారక్ అదిరిపోయే స్టెప్పులతో మతిపోగొట్టారు. అయితే ఈ సాంగ్‌ను కూడా చాలా మంది రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. దావూదిసాంగ్‌కు తాజాగా జాతిరత్నాలు బ్యూటీ ఫరియాఅబ్దుల్లా స్టెప్పులేసి వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## 'కాలమేగా కరిగింది' నుంచి లిరికల్ సాంగ్



వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి తను జతగా.. పాటను విడుదల చేశారు. తను జతగా.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా...శరత్ చంద్ర తిరునగరి డెప్త్ ఉన్న లిరిక్స్ రాశారు. కృష్ణ తేజస్వి ఆకట్టుకునేలా పాడారు. తను జతగా.. పాట ఎలా ఉందో చూస్తే తను జతగా లేని కథలో, ఈ ఒంటరి పరుగెక్కడికో, తను నేరుగ తాకే సడిలో, ఈ తుంటరి స్మృతి లెక్కడివో.. అంటూ ఎమోషనల్ లవ్ సాంగ్‌గా సాగుతుందీ పాట. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు టెక్నికల్ టీమ్: రచన- దర్శకత్వం: సింగార మోహన్ ప్రొడ్యూసర్: మరే శివశంకర్, బ్యానర్: సింగార క్రియేటివ్ వర్క్స్,డీవోపీ వినీత్ పబ్బతి.

## కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్

టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేడాది డిసెంబర్‌లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్ధల వల్ల పరస్పర అంగీకారంతో, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్‌లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్‌లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్‌గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్‌లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చా



యని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది.

## ఇషితా రాజ్ నయా లుక్



## ఏప్రిల్ 10 'జాక్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. సిద్ధు, భాస్కర్‌ల క్రేజీ కాంబోకి తగ్గట్టుగానే జాక్ సినిమా ఉండబోతోందని టీజర్, పాటలు చూస్తేనే అర్థం అవుతోంది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ప్రస్తుతం జాక్ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్‌ను మేకర్లు ప్రకటించారు. సౌత్‌లో సామ్ సీఎస్‌కి సంగీత దర్శకుడిగా ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి క్రేజీ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ శామ్ సీఎస్ ఈ జాక్ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప 2, సుడల్ 2లో శామ్ సీఎస్ అందించిన ఆర్ఆర్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకు పోతోన్న శామ్ సీఎస్ ఇక జాక్ సినిమాలో సిద్దుని ఏ రేంజ్‌లో ఎలివేట్ చేస్తారా? అని ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి అచ్చు రాజమణి పాటలు అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్ సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. ఇంకా ఈ మూవీ రిలీజ్ అయ్యేందుకు దాదాపుగా 30 రోజులున్నాయి. ప్రస్తుతం మేకర్లు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు.ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. షూటింగ్ దాదాపు పూర్తికానుంది. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కానుంది.



## సంతానం కోసం 'కత్రిన' పూజలు

సెలబ్రిటీల ఆలయాల సందర్శన ఎల్లవేళలా ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలో ప్రత్యక్షమై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఆశ్చర్యపరిచింది. తెలంగాణలో పలు దేవాలయాల్లో గ్లోబల్ ఐకన్ ప్రియాంక పూజలు ఆచరించింది. గత వారం, నటి కం పార్లమెంటు సభ్యురాలు కంగనా రనౌత్ ఉడిపి దక్షిణ కన్నడలోని కాపు మరియమ్మ ఆలయం, కటీలు శ్రీదుర్గాపరమేశ్వరి ఆలయం సహా పలు దేవాలయాలను సందర్శించారు. గత నెలలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా కత్రినా కైఫ్ త్రివేణి సంగమంలో తన అత్తగారు వీణా కౌశల్‌తో కలిసి పవిత్ర స్నానం చేసింది. స్టార్ హీరోయిన్ పవిత్ర ఆచారాలలో తరించింది. పరమార్థ నికేతన్ ఆశ్రమం అధ్యక్షుడు స్వామి చిదానంద సరస్వతి, సాధ్వి భగవతి సరస్వతితో దైవాచారాల గురించి ముచ్చట్లాడుతూ కనిపించింది. కత్రినా కైఫ్ కర్ణాటక దక్షిణ కన్నడ జిల్లాలోని ప్రసిద్ధ కుక్కే సుబ్రహ్మణ్య ఆలయాన్ని కూడా సందర్శించారు. పవిత్ర సర్ప సంస్కార కర్మలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. కుక్కే సుబ్రహ్మణ్య ఆలయంలో పూజలు నిర్వహించేప్పుడు కత్రినా ముసుగు ధరించి, దుప్పట్టతో తల కప్పుకుని కనిపించింది. కుక్కే సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాసస్థం ఎంతో గొప్పది. 5,000 సంవత్సరాల నాటి పురాతన ఆలయమిది. ఇక్కడ భక్తులు నాగ దోషాన్ని (సర్ప సంబంధిత బాధలు) తొలగించడానికి ఆచారాలు నిర్వహిస్తారు. వివాహం, ప్రసవంలో అడ్డంకులు వంటి వాటికి పరిహారం లభిస్తుంది. కర్ణాటకలో పలు ఆలయాలను సందర్శించేందుకు బాలీవుడ్ ప్రముఖులు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు. కత్రిన కైఫ్ విక్కీ కౌశల్ జంట ప్రేమ వివాహం గురించి తెలిసిందే. విక్కీ, కత్రిన ఇద్దరూ బాలీవుడ్ లో కెరీర్ పరంగా చాలా బిజీగా ఉన్నారు. పెళ్లి తర్వాత కూడా ఈ జంట క్షణం తీరిక లేని షెడ్యూళ్లతో బిజీ. కొంత విలువైన సమయం కేటాయించి ఇప్పుడు కత్రిన ఆలయాలను సందర్శిస్తోంది. సంతాన ప్రాప్తి కోసమే కుక్కే సుబ్రమణ్య స్వామిని సందర్శించిందని అభిమానులు భావిస్తున్నారు. పవిత్రమైన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆలయ ధర్మకర్తలకు కత్రినా తన కృతజ్ఞతలు తెలిపింది. ఈసారి నేను ఇక్కడికి రాగలిగినందుకు చాలా అదృష్టవంతురాలిని. నిజంగా సంతోషంగా కృతజ్ఞతతో ఉన్నాను. నేను స్వామి చిదానంద సరస్వతిని కలిశాను. వారి ఆశీర్వాదాలు తీసుకున్నాను.. అని అన్నారు. కత్రినా కుక్కే సుబ్రహ్మణ్య ఆలయాన్ని సందర్శించడం అభిమానులలో, భక్తులలో ఉత్సుకతను రేకెత్తించింది. ఆమె ఆలయంలో ప్రార్థనలు చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దక్షిణ కన్నడలోని ఇతర ప్రసిద్ధ దేవాల యాలను కత్రిన సందర్శి స్తుందో లేదో అనే దానిపై ఇప్పటికి అస్పష్టంగా ఉంది.



## రాధిక జార్జియస్ లుక్

టాలీవుడ్ క్రేజియస్ట్ హీరోయిన్ నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'మెహబూబా' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ తన ఫస్ట్ సినిమాతో ఓకే ఓకే అనిపించుకుంది. ఆ తర్వాత 'డీజే టిల్లు' మూవీతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డసరసన రాధిక పాత్రలో నటించి మెప్పించింది. అంతేకాకుండా తన నటనతో అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది. ఇప్పటికీ ఈ బ్యూటీని రాధిక అనే అంటారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అలాగే రీసెంట్‌గా వచ్చిన 'టిల్లు స్క్వేర్' మూవీలో క్లైమాక్స్ సీన్‌లో కనిపించి అలరించింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. కానీ అవి అనుకున్నంతగా హిట్ అయితే కాలేదు. దీంతో సోషల్ మీడియాలో నిత్యం యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫోటో షూట్స్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా నేహా శెట్టి తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో గ్రీన్ కలర్ డ్రెస్ వేసుకుని అచ్చం మహారాణిలా రెడీ అయింది. అయితే ఆ ఫొటోస్‌ను షేర్ చేస్తూ.. 'మళ్ళీ చూడదగ్గ ఇష్టమైన లుక్' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పిక్స్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు నిన్ను ఇలా టిల్లు అన్న చూస్తే నీకు దబిడి దిబిడే అంటూ ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ ముద్దుగుమ్మ పోస్ట్ పై మీరు ఓ లుక్ వేసేయండి.



## 'కోర్ట్' బిగ్ సక్సెస్: ఆడియన్స్‌కి థాంక్స్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాతలు ప్రశాంతి తిపిర్నేని, దీప్తి గంటా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **దీప్తి కోర్టు జర్నీ ఎలా స్టార్ట్ అయింది?** నాని, ప్రశాంతి స్క్రిప్ట్ విని ఓకే చేశారు. నేను ఆస్సెట్ ప్రొడ్యూసర్‌గా జాయిన్ అయ్యాను. నేను రోజు సెట్స్‌లో వుండేదాన్ని. నాని, ప్రశాంతి నాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. **కథ విన్నాక మీకు ఎలా అనిపించింది?** నేను స్క్రిప్ట్ మొత్తం చదివాను. డైరెక్టర్ జగదీష్ చాలా బాగా రాసుకున్నాడు. చాలా లేయర్స్ వున్నాయి. అన్నీ బాగా కనెక్ట్ చేసుకున్నాడు. స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. కథ నాకు చాలా నచ్చింది. **ప్రశాంతి వాల్ పోస్టర్ సినిమాలో కథ ఓకే అవ్వడం ఎలా వుంటుంది?** నాని, నేను ఇద్దరం కథ వింటాం. అయితే మా నమ్మకం అంతా నాని జడ్జిమెంట్ మీరే వుంటుంది. ఆన పెద్దగా లెక్కలేమీ వేయరు. ఒక కథ థియేటర్లో చూడాలనిపించేలా వుంటే ఓకే చేస్తారు. **ప్రశాంతి ప్రియర్స్‌కి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది?** ప్రిమియర్స్‌కి యునానిమస్‌గా ఎక్స్ లెంట్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ అఫ్ చూసి వావ్ అన్నారు. సెకండ్ హాఫ్ కోసం ఈగర్‌గా వెయిట్ చేశారు. సెకండ్ హాఫ్‌లోని హైలెట్స్ కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చాయి. రెస్పాన్స్ చాలా బావుంది. మేము అనుకున్న దాని కంటే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి జోనర్ సినిమాని ఆడియన్స్ ఆదరించి బిగ్ సక్సెస్ చేయడం చాలా ఆనందంగా అనిపిస్తోంది. ఈ సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాం. ప్రిమియర్స్‌కి కొందరు లాయర్స్ కూడా వచ్చారు. వారికి చాలా నచ్చింది. ఒక కోర్ట్ రూమ్ డ్రామాని ఇంత నేచురల్ ప్రజెంట్ చేయడం ఇంతముందు చూడలేదని చెప్పారు. ఇది మాకు మంచి కాంప్లీమెంట్. **దీప్తి మీకు ఇందులో నచ్చిన పాయింట్స్ ఏమిటి?** చాలా పాయింట్స్ వున్నాయి. రోహిణి క్యారెక్టర్‌తో వచ్చే ఓ సీన్ చాలా నచ్చింది. అలాగే మంగపతి క్యారెక్టర్‌లో శివాజీ అద్భుతంగా చేశారు. ప్రతి ఇంట్లో అలాంటి ఓ క్యారెక్టర్ వుంటుంది. **డైరెక్టర్ జగదీశ్ గురించి?** డైరెక్టర్ జగదీశ్ ఈ సినిమాని చాలా రీసెర్చ్ చేసి రాశాడు. అందుకే సినిమా చాలా నేచురల్‌గా వచ్చింది. పోక్సో చట్టం గురించి ఆయన చాలా డీటెయిల్ ప్రజెంట్ చేశాడు. **హిట్ 3 స్టేక్స్ చాలా పెద్దవి.. కానీ నాని కోర్టు నచ్చకపోతే హిట్ 3 చూడొద్దని చెప్పడం ఎలా అనిపించింది?** మాకు షాకే. నేను ప్రశాంతి డైరెక్టర్ శైలేష్ వంక చూశాం. (నవ్వుతూ) తనకి నమ్మకం వుంది కాబట్టే ఆ మాటని కాన్ఫిడెంట్‌గా చెప్పారు. **ఈ సినిమా కోసం ఎక్కడ ఎక్కువ స్పెండ్ చేశారు?** సెట్స్ పరంగా ఎక్కువ స్పెండ్ చేయలేదు కానీ ఈ కథకు మంచి యాక్టర్స్ కావాలి. ఆ విషయంలో రాజీ పడలేదు. ప్రియదర్శితో పాటు రోహిణీ, సాయి కుమార్, శివాజీ, హర్ష వర్ధన్, ఇలా మంచి యాక్టర్స్ వున్నారు. రోషన్ శ్రీదేవి కూడా వారి పాత్రలకు పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు.



# రంగుల బాంబులతో సంబరం

హోలీ అంటేనే ఆనందాల వేడుక. ఈ రంగులకేళిని మరింత సంబరంగా చేసుకోవాలా అయితే ఈ బాంబులు మీ దగ్గర ఉండాల్సిందే.



**గిఫ్ట్ కాదు..** పండుగేదైనా గిఫ్ట్ ఇచ్చిపుచ్చుకోవడం రివాజు. హోలీని మాత్రం ఎందుకు వదలాలి? చక్కగా ఈ కలర్ పాప్ బాక్సుని ఇచ్చేయండి. పైనున్న కవర్ అలా చించారో లేదో.. రంగులతో కూడిన బాక్సులు గాల్లోకి ఎగురుతాయి. అంతేనా రంగంతా తెరిచినవారిపై పడుతుంది. గిఫ్ట్ తెరిసినవాళ్లు ఆశ్చర్యంలో మునగడం ఖాయం. సరదాగా ప్రయత్నించండి.

**ఎంతసేపైనా ఆడుకోవచ్చు...** మనం ఆడినా ఆడకపోయినా పిల్లలకు సరదాగా ఉంటుం దని కొన్ని రంగులిచ్చి మరీ హోలీ ఆడిస్తాం. వీళ్లేమో నిమిషాల్లో రంగంతా అయిపోగొట్టి. మళ్లీ కావాలని వసానతరు. మనం మాత్రం ఎంతనీ ఎన్నిసార్లల్లనీ ఇవ్వగలం? అందుకే ఈ కలర్ లేదా గులాల్ బాంబ్‌ని తెచ్చివ్వండి. ఒక వస్త్రంలో రంగు మూటలా చుట్ట ఉంటుంది. వీళ్లు చేయాలినసందల్లా ఎదుటివారి మీదకి ఈ బాంబుని విసరడమే. తగిలిన



చోటల్లా రంగు ముద్ర పడుతుంది.కంగారేం లేదు. దెబ్బ తగలదు సరదాగానూ ఉంటుంది. ఓ రెండు మూడు రంగులు ఇచ్చేస్తే పనివితీరా ఆడుకుంటారు. కొందరికి రంగులంటేనే భయం. ఆడేట ప్పుడు బాగానే ఉంటుంది. త్వరగా వదలవు కదా! అందుకే బాబోయ్ ఆడమనేస్తారు. అలాంటివాళ్లతో ఈ ప్రాంక్ చేయండి. ఏమీ లేదు. ఈ బాంబ్ బాక్సుని చేతిలో పెట్టి, నీకో సర్‌ప్రైజ్ అనేయండి చాలు. ఆతృతగా తెరుసానతరు కదా.. టప్‌మని కలరంతా మీద చిందుతుంది. 'హ్యాపీ హోలీ' అంటూ పరుగెత్తేయండి. సహజ. రంగులతో చేసినవే ఇలా సిద్ధమై వస్తున్నాయి. కాబట్టి, వాటిని ఎంచుకుంటేకంగారు లేకుండా ఆడేసుకోవచ్చు. ❑

---






# సప్తవర్ణ శోభితమైన రంగేళి హోలీ

**భారతీయులు ఎంతో ఆనందంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకొనే పండుగలలో హోలీ ఒకటి. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి లేక మార్చి నెలలో హిందూ క్యాలెండర్ ప్రకారం ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు జరుపు కొనే పండుగ. దీనికి మరోపేరు కూడకలదు వసంత పౌర్ణిమ, మరియు ఫాల్గుణ పౌర్ణిమ అని కూడ పిలుస్తారు.**

హోలీ సప్తవర్ణ శోభితమైన చక్కని రంగుల పండుగ. చిన్న, పెద్ద తేడా లేకుండా సందడి చేసే వేడుక. అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ. వసంతకాలంలో కొత్త చిగురులకి స్వాగతం పలికే రంగుల రంగేళి హోలి. భారతీయ సాంప్రదాయానికి ప్రత్యేకంగా నిలిచే హోలి. ఆబాల గోపాలం కులమతాలకతీతంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ వచ్చిందంటే చాలు బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి రంగులు పూసుకుంటూ సందడి చేస్తుంటారు. హోలీ మంటలు వేసి, కోలాటాలాడుతూ, సంప్రదాయ నృత్యాలు చేస్తూ భగవంతుని సేవలో మునిగి తేలడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది "పాల్గుణ శుద్ధ పౌర్ణమి" రోజున ఈ పండుగను జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో వివిధ సంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారు. స్నేహం, ప్రేమ అనురాగం ఆప్యాయతలకు వేదికగా హోలి సంబరాలు చేసుకుంటారు. హోలిని రకరకాల పేర్లతో పిలుస్తారు. "హోలీ, హోలీకా పూర్ణిమ, మహా పాల్గుణి, రంగేళి" ఇలా వివిధ రకాల పేర్లతో ఈ పండుగని పిలుచుకుంటారు. ఏ పేర్లతో పిలిచినా రంగులతో ఆటపాటలు, సయ్యాటలతో, వసంతానికి స్వాగతం పలికే పండుగ ఈ హోలి.

ఈ పండుగ విశిష్టత గురించి వివిధ రకాల పురాణ గాథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిల్లో ఒక పురాణ గాథను మనం ఇప్పుడు తెలుసుకుందాం. వైష్ణవ పురాణాలను అనుసరించి పూర్వం రాక్షసులకు రాజైన హిరణ్యకశ్యపుడు తనని ఎవరు చంపకూడదని తపస్సు చేస్తాడు. వీరి తపస్సుకు మెచ్చి బ్రహ్మ ప్రత్యక్షమై వరం ప్రసాదిస్తాడు. దాంతో అతను స్వర్గ లోకంలో, భూమండలంలో విచ్చలవిడిగా దాడి చేయడం మొదలు పెడతాడు. దాంతో కుమారుడు ప్రహ్లాదుడు తండ్రి రాక్షసత్వానికి వ్యతిరేకంగా శ్రీ మహా విష్ణువును భక్తి శ్రద్ధలతో పూజిస్తాడు. శ్రీమహావిష్ణువును పూజించ వద్దని ప్రహ్లాదుని హెచ్చరిక చేస్తాడు తండ్రి. వినకపోవడంతో తండ్రి ప్రహ్లాదని నోటిలో విషం పోయగా అది అమృతంగా మారుతుంది. ఇలా ఏ పథకం వేసినా పారక పోవడంతో చివరికి తన రాక్షస చెల్లెలు హోళిక ఒడిలో కూర్చుని మంటల్లోకి వెళ్లాలని ఆజ్ఞాపిస్తాడు. తను పూజించే మహావిష్ణువు మీద నమ్మకంతో హోళిక ఒడిలో కూర్చుంటాడు ప్రహ్లాదుడు. అయితే ఈ సమయంలో కూడా హాని జరగకుండా హోళిక కప్పుకున్న దుప్పటి తొలగిపోయి ప్రహ్లాదుని రక్షించగా క్రూరమైన ఆలోచన చేసిన హోళిక ఆ మంటల్లో దాహనం గావింపబడుతుంది.

ఇలా హోళికా సంహారానికి గుర్తుగా హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. రంగుల్లోనే జీవితం ఉంది అంటారు ఒకవి. భావాలను గమనిస్తే చాలు ప్రతి రంగును చూసినట్లేనని అన్నారు మరొకవి. నీకు నువ్వే, నాకు నేనే అనుకునే ఈ ప్రపంచంలో అందరినీ కలిపే పండుగే రంగుల హోలీ పండుగ. ఆనందాల ఎరుపు, కష్టాల నలుపు, స్వచ్ఛమైన తెలుపు ఇలా జీవితంలో అన్ని రంగులు ఉంటాయి. ఒక్కో రంగుది ఒక్కో ప్రత్యేకత. ప్రతి రంగుకు ఓ కథ ఉంది. రంగుల జాబితాలో మొదటిది 'తెలుపు'. ఎందుకంటే అన్ని రంగులు తెలుపు బిడ్డలే. స్వచ్ఛమైన చిరునవ్వుని ఈ రంగుతో పోలుస్తారు. స్వచ్ఛతకు సంకేతంగా చెప్పుకునే తెలుపు అమాయకత్వాన్ని సూచిస్తుంది. ప్రకృతి రంగుగా చెప్పబడేది 'ఆకుపచ్చ' రంగు. నిలువునా పులకలు రేగిన మనసు



పచ్చని పైరుగా మారుతుంది. ఆకుపచ్చ ప్రకృతి రంగు. ఆరోగ్యానికి, ఆహ్లాదానికి ఈ రంగును చిహ్నంగా చెబుతారు. ప్రపంచంలో సూర్యునికి ఎంత ప్రత్యేకత ఉందో రంగుల ప్రపంచంలో 'పసుపు'కి కూడా అంత ప్రత్యేకత ఉంది. ఆహ్లాదాన్ని, ఉత్సాహాన్ని కలిగించే ఈ రంగును తెలుగు ప్రజలు శుభానికి చిహ్నంగా భావిస్తారు. వెచ్చని సిగ్గే 'ఎరూపు', త్యాగానికి చిహ్నం ఎరుపు. ఎరుపు రంగు గెలుపుకు చిహ్నం. ప్రేమకు చిహ్నం ఎరుపు. బహుశా మానవ జీవితంలో రక్తసంబంధాల గొప్పతనాన్ని తెలియజేయడానికి రక్తానికి కూడా ఇదే రంగు ఇచ్చాడు భగవంతుడు. దిగులు రంగు 'నలుపు'. అన్ని రంగుల్ని తనలో కలుపుకునే సముద్రమే నలుపు. శక్తిని సూచించేందుకు ఈ రంగును ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతుంది ఈ నలుపు రంగు. అలాగే అమ్మాయిలు, పిల్లల రంగుగా చెప్పుకునే 'పింకురంగు'కి ఆకర్షించే స్వభావం ఎక్కువగా ఉంటుంది. ఈ రంగు వల్ల మనిషి మానసిక ప్రవృత్తి మారుతుంది. 'నీలం రంగు' దీనిని పురుషుల రంగుగా అభివర్ణిస్తారు. ప్రశాంతత, భద్రత, క్రమబద్ధమైన జీవన విధానాన్ని సూచిస్తుంది. ఇది పల్స్ రేటును తగ్గించి శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది. ఈ అంశాలను గమనిస్తే తెలుస్తుంది కదా, మనిషి జీవితం రంగులతో ఎంత పెనవేసుకుందో. అందుకే రంగుల్లోనే లైఫ్ ఉందంటారు. మరి ఆ రంగులు ప్రకృతి నుంచే రావాలి తప్ప రసాయనాల నుంచి ఉత్పన్నం కాకూడదు. హరివిల్లులో ఏడు రంగులు ఉంటే ప్రకృతిలో వేల రంగులు ఉంటాయి. ఒక్కో రంగు ఒక్కో తత్వాన్ని చెబుతుంది. జీవితంలోని అర్థం, పరమార్థం ఈ పండుగ చెబుతుంది. అందుకే రంగుల విషయంలో శ్రద్ధ వహించి మన ఆరోగ్యాన్ని కాపాడు కుందాం. కాబట్టి సహజ సిద్ధమైన రంగులు వాడుతూ ఆరోగ్యకర వాతావరణం లో ఈ పండుగను జరుపు కుందాం. జీవితం సప్తవర్ణ శోభితం కావాలని ఆశిస్తూ.. స్నేహితులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

---

**జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా, అలా కాకుండా.,** ఇలా ఎలా పడితే అలా మార్చుకోవడానికి ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు వివిధ రకాల హెయిర్‌రైలింగ్ టూల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. అయితే వీటి వల్ల జుట్టు అప్పటికప్పుడు అందంగా కనిపించవచ్చు.. కానీ వీటి

# జుట్టుకు జీవం పోస్తాయివి..



నుంచి వెలువడే అధిక వేడి కారణంగా కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బ తింటుందని నిపుణులు చెబు తున్నారు. చివర్లు చిట్లిపోవడం, జుట్టు పొడిబారి పోవడం, గడ్డిలాగా తయారవడం, తెగిపోవడం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అయితే ఇలా వేడి కారణంగా దెబ్బతిన్న జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవాలంటే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాంరండి..

**కొబ్బరి నూనె మాస్క్..!**



తేమ కోల్పోయి పొడిబారిన జుట్టును తిరిగి రిపేర్ చేయడానికి కొబ్బరి నూనె చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఇది జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందించి వెంట్రుకలు కురుళ్ల నుంచి బలంగా పెరిగేలా చేస్తుంది. ఒక టేబుల్‌స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో.. ఒక విటమిన్ 'ఇ' క్యాప్సూల్, కొద్దిగా షియా బటర్ వేసి.. వీటని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి గంట తర్వాత గాడత తక్కువగా ఉంటే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల వేడి వల్ల డ్యామేజ్ అయిన జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటుంది.. ఈ చిట్కా జుట్టు రాలడాన్ని తగ్గించడంలోనూ సమర్థంగా పనిచేస్తుంది. ఉంగరాల వారి వెంట్రుకలు సాధారణంగా పొడిబారినట్లుగా, గడ్డిలాగా కనిపిస్తాయి. బలాంటి వారు తమ జుట్టుకు హీటింగ్ ఉత్పత్తులను వాడితే అది మరింత డ్యామేజ్ అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే సాల్ట్ చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు. కండిషనర్ సాల్ట్, ఇతరత్రా సమపాళ్లలో తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించాలి. ఆపై అరగంట పాటు అలాగే ఉంచుకొని చల్లటి నీళ్లతో కడిగేస్తే సరి పోతుంది. ఈ చిట్కా వల్ల పొడివారిన కుదుళ్లు, జుట్టు తిరిగి తేమను సంతరించుకుంటాయి.

**కెఫీన్‌తో రిపేర్ ! .....**

బ్లో డ్రయర్స్ ఇతర హెయిర్ స్టైలింగ్ టూల్స్ వల్ల జుట్టు చిక్కులు కడుతుంది. ఇలాంటి జుట్టును రియర్ చేయడం టీ తోనే సాధ్యమంటున్నారు నిపుణులు. ముందుగా.. కొన్ని తేయాకులు/టీ పొడిని నీటిలో వేసి మరిగించాలి. ఈ మిశ్రమం చల్లారాక జుట్టు, కుదుళ్లపై నుంచి ఫోన్ ఆపై జుట్టును టవల్ చుట్టేయాలి. ఇలా ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని చల్లటి నీటితో తల స్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ టీ మిశ్రమంలోని కెఫీన్ జుట్టుకు, కుదుళ్లకు సహజ సిద్ధమైన తేమను అంది స్తుంది. నుండి జుట్టు సిల్కీగా తయారై. చిక్కులు కట్టకుండా జాగ్రత్తపడచ్చు. ❑

---

వంట చేసే చేతులు కాలడం చాలామంది మహిళలకు అనుభవమే!

ముఖ్యంగా వేపుళ్లు, ఇతర కూరలు పోపు వేసేటప్పుడు నూనె చిట్లి చేతులు, ఒంటిపై పడుతుంటుంది. దీనివల్ల కూడా ఆయా భాగాల్లో బొబ్బలెక్కడం, కాలిన మరకలు ఏర్పడడం.. క్రమంగా జరుగుతుంటాయి. మరోవైపు కిచెన్ టైల్స్ పైనా ఈ నూనె మరకలు పడి జిడ్డుగా మారుతుంటుంది. మరి, ఇలా జరగకుండా ఉండాలంటే ఈ చిన్న చిట్కాలు

# నూనె చిట్లి కాలకుండా..



పాటిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. నూనెకు, నీటికి పడదు. ఈ కావాలి ఆకు కూరలు, కూరగాయలు మొదలైనవి ముందుగానే కడిగి, కట్ చేసి గిన్నెలో లేదా జాలీ లాంటి పాత్రల్లో వేసుకుంటే సులభంగా ఆరి పోతాయి. ★ నూనె బాగా వేడెక్కినా.. అందులో పోపు దినుసులు, ఇతర పదార్థాలు వేశాక చిట్లు ఉంటుంది. అలాగే అవి త్వరగా మాడిపోతాయి కూడా! కాబట్టి మరీ ఎక్కువగా వేడెక్కకుండా చూసుకోవాలి. ★ ఫ్రిజ్‌లో విల్వ ఉంచిన కాయగూరల ముక్కలు, ఇతర పదార్థాల్లో తేమ నిలిచి ఉంటుంది. వాటిని వెనువెంటనే నూనెలో వేసిన చిట్టి ప్రమాదం చాలా ముందుగానే వాటినిట్లో నుండి తీసి గది వేడి వద్ద ఉంచాలి. వాటిలోని చల్లదనం తగ్గాక.. వాడితే సమస్య ఉండటం ★ నూనె కుడా అందులో కొద్దిగా ఏదైనా పిండి చిన్న చిన్న బ్రెడ్ ముక్కలు చేసినా ఫలితం ఉంటుంది. ఇవి ఆయా పదార్థాల్లోని తేనెను గ్రహించి.. నూనె చిట్లకుండా చేస్తుంది. అలాగనికి ఎక్కువగా చేయకుండా కొద్దిగా చల్లు కోవడం మంచిది. ఇక బ్రెడ్ ముక్కల్ని వేపుళ్లలో వాడితే పంటకు రుచిగా పెరుగుతుందా? ఒక్కసారి తొందరలోగా ఉన్న పాత్రలోనే నూనె పోస్తుంటాం. దీనివల్ల కూడా నూనె చిట్లుతుంటుంది. కాబట్టి పాత్ర కాస్త వేడెక్కాక నూనె పోయడం మంచిది. చాలా మంది వంట త్వరగా పూర్తి కావాలన్న ఉద్దేశంతో మంట పెంచేస్తుంటారు. దీని వల్ల నూనె బాగా వేడెక్కి చిట్లడంతో పాటు కూర కూడా మాడి పోతుంది.



అందుకే తక్కువ మంటపై వండితేనే అటు రుచి, ఇటు సురక్షితం. ★ నూనె చిట్లి మీద పడకుండా గ్లోవ్స్ ధరించడం, పొడవటి స్లీవ్స్ ఉన్న దుస్తులు వేసుకోవడం, గరిట హ్యాండిల్ పొడవుగా ఉండేలా చూసుకోవడం.. జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ★ అలాగే కిచెన్ ప్లాట్‌ఫామ్, స్టౌ బర్నర్స్, వెనక వైపున టైల్స్, ర్యాక్స్‌పై నూనె మరకలు పడకుండా ఉండేందుకు ఆయా ప్రదేశాలు, వస్తువులపై బేకింగ్ షీట్లు అతికించవచ్చు. అలాగే నూనె చిట్లి మీద పడకుండా, కిచెన్ ప్లాట్ఫాం జిడ్డుగా మారకుండా.. ఇప్పుడు వివిధ రకాల గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వాటిని కూడా వినియోగించవచ్చు. ❑

---

# సహజ రంగులతో ..



వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చిన్నపిల్లలుగా మారిపోయే వేడుకంటే హోలీనే గుర్తొస్తుంది కదూ! ఎంత సేపు ఆడినా తనివి తీరదు... సమయమూ తెలియదు. ఒళ్లంతా రంగులతో నిండిపోతే మనసుకీ తెలియని ఉత్సాహం. మరి ఆ తరువాత? రంగుల్ని వదలగొట్టడానికి నానా తిప్పలు పడాలి. అంతేనా? రంగుల్లోని రసాయనాల కారణంగా చర్మం. కురులు దెబ్బతింటాయి. కళ్లు, శ్వాస సంబంధిత సమస్యలూ ఎదురవుతాయి. కాబట్టి, సహజ రంగుల్నే వాడండి. ఇంట్లో తయారీ ఇబ్బంది అనుకుంటే ఆన్‌లైన్ సాయం తీసుకోండి. బోలెడు సంస్థలు వీటిని అందిస్తున్నాయి. పసుపు, గులాబీ రేకలు, వేప, బీట్రూట్,




నేరేడు.... వీటిని ఉపయోగించి రంగుల్ని సిద్ధం చేస్తున్నారు. కావాల్సిన రంగులన్నీ దొరుకుతాయి. పైగా సహజ సిద్ధం. నచ్చినట్టుగా రంగుల కేళీ ఆడేసుకోవచ్చు. ఇది కదా ఆనందం. మరి ప్రయత్నించాలా సహజ రంగులు! అడేద్దామా ఆరోగ్యంగా హోలీ? ❑

---

# పరీక్షల్లో ఏకాగ్రత కోసం..

**పరీక్షల్లో పాఠాలన్నీ గుర్తు ఉండాలంటే** ఏకాగ్రతతోపాటు, మెదడూ మరుగ్గా ఉండాలి. దీనికి అనుషా బ్రెయిన్ పర్కపచ్చితో మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. శారీరక దారుఢ్యం కోసమే కాదు. మెదడు చురుకుగా ఉండాలన్న దానికీ వ్యాయామం కావాలి, మనసును నిత్యం తాజాగా ఉంచుకోగలిగితేనే అది ఏకాగ్రతగా పనిచేయగలదు. జ్ఞాపకశక్తి, సృజనాత్మకత మెరుగ్గా ఉంటాయి. గంటల తరబడి చదువుతూనే ఉండకుండా విరామం మధ్యలో



తీసుకోవాలి. ఆ సమయంలో చిన్న పజిల్ తీసుకోవాలి. సరదాగా సుడోకు, క్రాస్వర్డ్ పరిష్కరించేలా పిల్లలను ఉత్సాహపరచాలి. దీనితో పరిష్కార నైపుణ్యాలు పెరగడమే కాదు, ఏ జాగ్రతను పెంచుతాయి.

మెదడుకూ వ్యాయామం.ఓ అయిదు నిమిషాలు తీసుకునే విరామంలో ఈ గేమ్‌ను ఆడించొచ్చు. మొదట ఒక పండు లేదా పువ్వు పేరు చెప్పమనాలి. దానికి మరొకదాన్ని జత చేయాలి. ఇలా పది పండ్లు లేదా పలవరకు పేర్లు చెప్పమని వాట స్థిర వరసగా గుర్తు ఉంచుకోమనాలి, తిరిగి వాటిని చెప్పమనాలి.ఈ మెమొరీ చెయిన్ గేమ్‌లో నెగ్గినవారికి బహుమతి ఇవ్వాలి. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది.

**కథలతో....** ఒక కాగితంపై పిల్లలకు నచ్చిన నాలుగైదు బొమ్మలు గీయమనాలి. వాటిని కలిపి చిన్న కథ చెప్పడానికి ప్రయత్నించమని ప్రోత్సహించాలి. పిల్లలకు ఇది సరదాగానూ ఉంటుంది. చదువు మధ్యలో విరామంటానూ పనిచేస్తుంది. ఈ గేమ్‌లో సృజనాత్మకత పెరుగుతుంది. దీనితోపాటు ఉదయం నిద్ర లేచిన వెంటనే పది నిమిషాలపాటు ధ్యానం చేయడం నేర్పించాలి. దీనివల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. ❑

---

# బృందావనంలో శ్రీకృష్ణుడు

హోలీని **డోలో జాత్రా,** దౌల్ ఉత్సవ్, డోలాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. ఈ రోజు శ్రీకృష్ణపరమాత్ముణ్ణి పూజిస్తారు. డోల అంటే ఊయల. శ్రీకృష్ణుణ్ణి ఉయ్యాలలో ఉంచి ఆరా కనుక 'డోలోత్సవం' అంటారు. ఊయలలో అర్చించిన గోవిందుణ్ణి దర్శించిన వారికి వైకుంఠ లోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. హోలీ రోజు లక్ష్మీనారాయణ వ్రతం, అశోక పూర్ణిమా వ్రతం, శయనదాన వ్రతం, శశాంక పూజ రాధాకృష్ణుల కల్యాణం చేస్తారని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి లాంటి గ్రంథాలు చెబుతున్నాయి. మధుర మీనాక్షి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని వివాహమాడింది ఆ ఫాల్గుణ పూర్ణిమ నాడే కనుక.. ఈ రోజు ఆలయాల్లో కళ్యాణవ్రతం నిర్వహించారు. బృందావనంలో శ్రీకృష్ణుడు, గోపికలు వసంతకేళి ఆడేవారు. పురాణ కథను అనుసరించి.. ఒకరోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ సౌందర్యాన్ని వర్ణించి ఆమె మేని రంగుకు తన ఒంటి ఛాయ పూర్తి కాకుండా తన ప్రేమను అంగీకరించడమేనని సందేహం వ్యక్తం చేశాడు. అప్పుడు యశోద నవ్వి.. నచ్చిన రంగును రాధ ముఖానికి పులమమని సరదాగా అంది. తల్లి సలహాతో కృష్ణుడు రాధ ముఖానికి రంగులు పులిమాడు. రాధమ్మ తానూ తగ్గేది లేదన్నట్టు కృష్ణుడి మీద రంగులు చల్లింది. అలా వసంతకేళి మొదలైంది. నాటి నుంచి బృందావనం, మధుర, నందగావ్ ప్రాంతాలలో హోలీ సంబరాలు చేసుకోవటం ఆచారమైంది. హరియాణాలో ధూలెండి, ధులంది పేరుతో ఉత్తరప్రదేశ్లో లత్మార్ హోలీ పేరుతో, బెంగాల్లో బసంత ఉత్సవ్ పేరుతో వేడుకలు జరుగుతాయి. లోకిఅగ్నితో అనుబంధంహోలీ అంటే అగ్నితో పునీతమైందని అర్థం. ఈ పండుగ ప్రస్తావన 'స్మృతి కౌస్తుభం'లో ఉంది. ఇది రాక్షస పీడ నివారణకు సంకేతం, పౌరాణిక కథనం ప్రకారం.. ప్రహ్లాదుణ్ణి విష్ణుభక్తి నుంచి మరలించటానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాల్లో సోదరి హోళికని నియోగించడం ఒకటి. ఆమె హిరణ్యకశిపుడి సోదరే. బాలుణ్ణి మంటలకు ఆహుతి చేయమని కోరగా.. ప్రహ్లాదుని ఒడిలో కూర్చోబెట్టుకొని అగ్నిలోకి దూకిందామె. విష్ణుమాయతో ప్రహ్లాదుడు రక్షణ పొందాడు కానీ హోళిక రాక్షసి చనిపోయింది. దీనికి సూచనగా హోలీ పండగకు మంటలు వేస్తారు.. ❑

ఆధ్యాత్మికం

---

# రుచికరమైన మిఠాయిలు



కొత్త సంవత్సరం అంటేనే మిఠాయిల కదా! మీరూ మిఠాయిలు చేస్తుంటే.. ఈ చిట్కాలని కాస్త చూసేయండి.

**పాలు కలిపి :** క్యారెట్ హల్వా చేస్తున్నారా? అయితే క్యారెట్ తురుమని ముందుగా నేతిలో వేయించి తర్వాత పాలల్లో ఉడికించండి. చివరిగా చక్కెర వేసి చిక్కబడే వరకు కలుపుతూ ఉంటే, మృదువుగా ఉండే రుచకరమైన క్యారెట్ హల్వా తయారవుతుంది.

**రుచి పెంచేద్దాం :** గులాబ్‌జామూన్ తయారీలో కోవాతో పాటు కాస్తంత తురిమిన పనీర్‌ను కూడా జోడించండి. ఈ అజామూన్ల రుచి బ్రహ్మాండంగా ఉంటుంది.

**పాలపొడితో:** చిక్కగా కాగిన పాలల్లో సమపాళ్లలో పాలపొడి కలిపి తగినంత చక్కెర పొడి వేసి చల్లారిస్తే చాలు, కావాల్సిన ఆకారంలో రుచికరమైన పాలపొడి స్వీటు సిద్ధం. పెద్దగా సమయం లేనప్పుడు ఈ స్వీటు చేసుకోవచ్చు.

**కొబ్బరితో :** నేతిలో కొబ్బరి వేయించి తగినంత పంచదార కలిపి చల్లారాక కొద్దిగా మిల్క్‌మెయిడ్ వేసి లడ్డూలు చుట్టేయండి, బలే రుచిగా ఉంటుందీ కొబ్బరి లడ్డూ.

**వీటిని పాటిస్తే :** చక్కెరకు బదులుగా ఖర్జూరం, ఎండుద్రాక్ష, తేనె వాడుకోవచ్చు.సహజమైన చక్కెర్లు అందుతాయి. అలాగే మైదాతో చేసే స్వీట్ల తయారీలో గోధుమపిండిని కలిపి చూడండి. రుచీ పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలూ ఉండవు. ❑




## మాస్టర్స్ టెన్నిల్ టోర్నీలో..
# ఇండ్, స్వీడన్ ద్వయం జోరు

**న్యూఢిల్లీ:** తమ కెరీర్లో ఆడుతున్న తొలి మాస్టర్స్ సిరీస్ టెన్నిస్ టోర్నీలో ఇండియా, స్వీడన్ జోడీ జోరు కొనసాగుతోంది. ఇండియన్ వెల్స్ మాస్టర్స్-1000 సిరీస్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ-ఆంద్రీ గొరాన్సన్ (స్వీడన్) ద్వయం క్వార్టర్ ఫైనల్స్లోకి దూసుకెళ్లింది. కాలిఫోర్నియా వేదికగా జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో యూకీ-గొరాన్సన్ జంట 6-2, 5-7, 10-5తో సూపర్ టైబ్రేక్స్‌లో రెండో సీడ్, ప్రపంచ మూడో, నా లుగో ర్యాంకుల్లో ఉన్న హెన్రీ ప్యాటెన్ (బ్రిటన్)-హెలియోవారా (ఫిన్లాండ్)లను బోల్తా కొట్టించింది. 85 నిమిషా లపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గొరాన్సన్ ఒక ఏస్ సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్స్ చేసింది. వాస్తవానికి ఈ టోర్నీలో తమ ర్యాంకింగ్ ప్రకారం యూకీ-గొరాన్సన్లకు క్వాలిఫయింగ్‌తో పాటు, మెయిన్ డ్రాలోనూ చోటు దక్కలేదు. అయితే మెయిన్ డ్రాలో ఉన్న మార్కోస్ గిరోన్-లెర్నర్ టియెన్ (అమెరికా) చివరి నిమిషంలో వైదొలగడంతో రిజర్వ్ పూల్‌లో ఉన్న యూకీ-గొరాన్సన్లకు ఈ టోర్నీలో ఆడే అవకాశం లభించింది. ఇక క్వార్టర్ ఫైనల్ చేరడంతో యూకీ బాంబ్రీ-గొరాన్సన్లకు 65 వేల డాలర్ల (రూ. 56 లక్షల 67 వేలు ప్రైజ్ మనీతో పాటు, 180 ర్యాంకింగ్ పాయింట్లు ఖరారయ్యాయి.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..
# టేబుల్ టాపర్‌గా ఢిల్లీ క్యాపిటల్

### ప్లే ఆఫ్స్‌కు గుజరాత్ జెయింట్స్.. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ ఔట్



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో ఢిల్లీ క్యాపిటల్స్ హ్యాట్రిక్ సాధించి వరుసగా మూడో సీజన్‌లో ఫైనల్‌కు చేరింది. డబ్ల్యూపీఎల్ 2025లో టేబుల్ టాపర్‌గా నిలువడం ద్వారా ఈ ఘనత దక్కించుకుంది. గత రెండు సీజన్లలో ఫైనల్స్‌కు చేరినా ఢిల్లీకి టైటిల్ అందని ద్రాక్షలానే ఉంది. మెగ్ లాన్నింగ్ సేన ఈసారైనా టైటిల్ నెగ్గుతుందో లేదో అనేది ఆసక్తికరంగా మారింది. ఇక డబ్ల్యూపీల్ ప్రారంభం (2023) నాటి నుంచి అద్భుత విజయాలు సాధిస్తూ వస్తున్న ఢిల్లీ ఫైనల్లో మాత్రం ప్రత్యర్థులకు తలొగ్గుతుంది. ఆ సీజన్ ఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిన ఢిల్లీ, గత సీజన్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు చేతిలో చిత్తైంది. కాగా ప్రస్తుత సీజన్‌లో మెగ్ లాన్నింగ్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు ఆడిన 8 మ్యాచ్‌ల్లో 5 విజయాలు సాధించి టేబుల్ టాపర్‌గా నిలిచి ఫైనల్‌కు చేరింది. టేబుల్ టాపర్ అయ్యే అవకాశాన్ని ముంబై ఇండియన్స్ తృటిలో కోల్పోయింది. చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఢిల్లీ 0.396 రన్ రేట్ కలిగి ఉండగా, ముంబై 0.192 రన్ రేట్‌తో గ్రూప్ దశ ముగించింది. తాజా మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ చేతిలో ఓడినప్పటికీ రన్ రేట్ ఇంకాస్త పెంచుకుని ఉండినట్లయితే ఫైనల్‌కు చేరేది. అక్కడికిమెరుగైన రన్ రేట్ సాధించేందుకు ముంబై తీవ్రంగా పోరాడింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 199 పరుగులు చేయగా, ముంబై వేట 188 పరుగుల వద్దే ఆగిపోయింది. ఈ ఎడిషన్‌లో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన మరో జట్టు గుజరాత్ జెయింట్స్. గత రెండు సీజన్లలో అట్టడుగు స్థానంలో నిలిచిన గుజరాత్, ఈ సీజన్లో అనూహ్య విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది. ఈ సీజన్లో గుజరాత్ 8 మ్యాచ్‌లు ఆడగా, అందులో 4 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ ఆదిలో అదిరిపోయే విజయాలు సాధించినప్పటికీ ఆ తర్వాత వరుసగా ఐదు ఓటములు ఎదుర్కొని ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైతో జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో మంచి స్కోర్ చేసి గెలవడంతో బెంగుళూరు నాలుగో స్థానాన్నైనా దక్కించుకోగలిగింది. ఈ మ్యాచ్‌లో ఓడినా లేక నామమాత్రంగా గెలిచినా ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ ఆఖరి స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఈ సీజన్లో ఆ జట్టు ఎనిమిదింట మూడు విజయాలు సాధించింది. యూపీ వారియర్జ్ విషయానికొస్తే ఈ జట్టు గత రెండు సీజన్ల లాగే ఈ సీజన్‌లోనూ నామమాత్రపు ప్రదర్శనలు చేసి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. యూపీ ఈ సీజన్లో బెంగుళూరు వలె ఆడిన 8 మ్యచ్‌ల్లో 3 గెలిచి చివరి స్థానంలో నిలిచింది. యూపీతో పోలిస్తే రాయల్ ఛాలెంజర్స్ రన్ రేట్ కాస్త మెరుగ్గా ఉంది.




## కోట్లు కురిపించిన హండ్రెడ్ లీగ్ వేలం:
# న్యూజిలాండ్ కెప్టెన్ బ్రేస్‌వెల్‌కు జాక్‌పాట్

**న్యూఢిల్లీ:** హండ్రెడ్ లీగ్-2025 వేలంలో న్యూజిలాండ్ ఆల్రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ జాక్‌పాట్ కొట్టాడు. అతనితో పాటు, ఆఫ్ఘనిస్తాన్ యువ స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను సైతం భారీ ధరకు కొనుగోలు చేశారు. ఈ ఇద్దరు ఊహించని ధర 2 లక్షల పౌండ్లకు (రూ.2.26 కోట్లు) అమ్ముడుపోయారు. బ్రేస్‌వెల్‌కు గత సీజన్ రన్నరప్ సధరన్ బ్రేవ్ ఫ్రాంచైజీ దక్కించుకోగా, నూర్ అహ్మద్‌ను మాంచెస్టర్ ఒరిజినల్స్ ఫ్రాంచైజీ సొంతం చేసుకుంది. బ్రేస్‌వెల్ త్వరలో స్వదేశంలో పాకిస్తాన్‌తో జరుగబోయే టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈసారి ఈ డ్రాఫ్ట్‌లో (వేలం) బ్రేస్‌వెల్, నూర్ అహ్మద్‌తో పాటు, మరో ఇద్దరు ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా 2 లక్షల పౌండ్లకు (రూ.2.26 కోట్లు) అమ్ముడుపోయారు. ఆల్రౌండర్ జేమీ ఓవర్టన్‌ను లండన్ స్పిరిట్, మరో ఆల్రౌండర్ డేవిడ్ విల్లేను ట్రెంట్ రాకెట్స్ సొంతం చేసుకున్నాయి. ఈ డ్రాఫ్ట్‌లో మరో మేజర్ సైనింగ్ ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ది.గత ఏడాది డ్రాఫ్ట్‌లో అమ్ముడుపోని అతడిని ఈ సారి లండన్ స్పిరిట్ 1.2 లక్షల పౌండ్లకు సొంతం చేసుకుంది. అలాగే న్యూజిలాండ్ స్టార్ ఆల్రౌండర్, ఛాంపియన్స్ ట్రోఫీ హీరో రచిన్ రవీంద్రను మాంచెస్టర్ ఒరిజినల్స్ ఇదే ధరకు 1.2 లక్షల పౌండ్లు (రూ.1.35 కోట్లు) దక్కించుకుంది. ఈ సారి డ్రాఫ్ట్‌కు అందుబాటులో ఉండిన ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌కు చుక్కెదురైంది. ఆండర్సన్‌ను వేలంలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ఇక మహిళల వేలం విషయానికొస్తే న్యూజిలాండ్ ప్లేయర్ సోఫి డివైన్, జార్జియా వాల్, పెయిజ్ స్కోల్ ఫీల్డ్ మంచి ధరలు దక్కించుకున్నారు. పురుషులు, మహిళల డ్రాఫ్ట్‌లో మొత్తం 66 మంది ప్లేయర్లు అమ్ముడుపోయారు.

## ఇంగ్లండ్ బ్యాడ్మింటన్‌లో సింధు ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు భారీ షాక్ తగిలింది. గాయం తర్వాత కోలుకుని బరిలోకి దిగిన ఈ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించి నిరాశపరిచింది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో సింధు 21-19, 13-21, 13-21తో కొరియా అమ్మాయి కిమ్ గ యున్ చేతిలో ఓటమిపాలైంది. తొలి గేమ్‌లో 2012తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న సింధు, ఆ తర్వాత కిమ్ అనూహ్య పోరాటంతో వెనుకడుగు వేసింది. తొలి గేమ్ ఆఖర్లో పుంజుకున్న కిమ్ వరుసగా రెండు గేమ్‌లు గెలుచుకుని సింధును ఇంటికి పంపించింది. మిగిలిన మ్యాచ్‌ల విషయానికొస్తే, మిక్స్‌డ్ డబుల్స్‌లో గద్దే రుత్విక-రోహన్ కపూర్ జంట 21-10, 17-21, 24-22తో తైవాన్ జోడీ యీ హాంగ్ వీనికోల్ చన్‌ను మట్టి కరిపించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి త్రిసా 2117, 2113తో సుంగ్ షువా యున్ చెన్ సు యు (తైవాన్)ను చిత్తు చేశారు. అలాగే పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 2022, 1821తో డానియల్ లడ్‌గార్డ్, మాడ్స్ వెడ్‌గార్డ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. దీంతో లీగ్ దశలోనే సాత్విక్, చిరాగ్ పోరాటం ముగిసినట్లయ్యింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.